ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

27-9-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 240 పేజీలు: 10+4 వెల: 6.50


పోలీసు స్టేషన్‌లో తప్పుడు నివేదికలు: సిబిఐ 5లో

చైనాలో రష్యా రహస్య డ్రోన్ ప్రాజెక్టు

# పిజి వైద్య విద్య ఇన్‌సర్వీస్ కోటా సీట్లు: మంత్రి సత్యకుమార్



**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** పిజి వైద్య విద్య క్లినికల్ విభాగంలో ఇన్‌సర్వీస్ కోటా కింద ప్రస్తుతం ఉన్న 15% సీట్ల కేటాయింపునకు అదనంగా మరో ఐదు శాతం పెంచుతామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ వెల్లడించారు.సీట్ల కేటాయింపులో కొత విధిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జిఒ 85 పై వైద్యులు వివిధ రూపాల్లో నిరసన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికే వీరితో మంత్రి, అధికారులు రెండు దపాలుగా చర్చించారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన కార్యాలయంలో పీహెచ్‌సీ వైద్య సంఘం ప్రతినిదులతో మంత్రి గత రాత్రి పొద్దుపోయే వరకు మరోమారు చర్చించి, ప్రభుత్వ నిర్ణయాలు వెల్లడించారు. జిఒ 85ను సవరిస్తాం. ప్రస్తుతం ఆరు స్పెషాలిటీలకు పరిమితం చేసిన 15శాతం కోటాసీట్లను 20శాతానికి పెంచుతాం. 19 రకాల స్పెషాలిటీల్లో ప్రవేశాలు పొందేందుకు అవకాశాన్ని కల్పిస్తాం, భవిష్యత్తులో ఇన్‌సర్వీస్ కోటా సీట్ల కేటాయింపులపై సంఘం ప్రతినిధులతో చర్చించిన అనంతరమై నిర్ణయాలు తీసుకుంటాం. పిజి నాన్-క్లినికల్ విభాగంలో పనిచేసి, పీహెచ్‌సీల్లో వైద్యులుగా ఉన్న వారు క్లినికల్ విభాగంలో పనిచేయాలంటే అనుమతిస్తాం. డిప్లొమా చేసి, పిజి చదవాలనుకునే వారికి అవకాశాన్ని కల్పిస్తాం. ఇలాంటి వారికి ప్రభుత్వపరంగా చెల్లింపులు ఉండవు. వైద్యుల సమస్యలను పరిష్కరించే విషయంలో ప్రభుత్వ సానుకూలంగా ఉంది. అందోళనల సందర్భంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వైద్యులు ఆక్షేపణీయ వ్యాఖ్యలు చేయడం సరికాదు. ప్రస్తుతం ప్రకటించిన నిర్ణయాల్లో ఇక మార్పులకు అవకాశంలేదు. విధులకు హాజరుకావాలి అని వైద్యులను మంత్రి కోరారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యే ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు పాల్గొన్నారు.



గురువారం డి.సిఎం పవన్ కల్యాణ్ సమక్షంలో జనసేనలో చేరిన బాలినేని, సామినేని, కిలారి

# జనసేనలో చేరిన బాలినేని, సామినేని, కిలారి

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన డి.సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** రాజకీయంగా ఉద్దండులు,సామాజిక పరిస్థితుల పట్ల కచ్చితమైన అవగాహన ఉన్న సీనియర్ నాయకులు చివరికి ప్రజలకు న్యాయం చేసే తమకు మద్దతుగా నిలవడం సంతోషంగా ఉందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. వైకాంగ్రెస్ పార్టీని ఇటీవల వదిలిపెట్టిన మాజీ ఎంఎల్‌ఏలు బాలినేని శ్రీనివాస్‌రెడ్డి, సామినేని ఉదయబాను, కిలారి రోశయ్యలు జనసేనలో చేరారు.వారిని పార్టీ కండువా కప్పి జనసేనలోకి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆహ్వానించారు. ఈ సీనియర్‌నేతల సేవలను పార్టీ పటిష్ఠతకు ఉపయోగించుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి నాదెండ్ల మనోహర్ పాల్గొన్నారు. జనసేనలో చేరిన తరువాత ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను మీడియాతో మాట్లాడుతూ కూటమిలో పనిచేయడం కోసమే జనసేనలోకి వచ్చామన్నారు. పార్టీని శక్తివంచన లేకుండా బలో పేతంచేస్తామన్నారు. ఎటువంటి షరతులు లేకుండా జనసేనలో చేరానన్నారు. 30 >>2

### నేడు జగన్, 30న పవన్ 4న సిఎం చంద్రబాబు

# తిరుమల రాక


## భారీగా భద్రతా ఏర్పాట్లు

**తిరుమల,సెప్టెంబరు 26ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఏడుకొండల వేంకటేశ్వర స్వామి పవిత్ర లడ్డూప్రసాదం తయారీలో కల్తీనెయ్యిలో జంతువుల కొవ్వునూనె వాడారనే దుమారం రాజకీయంగా సంచలనంగా మారింది. ఈ వివాదంపై ఆయా రాజకీయ పార్టీలు దేవుని వద్ద ప్రమాణానికి ఒకరిపై నొకరు సవాల్ విసురుకున్నారు. కోట్లాదిమంది హిందుభక్తుల మనోభావాలు, విశ్వాసాలు దెబ్బతినేలా గత వైఎస్సార్సీ ప్రభుత్వం, టిటిడి పూర్వ ధర్మకర్తలమండలి ఛైర్మన్లు, గత అధికారులు దేవుని ప్రసాదం నాణ్యత తీసి కట్టుగా మార్చారనే ఆరోపణలు బలంగా ఉన్నాయి. ఈ నేపధ్యంలో ప్రజల్లో విశ్వాసం కాపాడుకునేందుకు రాజకీయంగా నేతలు ఏడుకొండల స్వామి దర్శనం చేసుకుని తామె లాంటి తప్పులు చేయలేదని ప్రకటించుకునేలా సిద్ధమయ్యారు. ఇందులో భాగంగా నేడు శుక్రవారం సాయంత్రం తిరుమలకు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆ పార్టీ నేతలతో కలసి వస్తున్నారు. అలాగే 30వతేదీ జనసేనాని, ఉపముఖ్య మంత్రి పవన్‌కల్యాణ్ లడ్డూ అంశంపై >>2

### విద్యుత్ పునరుత్పాదనలో

# ముందడుగు వేయాలి

## 2030 నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ లక్ష్యం: సమీక్షలో సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** పునరుత్పాదక రంగంలో పెట్టుబడుల లక్ష్యానికి అనుగుణంగా ఇంటిగ్రేటెడ్ ఎనర్జీ పాలసీ ఉండాలని సిఎం అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన రూ.10 లక్షల కోట్ల పెట్టుబడుల, 7.5 లక్షల మందికి ఉపాధి కల్పించేలా అధికారులు ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. తీర ప్రాంతంలో గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టుల ఏర్పాటుకు అవకాశం ఉంది. పునరుత్పాదక ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టేవారికి ఏమేరకు ప్రోత్సాహకాలను అందించాలనే దానిపై పరిశీలించాలి. పొరుగునే ఉన్న తమిళనాడు, కర్ణాటక, ఒడిశాకంటే మెరుగ్గా పాలసీ నిబంధనలు ఉండాలి. ఇళ్ల కప్పులపై పిఎం సూర్య ఘర్ పథకంకింద ఏర్పాటుచేసే సౌర విద్యుత్ ప్రాజెక్టులను సాధ్యమైనంత మేరకు ప్రోత్సహించాలి. అలాగే పిఎం కుసుమ్‌పథకం కింద వ్యవసాయం విద్యుత్ మోటార్లకు సౌరవిద్యుత్ ప్రాజెక్టులను అందించడమూ కాకుండా వాటిని ఇంధన శాఖ పర్యవేక్షించాలి అని అధికారులకు సిఎం సూచించారు.

పాలసీ నిబంధనలపై సచివాలయంలో ఇంధనశాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ పునరుత్పాదక రంగంలో పెట్టుబడు ఆకర్షణ పాలసీ ప్రధానలక్ష్యం. ఒప్పందం కుదుర్చుకున్న ప్రాజెక్టులు ఐదేళ్లలోనే పూర్తిచేసేలా నిబంధనలు ఉండాలి. ఈ రంగం ద్వారా విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే ప్రభుత్వం ఆలోచన. కేంద్రం 2030నాటికి 500 గిగావాట్ల పునరుత్పాదక విద్యుత్ లక్ష్యాన్ని నిర్దేశించింది. అందులో కనీసం 30 % రాష్ట్ర భాగస్వామ్యం ఉండాలనేదే మన ఆలోచన. పౌర, పవనవిద్యుత్ ప్రాజెక్టుల ఏర్పాటుకు రాయల సీమ, ప్రకాశం >>2

# భారీగా ఐపిఎస్‌ల బదిలీలు 2లో






గురువారం సియాచిన్ బేస్‌క్యాంప్‌ను సందర్శించి సైనికులకు స్వీట్లు పంచుతున్న రాష్ట్రపతి ముర్ము

# సియాచిన్ బేస్‌క్యాంప్‌ను సందర్శించిన రాష్ట్రపతి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భారత్ సైనికదళాల సియాచెన్ బేస్ క్యాంప్‌ను సందర్శించారు. గురువారం లడక్‌లోని ఆర్మీ సియాచిన్ బేస్ క్యాంప్‌ను సందర్శించి సియాచిన్ అమరవీరులకు ఘననివాళి అర్పించారు. ఈ స్మారకచిహ్నం మన ఆర్మీ సైనికులు, అధికారులు ఆపరేషన్ మేఘ్‌ధూత్‌లో అమరులైన వారి త్యాగాలకు గుర్తుగా ఇక్కడ ఏర్పాటుచేశారు. 1984 ఏప్రిల్‌లో సియాచిన్ గ్లేసియర్‌లో భారత్ ఆర్మీ మేఘ్‌ధూత్ ఆపరేషన్ ప్రారంభించింది. ఈ ఆపరేషన్‌తో సియాచిన్ గ్లేసియర్‌పై భారత్ పూర్తిస్థాయి పట్టుసాధించింది. ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన యుద్ధభూమిగా సియాచిన్ గ్లేసియర్‌కు పేరుంది. ఆర్మీ యూనిఫామ్‌లోనే రాష్ట్రపతి అక్కడకువెళ్లి అమరులకు ఘననివాళి అర్పించారు. సియాచిన్‌లో ఉన్న భారత దళాలతో కొద్దిసేపు ముచ్చటించారు. భారత పౌరులంతా మీ ధైర్యసాహసాలకు వందనం చేస్తున్నారని అన్నారు. ఆపరేషన్ మేఘ్‌ధూత్ తర్వాతనే భారత సైనికుల ధైర్యసాహసాలు ప్రపంచానికి తెలిసాయని, అంతేకాకుండా ఈ ప్రాంతంలో పూర్తి భద్రత ఏర్పాటుకు మార్గం ఏర్పడిందన్నారు. లడక్ లెఫ్టినెంట్ గవర్నర్ బ్రిగేడియర్ బిడిమిశ్రా రాష్ట్రపతికి సాదర స్వాగతం పలికారు. భారతరాష్ట్రపతుల్లో మూడో ప్రముఖులుగా ద్రౌపది ముర్ము సియాచిన్ బేస్ స్థావరాన్ని సందర్శించారు. లడక్ కేంద్రపాలిత ప్రాంతంలో ఈ స్థావరం ఉంది. ఆమెకుముందు రాష్ట్రపతులు ఎపిజె అబ్దుల్‌కలామ్, రామ్‌నాథ్ కోవింద్‌లు సియాచిన్‌కు వెళ్లారు. 2004 ఏప్రిల్‌లో అబ్దుల్‌కలాం సియాచిన్‌కు వెళితే రామ్‌నాథ్ కోవింద్ 2018 మేనెలలో అక్కడకు వెళ్లారు. సముద్రమట్టానికి 20వేల అడుగుల ఎత్తున ఉన్న సియాచిన్ గ్లేసియర్ కారకోరం పర్వతశ్రేణుల్లో ఉంది.

## ఇజ్రాయెల్ యుద్ధవిరమణ చేయాలి: జో బైడెన్

**జెరూసలేం, సెప్టెంబరు 26:** లెబనాన్‌లో హెజ్బుల్లాపై ఇజ్రేలీలు జరిపిన వైమానిక దాడుల్లో వందలాదిమంది మృతి చెందిన తర్వాత యునైటెడ్ స్టేట్స్, యూరోపియన్ యూనియన్, అరబ్ స్టేట్స్‌తో సహా ఇతర అలీన దేశాలు లెబనాన్‌లో యుద్ధవిరమణకు పిలుపునిచ్చాయి. అమెరికా చొరబాటుకు తన ప్రభుత్వం స్పందించదని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతాన్యహు అన్నారు. "ఇది అమెరికన్ - ఫ్రెంచ్ ప్రతిపాదన, ఇందుకు ప్రధాని స్పందించరని, పూర్తి బలగాలతో యుద్ధం కొనసాగించమని ఆర్మీని ఆదేశించారని" నెతాన్యహు కార్యాలయ అధికారులు ప్రకటించారు. లెబనాన్‌లో పరిస్థితి భయానకంగా తయారైందని, ఇజ్రాయెల్ ప్రజలు కానీ, లెబనాన్ ప్రజలు కానీ ఈ పరిస్థితికి సిద్ధంగా లేరని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, ఫ్రెంచ్ ప్రతినిధి ఇమ్మాన్యుయేల్ మేక్రన్ ఉమ్మడిగా ఈ ప్రకటన జారీ చేశారు. లెబనాన్ పరిసరాల్లో ఈవారం ఇజ్రేలీ వైమానిక దాడుల్లో వందలాది ప్రజలు చనిపోయారని, ఎన్నో జీవితాలు అస్తవ్యస్తమయ్యాయని, ఉగ్రవాద మూకలు ఏవీవీ టెలివిజన్ లక్ష్యంగా బాలిస్టిక్ క్షిపణులతో దాడులు చేశాయని పేర్కొన్నారు.

# ముందడుగు వేయాలి

>> జిల్లాల్లోనూ భూముల వినియోగం కుంటాం. మరో రెండు రోజుల్లో మరోసారి పాలసీ నిబంధనలపై సమీక్షించనున్నట్లు అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో మంత్రిగొట్టిపాటి రవికుమార్ పాల్గొన్నారు.ఇదే సందర్భంలో రాష్ట్రంలో వివిధ రంగాలపై సిఎం చంద్రబాబు ఆయా అంశాలపై అధికారులతో తరచు మౌఖికంగాను,వర్చువల్‌గాను చర్చిస్తున్నారు.ఈ క్రమంలో ఆయన అధికారులతో రాష్ట్రంలో రహదారుల అభివృద్ధి అన్ని విధాలుగా చర్యలు చేట్టాలని నిర్ణయం తీసుకున్నామని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు. ఈ దిశలో ప్రైవేటు భాగస్వామ్యాన్ని తీసుకోవాలనుకుంటున్నామని, అంటే బీవోటీ, పిపిపి తదితర పద్ధతుల్లో రోడ్లు నిర్మించాలని భావిస్తున్నట్లు తెలిపారు. వాహన రద్దీ అధికంగా ఉన్న రాష్ట్రరహదారుల విస్తరణ, పునరుద్ధరణపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. రాష్ట్ర రహదారుల అభివృద్ధికి ప్రణాళిక రూపొందించాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా 12,592 కి.మీ. మేర రాష్ట్ర రహదారులు ఉన్నాయి. వీటిలో ఏటా సగటున 2,500 కి.మీ మేర పునరుద్ధరణ చేయాలి. అంటే గత ఐదేళ్లలో కలిపి మొత్తం 12,592 కి.మీ. మేర పునరుద్ధరణ జరగాల్సి ఉంది. వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఒక్క ఏడాది మాత్రమే 2,329 కి.మీ మేర పునరుద్ధరణ చేసి చేతులు దులిపేసుకుంది. ఇందుకు రూ.2 వేల కోట్ల బ్యాంకు రుణం తీసుకోగా దానిని చెల్లించేందుకు పెట్రోల్, డీజిల్‌పై లీటరుకు రూపాయి చొప్పున రహదారి అభివృద్ధి సెస్ విధించింది. ఈ రూపంలో ఏటా రూ.600 కోట్ల చొప్పున 2021 నుంచి వాహనదారులపై భారంవేసింది. గత ప్రభుత్వంలో కాకుండా ఆయా రహదారులను క్రమం తప్పకుండా ఏటా రెన్యువల్ చేయాలని కూటమి ప్రభుత్వం భావిస్తోంది.ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ గతంలో ఆర్‌అండ్‌బీ ముఖ్య కార్యదర్శిగా ఉన్నప్పుడు ఆయన నేతృత్వంలో రహదారుల అభివృద్ధికి ఓ నివేదిక రూపొందించారు. గనులు, రవాణాశాఖల ద్వారా ప్రభుత్వానికి వచ్చే రాబడిలో వెరో 10 శాతం చొప్పున రహదారుల అభివృద్ధికి కేటాయించాలని సూచించారు. అలాగైతే అన్ని రహదారులను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయొచ్చని 2018-19లో నివేదిక రూపొందించారు. ఇప్పుడీ నివేదిక అంశాన్ని కూడా త్వరలో సీఎం వద్ద జరిగే సమావేశంలో ప్రస్తావించే అవకాశం ఉందని తెలుస్తోంది. సీఎం చంద్రబాబు ఆదేశాలను అనుసరించి అధికారులు వీటిపై పలు ప్రతిపాదనలు సిద్ధంచేస్తున్నారు. ముఖ్యంగా వాహన రద్దీ ఎక్కువగా ఉన్న రోడ్లను ఎంపికచేసి, వాటిని 7-10 మీటర్ల మేర విస్తరించేందుకు ప్రతిపాదిస్తున్నారు. టెండర్లు పిలిచి, కాంట్రాక్టర్లు ఆయా రహదారుల విస్తరణతోపాటు కొంతకాలం నిర్వహణ కూడా అప్పగించనున్నారు. ఇందుకయ్యే వ్యయాన్ని గుత్తేదారు టోల్ రూపంలో వసూలు చేసుకునేందుకు వీలుకల్పించే అవకాశాలను పరిశీలిస్తున్నారు. ఒకవేళ విస్తరణకు అయ్యే వ్యయం మేరకు టోల్ వచ్చే అవకాశం లేకపోతే ఆ మిగిలిన మొత్తాన్ని వయబులిటీగ్యాప్ ఫండ్ రూపంలో ప్రభుత్వం సర్దుబాటు చేసేలా చూడాలని భావిస్తున్నారు. జాతీయ అనుసంధాన రహదారులు, ప్రధాన పట్టణాలు,నగరాలకు మధ్య రహదారుల విషయంలోను ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఆర్థికంగా అత్యంత వెనుకబాటులో ఉండే దళిత వర్గాలకు ఆర్థిక భద్రత కల్పించే కార్యక్రమాలు రూపొందించాలని అధికారులకు సిఎం నారా చంద్రబాబు నాయుడు సూచించారు. సోషల్ వెల్ఫేర్ శాఖపనితీరు, వివిధ పథకాల అమలుపై ఆరా తీసి తెలుసుకున్నారు. 2014 నుంచి 2019 మధ్య తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి, సివిల్ సర్వీస్ శిక్షణ కోసం ఎన్టీఆర్ విద్యోన్నతి పథకం, బెస్ట్ అవెయిలబుల్ స్కూల్స్, చంద్రన్న పెళ్లికానుక వంటి పథకాల ద్వారా వేల కుటుంబాలకు లబ్ధి చేకూరిందని అయితే తరువాత వచ్చిన వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఈ పథకాలను నీరుగార్చిందని సిఎం అన్నారు. బడుగు, బలహీన వర్గాలను ఆర్థికంగా నిలబెట్టేందుకు ఉపయోగపడే వారిని పేదరికం నుంచి బయటపడేసే పథకాలను రద్దు చేయడం వల్ల ఆ వర్గానికి తీరని నష్టం జరిగిందని అన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో సోషల్ వెల్ఫేర్ శాఖకు కేటాయించిన నిధుల్లో 83 శాతం ఖర్చు చేస్తే వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో కేవలం 67 శాతం మాత్రమే నిధులు ఖర్చు చేశారని అధికారులు వివరించారు. రోజువారీ కష్టం పై బతికే, అత్యంత పేదరికంతో ఉండే ఈ వర్గానికి మళ్లీ ఊతంగా నిలవాల్సిన అవసరం ఉందని వారిని పేదరికం నుంచి బయట పడేసేందుకు అవసరమైన కార్యక్రమాలు రూపొందించాలని సిఎం అన్నారు. విద్య, ఉపాధి అవకాశాల ద్వారా వారి జీవితాల్లో మార్పులు తేవచ్చని సిఎం అన్నారు. ఎపి రాజధాని అమరావతిపై దృష్టి సారించిన ప్రభుత్వం తాజాగా మరో కీలక ప్రతిపాదనలను పరిశీలిస్తోంది.ఆ దిశలో సిఎం చంద్రబాబు ఆదేశాలు అనుగుణంగా అధికార యంత్రాంగం నగరానికి కోఠను తీసుకుని వచ్చే రీతిలో ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణ అంశంపై దృష్టి సారించింది. విజయవాడ నుంచి బైపాస్ ఎడంగా, కనీసం 20 కిలో మీటర్ల దూరం నుంచి ఇన్నర్ రింగ్ రోడ్డు వెళ్లే విధంగా అలైన్‌మెంట్ సిద్ధం చేయనుంది. ఇందుకు సంబంధించి భూసేకరణ విధానంలోను మార్పులకనుగుణంగా యోచన చేస్తోంది. టిడిపి 2014-19 మధ్య అధికారంలో ఉన్న సమయంలో సుమారు 180 కిలో మీటర్ల అమరావతి రింగ్‌రోడ్డుతోపా పాటు సుమారు 97.5కిలో మీటర్ల పొడవైన ఇన్నర్‌రింగు రోడ్డు ప్రతిపాదనలు సిద్ధం చేసారు.అమరావతి, విజయవాడ చుట్టూ,తాడేపల్లి, మంగళగిరిలతో పాటు, ఉమ్మడి కృష్ణా,గుంటూరు జిల్లాల పరిధిలోని పలు గ్రామాలు ఐఆర్ఆర్‌లోపలికి వచ్చేలా ప్లాన్ సిద్ధం చేసారు.తరువాత ఈ అంశాలకు అనంతరం వచ్చిన ప్రభుత్వం బ్రేక్ వేసింది.కొత్త ప్రభుత్వం తిరిగి ఐఆర్ఆర్‌పై దృష్టి పెట్టింది.



గురువారం హర్యానా ఎన్నికల ప్రచారంలో పార్టీ నేత కుమారి షెల్జాతో రాహుల్ గాంధీ

# భారీగా ఐపిఎస్‌ల బదిలీలు

### నిఘా విభాగం ఐజిగా పిహెచ్‌డి రామకృష్ణ, ప్రొవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ విభాగం ఐజిగా ఎం. రవిప్రకాష్

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ 15 మంది ఐపిఎస్ అధికారులు, ఒక నాన్ క్యాడర్ ఎస్పీని రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేసింది. వీరిలో కొందరికి వెకెన్సీరిజర్వుడ్ నుంచి పోస్టింగ్ ఇచ్చింది.నిఘా విభాగం ఐజిగా పిహెచ్‌డి రామకృష్ణను ప్రొవిజన్స్ అండ్ లాజిస్టిక్స్ విభాగం ఐజిగా ఎం.రవిప్రకాశ్‌ను నియమించింది.ఎస్ఐబి ఐజీగాఉన్న వినీత్ బ్రిజ్‌లాల్‌ను సిఐడికి పంపించింది. అనకాపల్లి ఎస్పీగా తుహిన్ సిన్హాకు పోస్టింగ్ ఇచ్చింది. ఆస్థానంలో కొనసాగుతున్న ఎం.దీపికను కాకినాడ బెటాలియన్ కమాండెంట్‌గా బదిలీ చేసింది. ఆమె భర్త విక్రాంత్ పాటిల్ కాకినాడ ఎస్పీ. వెయిటింగ్‌లో ఉన్న డి.మేరీప్రశాంతిని విశాఖపట్నం శాంతిభద్రతల విభాగం డిసిపిగా కీలక స్థానంలో నియమించారు. నిఘా విభాగం ఎస్పీ ఆట్టాడ బాబూజీని అక్కడి నుంచి బదిలీ చేశారు. ఎక్కడా పోస్టింగ్ ఇవ్వలేదు. పోలీసు ప్రధాన కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు ఐపిఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు. గత కొన్ని నెలలుగా వెయిటింగ్‌లో ఉన్న డీజీలు ఆర్.పి ఠాకూర్, పిఎస్ఆర్ ఆంజనేయులు, ఏబీ వెంకటేశ్వరరావుతో పాటు, ఐజీలు సిహెచ్. విజయరావు, ఎస్పీలు సిద్ధార్థ కౌశల్ డి.మేరీ ప్రశాంతి , జీఆర్ రాధిక కె.ఆరిఫ్ హఫీజ్, కె.తిరుమలేశ్వర్ రెడ్డిలను వివిధ విభాగాల్లో ప్రభుత్వం పోస్టింగు లిచ్చింది. అమ్మిరెడ్డి, సిహెచ్.విజయరావు, కె.తిరుమలేశ్వర్ కె.ఆరిఫ్ హఫీజ్‌లు వైకాపా అనుకూలంగా పనిచేశారన్న ఫిర్యాదులున్నాయి. వీరిలో కొంతమందిని కోడ్ అమల్లో ఉండగా ఎన్నికల సంఘమే బదిలీ చేయగా మరికొందరిని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే బదిలీ చేసి వెయిటింగ్ పెట్టింది. వారికి ఇప్పుడు పోస్టింగులు లభించాయి.ప్రభుత్వం మంగళగిరిలోని టిడిపి కేంద్ర కార్యాలయంపై దాడి చంద్రబాబు ఇంటిపైకి జోగి రమేష్ దండెత్తిన ఘటనలు జరిగినప్పుడు గుంటూరు ఎస్పీగా ఉంటూ నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోని ఆరిఫ్ హఫీజ్‌కు తాజాగా ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ విభాగం ఎస్పీగా పోస్టింగు ఇచ్చారు. నెల్లూరు ఎస్పీగా పనిచేసిన సమయంలో అప్పటి ప్రతిపక్ష పార్టీ నాయకుడు, ప్రస్తుత మంత్రి, పి.నారాయణ లక్ష్యంగా అనేక సార్లు కేసులు పెట్టి వేధించారని ఫిర్యాదులున్న కె.ఛక్కీర వ్యకు నిఘా విభాగంలో ఎస్పీగా కీలక పోస్టింగులో నియమించారు. విశాఖపట్నం సంయుక్త కమిషనర్ నుంచి ఆయన్ను ఈ పోస్టుకు బదిలీ చేశారు. వెయిటింగ్‌లో ఉన్న అధికారుల్లో 16 మందిని రోజూ ఉదయం 10 గంటలకు డిజీపి కార్యాలయానికి వచ్చి అక్కడ హాజరుపట్టీలో సంతకాలు చేయాలని, పనిగంటలు ముగిసే వరకూ కార్యాలయంలోనే ఉండాలని ఆదేశిస్తూ గత నెల 13న డీజీపీ ద్వారకా తిరుమలరావు ఆదేశాలు జారీ చేశారు.

## ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘానికి ప్రభుత్వం నోటీసులు

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపి సచివాలయ ఉద్యోగుల సంఘానికి రాష్ట్ర ప్రభుత్వం నోటీసులు ఇచ్చింది. ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై సాధారణ పరిపాలన శాఖపరంగా నోటీసులు జారీ చేసింది. ఎపి సచివాలయం సంఘం గుర్తింపు ఎందుకు రద్దు చేయకూడదో తెలపాలని అందులోపేర్కొంది. ప్రభుత్వ ఉద్యోగులుగా ఉంటూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నందుకు వివరణ కోరింది. సంఘం అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి అందుబాటులో లేకపోవడంతో అప్పా తరఫున కార్యదర్శి కృష్ణ ఇతర ఆఫీసు బేరర్లు సమాధానమిచ్చారు. వ్యక్తిగత హోదాలోనే వెంకట్రామిరెడ్డి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు ప్రభుత్వానికి వారు వివరణ ఇచ్చారు. సచివాలయంలో వెలువడే కార్యకలాపాలపై ఎప్పుడూ సంప్రదించలేదని సాధారణ పరిపాలన శాఖకు తెలిపారు.

# విశ్వక్రీడా నగరంగాఅమరావతి

### విశాఖ, తిరుపతిలో స్పోర్ట్స్ హబ్‌లు: సిఎం

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో మానవ వనరుల సద్వినియోగం చేసుకోవడం ద్వారా ఉద్యోగ ఉపాధి అవకాశాలు భారీ కల్పిస్తామని సిఎం చంద్రబాబునాయుడు స్పష్టం చేసారు.రాష్ట్రంలో వివిధ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే అంశాలు, క్రీడారంగానికి పూర్తి సమాచారం కల్పనతో క్రీడారంగానికి మళ్లీ ప్రోత్సాహం అందిస్తామన్నారు. రానున్న ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల హామీని నెరవేర్చే విధంగా ప్రణాళికలతో పనిచేయాలని ఆయన సూచించారు. నైపుణ్య శిక్షణ శాఖ ఎంఎస్ఎంఇ డిపార్ట్‌మెంట్, ఇండస్ట్రీస్, సెర్ప్ శాఖ అధికారులతో సచివాలయంలో సిఎంసమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు మాట్లాడుతూ నైపుణ్య శిక్షణ ద్వారా పరిశ్రమలకు అవసరమైనవిధంగా మానవ వనరులు సమకూర్చాలని సూచించారు. బహుళజాతి కంపెనీలతో ప్రత్యేక ఉపాధి కల్పనకు, చేపట్టవచ్చనే అంశంపై పరిశీలన జరిపి కార్యాచరణ అమలు చేయాలని సిఎం అన్నారు. క్రీడారంగంపై మాట్లాడుతూ క్రీడాకారులకు స్టేడియంలు, ఆట ప్రాంగణాలను అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు.అన్ని వర్గాల ప్రజలను క్రీడలు,వ్యాయామం వైపు మళ్లించాలన్నారు. గ్రామాల్లో కబడ్డీ వంటి ఆటలకు క్రీడా మైదానాలు అందుబాటులోకి తీసుకుని వచ్చే విధంగా అధికారులు ప్రణాళికలు రూపొందించాలన్నారు.2017లో రూపొందించిన క్రీడా పాలసీ 2022తో ముగిసిందన్నారు.గత ప్రభుత్వం ఈ విషయంలో పట్టించుకోలేదన్నారు.నూతన క్రీడా పాలసీని రూపొందిస్తామన్నారు. తిరుపతి, అమరావతి, వైజాగ్‌లను క్రీడా హబ్‌లుగా మారుస్తామన్నారు. గత ప్రభుత్వం నిలిపివేసిన గాండీవ, పాంచజన్య,విజయ ప్రాజెక్టులను,డెవలప్‌మెంట్ టూర్స్,స్పోర్ట్స్ సర్వీసెస్ కార్యక్రమాలను తిరిగి పునరుద్ధరించాలన్నారు. 2019 క్రీడా అకాడమీలు ఏర్పాటుకు స్థలాలు పొందిన వారితో సంప్రదింపులు జరపాలన్నారు.విజయవాడలో వరదల్లో మునిగి సర్వం కోల్పోయిన బాధితులు తమకు ఉపాధి కల్పించాలని కోరారని ఆ ప్రాంతంలో ఎటువంటి ఉపాధి కల్పన చేపట్టవచ్చనే అంశంపై పరిశీలన జరిపి కార్యాచరణ అమలు చేయాలని సిఎం అన్నారు. సమీక్షా కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, ఆయా శాఖల ఉన్నతాధికారులు, పలువురు పరిశ్రమ రంగ నిపుణులు పాల్గొన్నారు.

# 4న సిఎం చంద్రబాబు తిరుమల రాక

>> నెలకొన్న వివాదంలో వైఎస్సార్సీపీ చేసిన తప్పుడు పనులకు భక్తులు ఆందోళన చేస్తున్నారని ప్రాయశ్చిత్తదీక్ష ముగింపుకు తిరుమలకు వస్తున్నారు. అక్టోబర్ 1వతేది ఉదయం తిరుమల తిరుమలేశుని దర్శనం చేసుకోనున్నారు. దీంతో పోలీసువర్గాలు భద్రతపరంగా మరింత అదనపు చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. కాగా అక్టోబర్ 4వతేదీనుండి 12వరకు జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాలకు తొలిరోజు 4వతేదీ శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి చంద్రబాబు మంత్రులు,ఎమ్మెల్యేలు తిరుమలకు రానున్నారు. గత ఐదేళ్ల తరువాత చంద్రబాబునాయుడు రాష్ట్రసంక్షేమం, టిటిడి ప్రక్షాళన చేపట్టేదిశగా కార్యాచరణ అమలుచేస్తున్నారు. ఈ నేపధ్యంలో ముగ్గురు ప్రముఖులు వారం రోజుల్లో తిరుమలకు వస్తుండటంతో పోలీసు యంత్రాంగంతోబాటు టిటిడి అధికారులు జిల్లా యంత్రాంగం హైరానాకు గురవుతున్నారు. ఒకసారి భద్రత అందరికీ హడలిపోయే పోలీసుఅధికారులు వారంలో ముగ్గురు మూడుసార్లు తిరుమలకు వస్తుండటంతో అధికారయంత్రాంగానికి తలనొప్పి వ్యవహారంగా మారింది.

## నాలుగు జిల్లాలకు పార్టీ అధ్యక్షులను ప్రకటించిన వైఎస్సార్సీపీ

**విజయవాడ,సెప్టెంబరు26,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్సార్సీపీ పార్టీ నాలుగు జిల్లాలకు పార్టీ అధ్యక్షులను ప్రకటించింది.ఆ మేరకు ఆ పార్టీ గురువారం ఒక సమాచార పత్రాన్ని విడుదల చేసింది.విశాఖ జిల్లా అధ్యక్షునిగా గుడివాడ అమర్నాథ్, అనకాపల్లి జిల్లా అధ్యక్షులుగా మత్స్యరాస విశ్వేశ్వరరాజు,బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షునిగా మేరుగు నాగార్జున,బాపట్ల జిల్లా పార్టీ మెంటు పార్టీ పరిశీలకునిగా సంధిగారి సురేష్, పార్టీ పిఎసి మెంబర్‌గా ఆదిమూలపు సురేష్, విశాఖపట్నం పశ్చిమ అసెంబ్లీ పార్టీ కోఆర్డినేటర్‌గా మళ్లా విజయప్రసాద్, పార్టీ పిఎసి మెంబరుగా రాష్ట్ర ఎస్టీ విభాగం అధ్యక్షురాలిగా కొట్టగుళ్లి భాగ్యలక్ష్మి నియమితులయ్యారు. గుంటూరు జిల్లా వైఎస్సార్సీపీ పార్టీ అధ్యక్షునిగా అంబటి రాంబాబు, కృష్ణాజిల్లా అధ్యక్షునిగా పేర్ని వెంకటరామయ్య(నాని),ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షునిగా దేవినేని అవినాష్ నియమితులయ్యారు. గుంటూరు,నరసరావుపేట పార్లమెంటు పరిశీలకులుగా మోదుగుల వేణుగోపాల్ రెడ్డిని నియమించారు.పిఎసి సభ్యుడిగా వెల్లంపల్లి శ్రీనివాస్‌ను,మంగళగిరి అసెంబ్లీ సమన్వయకర్తగా దొంతిరెడ్డి శంకర్‌రెడ్డి (వేమారెడ్డి)ని నియమించారు.ఇక ఆయా జిల్లాల వైఎస్సార్సీపీ నేతలతో మాజీ సిఎం జగన్మోహనరెడ్డి గురువారం వరుస సమావేశాలు నిర్వహించారు.

## బాలినేని, సామినేని, కిలారి

>> దశాబ్దాలకుపైగా రాజకీయాల్లో ఉన్నానన్నారు.రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరన్నారు.బాలినేని మాట్లాడుతూ తమ పార్టీనేత ఆదేశాలను అనుగుణంగా పనిచేస్తానన్నారు.జనసేనానితో కలిసి కూటమి పక్షానికి అండగా ఉంటానని కిలారి రోశయ్య అన్నారు.

## వారం - వర్జ్యం

తేది : 27-09-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం, భాద్రపదమాసం, దక్షిణాయనం, వర్షఋతువు, కృష్ణపక్షం,
దశమి ప.1.21,
పుష్యమి రా.1.20
వర్జ్యం : ఉ.8.09-9.52
దు. ఉ.8.30-9.18
(2) మ.12.31-1.19
రాహుకాలం : ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం:** ఏ పని తలపెట్టినా ఆటంకాలు ఎదురై చికాకు కలిగిస్తాయి. రుణ వత్తిడులు కొంతవరకు తీరుతాయి.

**వృషభం:** మిత్రుల నుండి విలువైన సమాచారం అందుకుంటారు. దీర్ఘ కాలిక సమస్యల నుండి బయట పడతారు.

**మిథునం:** కాంట్రాక్టులు ప్రయాసలతో దక్కుతాయి. వృత్తి-వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**కర్కాటకం:** మిత్రులతో అకారణంగా వివాదాలు ఏర్పడవచ్చు. వాహనాలు, స్థలాలు కొనుగోలు యత్నాలలో తొందరపాటు వద్దు.

**సింహం:** జీవిత భాగస్వామి సహాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కన్య:** చిన్ననాటి మిత్రులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. దీర్ఘ కాలిక సమస్యలు కొంతవరకు ఉపశమిస్తాయి.

**తుల:** సన్నిహితుల నుండి వచ్చిన సమాచారం నిజ ఆనందం కలుగు తుంది. ఆరోగ్య సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.

**వృశ్చికం:** కొత్త కార్యక్రమాలను చేపట్టి సకాలంలో పూర్తిచేస్తారు. దూరప్రాంతాల నుండి విలువైన సమాచారం అందుతుంది.

**ధనుస్సు:** వాహనాలు, స్థలాల కొనుగోలు యత్నాలు నిదానంగా సాగుతాయి.

**మకరం:** బంధువులను కలుసుకొని ఉల్లాసంగా గడుపుతారు. ఆకస్మిక ప్రయాణాలు లభిస్తాయి.

**కుంభం:** పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. రుణ బాధలు కొంతవరకు తీరుతాయి.

**మీనం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. అంతర్గత శత్రువుల అధిగమిస్తారు.

- శ్రీమతి మలగాని శివశంకర్, కోఠి, హైదరాబాద్


THE GOVERNMENT OF BODOLAND
Results of 26/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 659751
2nd Prize Rs.7000/- 99037
3rd Prize Rs.3500/-
07112 08492 14891 25389 26111
41096 54517 55370 89650 91123
4th Prize Rs.200/-
0373 2141 2190 4045 4084
5444 6032 6080 6299 9559
5th Prize Rs.100/-
3243 4020 5211 5386 5804
5966 6410 7575 9271 9380
6th Prize Rs.50/-
0044 1481 3206 4961 6372 8083
0191 1567 3404 5125 6506 8407
0458 1756 3467 5238 6514 8770
0461 1840 3515 5274 6827 9154
0480 1865 3520 5300 6992 9163
0493 1955 3815 5339 7238 9220
0549 2108 3824 5407 7240 9255
0564 2200 3869 5519 7276 9256
0626 2210 3875 5603 7279 9259
0863 2343 3955 5646 7384 9456
0882 2480 4148 5677 7553 9471
1019 2727 4193 5964 7592 9500
1113 2780 4477 6050 7623 9512
1164 2892 4493 6102 7710 9537
1232 2983 4515 6145 7914 9647
1314 3038 4535 6180 7962
1413 3115 4719 6221 8079

SINGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 489520
2nd Prize Rs.7000/- 77857
3rd Prize Rs.3500/-
03504 17399 21960 25082 29019
30026 41223 45871 63542 88146
4th Prize Rs.200/-
0302 0916 2628 4330 4737
4882 5042 5088 6855 7796
5th Prize Rs.100/-
0228 0965 1891 1915 1994
2789 3205 3260 7559 9947
6th Prize Rs.50/-
0020 2128 4058 5859 7718 8830
0092 2328 4144 5892 7921 8859
0164 2411 4176 6034 7947 8974
0216 2456 4628 6225 7967 9002
0565 2540 4783 6401 8035 9012
0584 2692 4861 6463 8103 9029
0614 2925 4908 6482 8113 9052
0615 2934 4972 6496 8355 9142
0749 3056 5019 6632 8371 9186
0946 3065 5034 6703 8456 9301
1083 3247 5056 6737 8464 9581
1254 3436 5143 6826 8501 9748
1561 3552 5205 6962 8636 9772
1684 3651 5427 7409 8695 9814
1698 3733 5472 7431 8777 9932
1878 3784 5581 7600 8803
2110 4025 5775 7706 8819

KUIL SERIES Dr No:13
1st Prize Rs.100000/- 172891
2nd Prize Rs.7000/- 31528
3rd Prize Rs.3500/-
08080 11271 12557 19802 20040
50599 60677 68752 86639 98202
4th Prize Rs.200/-
0898 1964 2670 2716 2865
3048 3924 4991 6962 8570
5th Prize Rs.100/-
0707 1184 1338 1500 2678
4398 5364 8193 8249 8547
6th Prize Rs.50/-
0030 1565 3643 5567 7224 9233
0067 1915 3654 5799 7236 9251
0132 1993 3689 5897 7471 9285
0183 2165 3774 5930 7481 9312
0195 2264 4201 6094 7583 9408
0284 2443 4250 6132 7638 9480
0352 2502 4591 6355 7665 9570
0360 2602 4601 6455 7676 9582
0573 2651 4794 6491 7751 9651
0710 3067 4813 6510 7999 9684
0756 3135 4925 6592 8025 9693
0884 3186 5137 6670 8190 9750
0996 3214 5158 6673 8284 9861
0999 3218 5377 6724 8515 9901
1117 3274 5391 7011 8560 9930
1256 3497 5430 7052 8755
1378 3538 5510 7082 8807

ROSA SERIES Dr No:13
1st Prize Rs.100000/- 279577
2nd Prize Rs.7000/- 06931
3rd Prize Rs.3500/-
12369 31423 37778 40661 45931
48760 55154 65913 75181 78553
4th Prize Rs.200/-
2240 4182 4343 4358 5238
5352 5668 7385 9317 9635
5th Prize Rs.100/-
1810 2032 2213 2264 3714
5540 6577 6749 6972 7200
6th Prize Rs.50/-
0021 2009 3343 4985 6346 8317
0059 2013 3345 5014 6406 8400
0268 2050 3398 5016 6518 8936
0347 2203 3424 5367 6949 9030
0544 2242 3570 5398 7080 9043
0617 2285 3661 5613 7182 9077
1091 2459 3681 5664 7312 9195
1345 2725 3703 5671 7373 9416
1464 2851 3822 5691 7381 9421
1529 2932 3851 5706 7561 9451
1532 2968 3956 5750 7981 9557
1624 3013 4177 5850 8032 9687
1632 3028 4572 5988 8041 9692
1633 3215 4695 6020 8082 9782
1639 3243 4781 6147 8115 9932
1718 3283 4835 6320 8136
1973 3305 4966 6342 8306

DEAR SERIES Dr No:13
1st Prize Rs.100000/- 315406
2nd Prize Rs.7000/- 43493
3rd Prize Rs.3500/-
09436 09597 13280 16499 24934
25503 57110 70892 92126 96702
4th Prize Rs.200/-
0277 0552 0648 1858 2475
3547 3919 4010 7802 9863
5th Prize Rs.100/-
2637 3432 3934 5048 5450
6276 6481 7834 8530 8747
6th Prize Rs.50/-
0095 1908 3125 5206 6628 8595
0105 1969 3212 5254 6866 8619
0137 2147 3368 5297 6870 8717
0411 2320 3458 5381 7215 8725
0500 2399 3669 5447 7317 8772
0624 2454 3776 5475 7384 8958
0700 2458 3795 5542 7497 9066
0739 2474 3938 5559 7569 9346
0939 2565 4026 5676 7647 9488
0984 2585 4362 5839 7663 9635
1001 2589 4369 5875 7781 9668
1017 2714 4616 5938 7820 9696
1284 2863 5001 6035 7992 9795
1365 2939 5073 6112 8218 9838
1535 2972 5093 6156 8273 9906
1678 3037 5102 6339 8327
1737 3111 5156 6615 8392

THANGAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 787221
2nd Prize Rs.7000/- 72813
3rd Prize Rs.3500/-
08992 25986 26573 45635 50537
52549 60803 75731 80380 96405
4th Prize Rs.200/-
0433 2043 3576 6812 7933
8244 9135 9495 9720 9763
5th Prize Rs.100/-
1643 4813 6407 6628 6756
7216 7468 7700 8559 9105
6th Prize Rs.50/-
0024 2078 3758 5322 6967 8528
0188 2227 3828 5409 7152 8663
0210 2460 3878 5603 7249 8751
0251 2562 3969 5624 7361 8791
0423 2592 3985 5662 7464 8832
0467 2598 4445 5669 7531 8983
0850 2610 4552 5688 7583 9139
1223 2696 4570 5840 7726 9330
1227 2807 4674 5844 7763 9413
1291 2957 4730 6031 7866 9449
1520 2976 4793 6101 7924 9541
1550 3194 4888 6329 8068 9747
1715 3218 4957 6403 8086 9766
1761 3295 5025 6560 8119 9793
1799 3500 5145 6562 8155 9844
1821 3600 5165 6815 8279
1852 3624 5271 6961 8338

THE GOVERNMENT OF BODOLAND
Results of 26/09/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:13
1st Prize Rs.100000/- 536121
2nd Prize Rs.7000/- 49542
3rd Prize Rs.3500/-
32636 35117 42344 49786 54822
60100 62938 74782 75779 82175
4th Prize Rs.200/-
0185 0203 1074 3614 4439
4666 5314 5364 5756 6677
5th Prize Rs.100/-
0066 2821 4515 5731 6229
7010 7615 7659 8918 8991
6th Prize Rs.50/-
0162 1939 3686 5161 7213 8387
0232 2030 3745 5168 7222 8458
0238 2057 3748 5181 7282 8829
0311 2139 3936 5283 7325 8908
0353 2141 4011 5411 7474 9013
0682 2204 4144 5516 7565 9032
1303 2400 4172 5803 7570 9207
1333 2651 4277 5975 7638 9269
1595 2661 4621 6105 7716 9403
1644 3111 4675 6244 7829 9454
1745 3224 4715 6270 7868 9601
1752 3242 4723 6383 7879 9743
1762 3259 4832 6467 8032 9753
1784 3393 4944 6528 8185 9797
1840 3457 4964 6708 8193 9815
1849 3502 4989 6904 8240
1936 3607 5082 7026 8299

NALLANERAM SERIES Dr No:13
1st Prize Rs.100000/- 212855
2nd Prize Rs.7000/- 26277
3rd Prize Rs.3500/-
20806 27492 28380 40164 40561
49340 56291 56763 63691 86408
4th Prize Rs.200/-
0100 2719 3877 5013 5595
5821 7863 9281 9596 9955
5th Prize Rs.100/-
0894 1160 1236 2270 2515
4378 4661 4855 5745 8573
6th Prize Rs.50/-
0176 2352 3478 5522 6797 8270
0498 2370 3716 5614 6833 8862
0550 2424 3735 5688 6882 9008
0576 2499 3752 5731 6938 9080
0868 2542 3790 5795 6961 9108
0946 2761 4018 5812 7009 9295
1068 2819 4030 5837 7324 9310
1117 2878 4183 5903 7363 9375
1308 3160 4195 5953 7451 9475
1347 3194 4223 6051 7564 9555
1379 3282 4355 6098 7616 9713
1435 3333 4368 6166 7720 9768
1656 3368 4621 6200 7910 9782
1730 3370 5181 6363 7936 9797
2055 3404 5329 6435 8026 9957
2107 3433 5401 6751 8082
2317 3464 5499 6786 8159

KUMARAN SERIES Dr No:13
1st Prize Rs.100000/- 174288
2nd Prize Rs.7000/- 41666
3rd Prize Rs.3500/-
14464 15275 20029 20697 28738
36462 67119 70787 77023 79207
4th Prize Rs.200/-
0026 0324 1567 1759 2200
2895 4315 5205 6484 9805
5th Prize Rs.100/-
0667 1025 4703 5603 6365
7390 7539 7884 9156 9357
6th Prize Rs.50/-
0269 2105 3710 5372 6976 8596
0479 2264 3847 5472 7046 8672
0741 2316 4070 5481 7059 8708
0781 2655 4248 5539 7080 8762
0913 2656 4271 5568 7102 8895
0929 2672 4278 5636 7298 8970
0987 2846 4434 5675 7443 9025
1012 2879 4484 5923 7519 9174
1023 3027 4512 6010 7541 9394
1085 3044 4683 6231 7605 9464
1104 3107 4748 6245 8025 9733
1120 3119 4913 6360 8135 9749
1168 3218 4934 6719 8247 9774
1347 3344 5050 6732 8376 9845
1608 3380 5221 6845 8380 9986
1858 3524 5329 6863 8416
1948 3541 5350 6897 8542

VISHNU SERIES Dr No:13
1st Prize Rs.100000/- 964906
2nd Prize Rs.7000/- 21623
3rd Prize Rs.3500/-
01793 06767 33391 39830 43799
45449 49920 52726 57848 76488
4th Prize Rs.200/-
0793 1586 1770 2517 3344
4577 6020 6406 6461 6621
5th Prize Rs.100/-
1999 2086 2927 2944 3998
7298 7332 7469 8205 9023
6th Prize Rs.50/-
0000 2326 4031 5695 6924 8965
0005 2457 4093 5755 7202 8988
0008 2480 4122 5762 7263 9024
0133 2485 4277 5769 7402 9050
0315 2508 4508 5935 7487 9119
0327 2668 4525 5965 7501 9185
0672 2672 4676 5993 7585 9272
0895 2692 4815 6015 7603 9292
0924 3078 4909 6131 7672 9298
1217 3270 5088 6138 7794 9350
1320 3460 5101 6235 7905 9593
1645 3539 5314 6423 8052 9628
1920 3616 5401 6482 8151 9634
1974 3625 5419 6510 8266 9652
2082 3790 5513 6580 8601 9743
2262 3829 5668 6680 8784
2308 3995 5677 6882 8888

SWARNALAXMI SERIES Dr No:13
1st Prize Rs.100000/- 417737
2nd Prize Rs.7000/- 85170
3rd Prize Rs.3500/-
17147 28561 39389 41360 52205
63309 74319 74688 85874 96816
4th Prize Rs.200/-
0580 2001 2195 2329 3777
4908 6129 6337 9450 9549
5th Prize Rs.100/-
0121 0766 1136 4391 7215
7477 8823 9100 9707 9751
6th Prize Rs.50/-
0214 2343 3587 5312 7497 9131
0393 2514 3704 5625 7653 9232
0742 2539 3774 5691 7873 9263
0771 2714 3872 5753 8003 9304
0813 2749 3981 5865 8065 9597
0848 2969 4122 5917 8177 9628
0939 2980 4216 6061 8180 9711
1065 3009 4330 6070 8361 9779
1076 3041 4345 6140 8378 9793
1255 3044 4348 6462 8435 9797
1391 3071 4463 6486 8516 9815
1678 3162 4481 6838 8629 9827
1681 3214 4550 7093 8923 9870
1758 3220 4684 7156 8945 9898
2099 3276 4724 7292 8990 9978
2116 3341 4818 7387 9011
2120 3388 4882 7424 9109

LION SERIES Dr No:13
1st Prize Rs.100000/- 638812
2nd Prize Rs.7000/- 51957
3rd Prize Rs.3500/-
16618 27515 38185 49292 49843
51324 62477 73379 84248 95558
4th Prize Rs.200/-
0503 0793 2157 3443 3560
5833 6860 7479 7497 7932
5th Prize Rs.100/-
0384 1094 3005 3572 6389
6480 6825 7776 8735 9859
6th Prize Rs.50/-
0160 1784 2974 4952 6476 7898
0274 1843 3077 5016 6597 8072
0377 1882 3166 5453 6631 8524
0675 1912 3210 5499 6874 8571
0679 2013 3342 5603 6882 8965
0697 2080 3615 5632 7019 8986
0764 2126 3800 5693 7027 9008
0864 2161 3867 5896 7057 9153
0909 2180 3870 5902 7175 9229
0996 2372 3896 5917 7269 9422
1070 2496 4205 5977 7345 9511
1252 2591 4267 5992 7377 9680
1264 2606 4344 6054 7420 9697
1268 2672 4476 6060 7538 9762
1326 2759 4528 6078 7600 9823
1407 2810 4584 6173 7652
1521 2895 4592 6319 7753

# పాఠకులకు సత్యనిష్ఠతో సమాచారం అందించాలి

32వ ఇండియన్ ప్రింటర్స్ సదస్సులో
ఫంకి మీడియా గ్రూప్ చీఫ్ గుండుల ఉల్లా
ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రింట్ మీడియా
మరింత బాధ్యతగా వ్యవహరించాలి: వక్తలు
పాల్గొన్న 280 మంది మీడియా అధిపతులు
వినూత్న విధానాలతో ప్రింట్ మీడియా కృషి చేయాలని సూచన



హైదరాబాద్‌లో జరిగిన భారతీయ ప్రింటర్స్ సమ్మిట్‌లో సీనియర్ ఎడిటర్ ప్రద్యుమన్ మహేశ్వరి, సౌభాగ్యలక్ష్మి, భారతి చెరుకూరి, జాన్వవీ పవార్, ఎజిఎ పబ్లికేషన్స్, 'వార్త' ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ గౌరవ్‌సంఘీ తదితరులు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** కృత్రిమ మేథో ప్రపంచంలో ప్రింట్‌మీడియా మరింత చురుకుగా వ్యవహరించి పాఠకునికి సత్యనిష్ఠతో కూడిన బాధ్యత కలిగిన సోర్స్ నుంచి సమాచారం అందిస్తేనే భవిష్యత్‌లో పోటీని తట్టుకొని మనగలగుతుందని ఫంకీ మీడియా గ్రూప్పె(జర్మనీ) ప్రొక్యూర్‌మెంట్ సస్టెనబులిటి చీఫ్ గుండుల ఉల్లా అన్నారు. గురువారం హైదరాబాద్ ఇంటర్‌నేషనల్ కన్వెషన్ సెంటర్‌లో 32వ ఇండియన్ ప్రింటర్స్ సమితి రెండురోజుల సదస్సుకు ఆమె ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. సుమారు 50 ప్రింట్‌మీడియా సంస్థలకు చెందిన 280 మీడియా అదిపతులు ఈసదస్సులో పాల్గొన్నారు. ఏజిఏ పబ్లికేషన్ ఇడి గౌరవ్‌సంఘీ, దిప్రింటర్ మైసూర్ లిమిటెడ్ డైరెక్టర్ సౌభాగ్యలక్ష్మి తిలక్, ఈ టివి భారత్ చెరుకూరి బృహతి, సకల మీడియా డైరెక్టర్ జాహ్నవి పవార్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుండాల ఉల్లా మాట్లాడుతూ ప్రింట్‌మీడియా భవిష్యత్‌లో మనగలడానికి కాలానుగుణంగా కొత్త విధానాలు ఆచరించాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. ప్రిటింగ్ ఇండస్ట్రీని సమగ్రంగా ఏకీకృతం చేయడం ద్వారా భవిష్యత్‌లో మరింత ప్రాముఖ్యత పొందేందుకు వీలుగా వ్యూహరచన చేసుకోవాని సలహా ఇచ్చారు. కృత్రిమ మేథోప్రపంచంలో భారతీయ మీడియా సమూహాలు నిర్వహించాల్సిన బాధ్యతా యుత పాత్రను ఆమె వివరించారు. ప్రింట్ మీడియా నూతన విధానాలు తాజా వైఖరుల్లో బలమైన సామాజిక ఉనికి కలిగి ఉండేందుకు వ్యూహాలు ఎప్పటికప్పుడు చేసుకోవాలని సూచించారు. సదస్సులో మరోవైపు ప్రిటింగ్, అడ్వర్‌టైజ్‌మెంట్‌పై రెండు ప్రధాన చర్చలు జరిగాయి. వరల్డ్ ప్రింటర్స్‌ఫోరం చైర్మన్, బెన్నట్ కాలమ్ లిమిటెడ్ సంస్థనుంచి స్నేహసిస్ సి రాయ్ మాట్లాడుతూ వార్తపత్రికలపై వాతావర్ణ ప్రభావం కర్బన ఉద్గారాల నియంత్రణ అంశాలను కూడా పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. ఒమినికామ్ మీడియా గ్రూప్ ఇండియా మీడియా చీఫ్ ఆఫీసర్ రబీ అయ్యర్ డిజిటల్ వరల్డ్‌లో అడ్వర్టైజ్‌మెంట్‌లో కొత్త విధానాలు ఆచరణలోకి తీసుకొని రావాలని సూచించారు. ది వరల్డ్ అసోసియేషన్ ఆఫ్ న్యూస్ పబ్లిషర్ డబ్ల్యు ఎ ఎన్ ఐ ఎఫ్ ఆర్ ఏ దక్షిణ ఆసియా మేనేజింగ్ డైరెక్టర్ ముగ్దం మహ్మద్ మాట్లాడుతూ సాంప్రదాయంగా వార్తపత్రికలకు వచ్చే 70శాతం ఆదాయంను నిలిపి ఉంచుకోవడానికి పాఠకులను డిజిటల్ ప్రింట్‌మీడియాలో చందాదారులుగా చేర్పించుకోవడంలో ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రపంచ న్యూస్‌పబ్లిషర్స్ అసోసియేషన్‌లో 120 దేశాలు సభ్యత్వ భాగస్వామ్యం కలిగి ఉన్నాయి. మొత్తం 18వేల పబ్లిషర్లు అందులో సభ్యత్వం కలిగి ఉన్నారు. దేశంలోని 3000 న్యూస్‌పేపర్లు 60న్యూస్ పబ్లిషర్స్ అసోసియేషన్లు సభ్యత్వం కలిగి ఉన్నాయి. స్వతంత్ర ప్రసార మాధ్యమాల నిర్వహణ జర్నలిస్టులు, మీడియా పబ్లిషర్ స్వేచ్ఛకోసం వాక్‌స్వాతంత్ర్యం కోసం ఇది పనిచేస్తుందని ముగ్దంమహ్మద్ తెలిపారు. ఈ సదస్సులోనే అడ్వర్టయిజంగ్ సదస్సులో వాన్ ఇఫ్రా ఇంటర్నేషనల్ కలర్ క్వాలిటీ క్లబ్ 39 మంది కొత్తసభ్యులు వచ్చిచేరినట్లుప్రకటించింది. ప్రింటింగడ్ నాణ్యత పెంపొందించేవిధంగా ఈ విభాగం కృషిచేస్తుందని, ఇప్పటివరకూ ప్రచురణల్లో సాధించిన నాణ్యతను ఈ విభాగం పర్యవేక్షిస్తుందని వక్తలు తెలిపారు. ఒమ్నికామ్ మీడియాగ్రూప్ చీఫ్ మీడియా అధికారి రేబి అయ్యర్ మాట్లాడుతూ సదస్సులో చర్చకు వచ్చిన అంశాలు మీడియారంగ భవిష్యత్తు సుస్థిరతకు ఉపకరిస్తాయని పేర్కొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధికి భారీగా విరాళాలు

### దాతలను అభినందించిన సిఎం చంద్రబాబు


సీఎం చంద్రబాబుకు విరాళాలు అందిస్తున్న దాతలు

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త:** వదర బాధితు లకు సాయం అందిం చేందుకు దాతలు స్పందిస్తున్నారు. సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసి పలువురు దాతలు తమ విరాళాలకు సంబంధించి చెక్కులు అందించారు. విరాళాలు ఇచ్చిన వారు ఎంవీసతీష్, ఎల్ అండ టీ బోర్డ్ డైరెక్టర్ రూ.3 కోట్ల 50 లక్షలు, పీ ఆర్ .వెంకటరామరాజు, రామ్ కో సిమెంట్స్ రూ.2 కోట్లు, చిట్టూరి రవీంద్ర ఏపీ కో ఆపరేటివ్ బ్యాంక్స్ ఫెడరేషన్ రూ.1 కోటి. జైది అప్జల్ ఖాదర్, ఎండీ ఖాదర్ ఎక్స్ పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.1 కోటి, కే.ఎమ్.వీ ప్రాజెక్ట్స్ లిమిటెడ్ చైర్మన్ కే.ఎమ్ వీ ప్రసాదరావు, డైరెక్టర్ కె.పృధ్వీరామ్ రూ. 1 కోటి, కెఎన్ఆర్ కన్ స్ట్రక్షన్ రూ.1 కోటి, పళని అప్పన్ రూ.1 కోటి సీబీఆర్ ప్రసాద్ రూ.54 లక్షలు, పి.శ్యామ్ సుందర్. ది ఇండియన్ టొబాకో అసెసియేషన్ రూ.50 లక్షలు, అడ్వకేట్ సిద్దార్థ లూథ్రా రూ.40 లక్షలు, ఘట్టమనేని ఆదిశేషగిరిరావు ఫిల్మ్ నగర్ క్లబ్ రూ.25 లక్షలు, బొందాడ గ్రూప్స్ చైర్మన్ బొందాడ రాఘవేంద్రరావు రూ.25 లక్షలు, బోడె ప్రసాద్ పెనమలూరు నియోజకవర్గ నేతలు రూ.22 లక్షలు, పి.వ్యామ్ సుందర్ రూ.10 లక్షలు, విజయ్ కె.కొసరాజు, రూ. 9 లక్షలు సత్య ఏజన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ రూ.10 లక్షలు అసోసియేషన్ ఆప్ రిటెర్ పోలీస్ ఆఫీసర్స్ రూ.8 లక్షలు 11 వేలు సీతాపురం రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రూ.3 లక్షలు పివీ సుబ్బారావు రూ.2 లక్షలు, మారేళ్ల రామకృష్ణ రూ.2 లక్షలు, కొడాలి సుధారాణి రూ.2 లక్షలు, బి.అంజిబాబు రూ. 2 లక్షలు, వెంకటాపురం పాంచాలి గ్రామ పాఠశాల 7వ తరగతి పిల్లలు 7 వేలు పాకెట్ మనీని అందించారు.

## మాజీ మంత్రి పేర్ని నాని ఇంటివద్ద ఉద్రిక్తత

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నానినివాసం వద్ద ఉద్రిక్తత నెలకొంది. బుధవారం డిప్యూటీ సెఈం పవన్ కల్యాణ్ పై పేర్ని నాని అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇందుక నిరసనగా గురువారం మచిలీపట్నంలోని ఆయన నివాసం వద్ద జనసేన నేతలు, కార్యకర్తలు ఆందోళన చేపట్టారు. పవన్ కల్యాణ్‌కు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ క్రమంలో వైకాపా కార్యకర్తలు అక్కడికిచేరుకున్నారు. ఇరువర్గాల ఆందోళనతో పోలీసులు భారీగా మోరించారు. జనసేన కార్యకర్తలను పోలీసులను అరెస్ట్ చేశారు. పేర్ని కిట్టు , వైకాపా కార్యకర్తలను వెనక్కి పంపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉడత ఊపులకు భయపడేది లేదని మాజీ ఎమ్మెల్యే పేర్ని నాని హెచ్చరించారు. పవన్‌కు ఒక సిద్ధాంతం లేదని, రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారని ఆరోపించారు. పోలీసులు ఇలాగే ఊరుకుంటే బందరులో హింసా రాజకీయాలు మొదలవుతాయని హెచ్చరించారు.

## కొలిక్కివచ్చిన రైల్వే డీజిల్ షెడ్ కార్మిక సమస్యలు..

### మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి విజయ్‌కుమార్


రైల్వే డిజిల్ షెడ్‌ను సందర్శించిన కార్మిక సమస్యలు తెలుసుకుంటున్న మజ్దూర్ యూనియన్ డిఎస్.విజయ్‌కుమార్

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** రైలింజన్ల మరమ్మత్తులు చేసేందుకు సంబంధజంచిన యాంత్రిక, సాంకేతిక పరికరాలు లేక గత కొన్నేళ్లగా గుంతకల్లు రైల్వే డీజిల్ షెడ్ కార్మికులు పడుతున్న ఇబ్బందులకు ఇక తెరపడనుంది. స్థానిక రైల్వే డీజిల్ షెడ్ కార్మికులు షెడ్‌లోకి వచ్చే రైలింజన్‌లను మరమ్మత్తులు చేసేందుకు సరైన యాంత్రిక సాంకేతిక పరికరాలు వస్తుసామాగ్రి టూల్స్ మెటీరియల్స్ తగినంతగా లేకపోవడం వల్ల పడుతున్న ఇబ్బందుల విషయమై వార్త పత్రిక ఈ నెల 19న గురువారం నల్ల బ్యాడ్జీలతో విధులు నిర్వర్తిస్తున్న రైల్వే డీజిల్ షెడ్ కార్మికులు.. వీర్షిక వార్తాంశాన్ని ప్రచురించిన విషం తెలిసిందే. దీంతో కేంద్ర కార్మిక మంత్రిత్వ శాఖకు చెందిన లేబర్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి (ఎల్ఇఓ) డీజిల్ షెడ్‌ను సందర్శించి కార్మికుల సమస్యలపై వార్త ప్రచురితమైన వార్తా విశేషంపై విచారణ చేపట్టారు. సీనియర్ డిఎంఇతో చర్చించి వెళ్లగా, తాజాగా రైల్వే మజ్దూర్ యూనియన్ డివిజనల్ కార్యదర్శి యస్.విజయ్‌కుమార్, కోశాధికారి శ్రీనివాసశర్మలు, డీజిల్ షెడ్‌లో ప్రతివిభాగాన్ని సందర్శించి కార్మికులు, మహిళా సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను ఇబ్బందులను ప్రత్యేకంగా చూసి నేరుగా కార్మికులతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. అనంతరం డీజిల్ షెడ్ బ్రాంచి చైర్మన్ వై.సుధాకర్, శివ, రమణారెడ్డి, యల్లప్ప తదితరులతో కలిసి సీనియర్ డిఎంఇ మంగా చార్యులతో అన్ని అంశాలపై చర్చించారు. వీలైనంత త్వరగా పరిస్థితిని సాధారణ స్థితికి తెచ్చేందుకు యాజమాన్యం స్పందించిందన్నారు.

## వన్యప్రాణులను సంరక్షిస్తూనే అభివృద్ధి ప్రాజెక్టులకు సహకరించాలి: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్


అధికారులతో సమీక్షిస్తున్న పవన్ కల్యాణ్

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** అడవులతో వన్య ప్రాణులను సంరక్షించుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఏ అభివృద్ధి ప్రాజెక్టును ఏర్పాటు చేసిన అరణ్యజీవులకు ఇబ్బంది రాకూడదన్నారు., రాష్ట్ర వన్యప్రాణి బోర్డు స్టాండింగ్ కమిటీ సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ . రాష్ట్రంలో ఉన్న వన్యప్రాణి కారిడార్లు, అభయారణ్యాల్లోని వన్య ప్రాణుల జీవనానికి ఎలాంటి అవరోధాలు లేకుండా చర్యలు చేపట్టాలని వాటి సంరక్షణకు తగిన వాతావరణం కల్పించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అటవీ, పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. అదేవిధంగా ఆ రికార్డును పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి ప్రాజెక్టులు ముందుకు వెళ్లేందుకు సహకరించాలన్నారు. బుధవారం రాత్రి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వన్యప్రాణి బోర్డు స్టాండింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వన్యప్రాణి సంరక్షనతోపాటు భారత మాట పరియోజన ద్వారా చేపట్టే నాలుగు వరుసల రోడ్డు నిర్మాణం, షార్ సమీ పంలో తీరప్రాంత రక్షణ, జెట్టీ నిర్మాణం, కడప -రేణిగుంట మధ్య రైల్లే లైన్ లో రోడ్ల నిర్మాణాలకు శాఖాపరంగా ఇచ్చే అనుమతులపై చర్చించారు. వీటికి సంబంధదించి అనుమతులు ఇచ్చే సందర్భంలో అవసరమైన ఉపశమన ప్రణాళికలు కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. ఇతర రాష్ట్రాల్లోని టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ ల్లో చేపట్టిన ప్రాజెక్టులకు ఎలాంటి విధానాలు అనుసరించారో అధికారులు వివరించారు. నేషనల్ టైగర్ కంజరేషన్ అథారటీ, జులాజికల్ సర్వే ఆఫ్ ఇండియాలు ఈ ప్రాంతాల్లో అధ్యయనం చేసితగిన ఉపశమన ప్రణాళికలు సూచించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో అటవీశాఖ ప్రత్యేక కార్యదర్శి అనంతరాము, పీసీసీఎఫ్ ఎ.కె.నాయకులు స్టాడింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## పాఠశాలల వాస్తవ పరిస్థితి తెలియాలి

### రాష్ట్ర విద్యాశాఖమంత్రి నారా లోకేష్



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** పాఠశాలల వాస్తవ పరిస్థితిని తెలుసుకోవాలని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గురువారం ఎచ్చెర్ల (సొరంగ) వీధిలోని మున్సిపల్ పాఠశాలను స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్‌తో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఈ విధంగానే ఆకస్మికంగా తనిఖీలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా పాఠశాలకు సంబంధించి ఉపాధ్యాయులతో వాస్తవ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని ఆయన పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలని, ఒక పద్ధతి ప్రకారం వ్యవస్థలను ముందుకు తీసుకు పోవాలని తనను విద్యాశాఖ మంత్రిగా ఏర్పాటు చేసిననాడే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సూచించినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో గత ఐదు సంవత్సరాల్లో దాదాపు 9 లక్షల మంది విద్యార్థులు మృతి చెందినట్లు చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలకు పంపించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని చెప్పినట్లు వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలపై అధికారులతో విద్యా వ్యవస్థపై సమీక్షలు చేస్తూ మరోవైపు విద్యా వ్యవస్థకు సబంధించి సమాచారాన్ని సేకరించి, ఏ పాఠశాల ఎలా ఉంది, పిల్లల మార్కులు, హాజరు ఎలా ఉన్నాయి, పాఠశాలలో కంప్యూటర్ లేడ్ ఉందా లేదా, మౌలిక సదుపాయాలకు సంబంధించి సమాచారాన్ని తీసుకున్నట్లు చెప్పారు. ప్రక్క జిల్లాలకు వచ్చినప్పుడు ఏ ఒక్కరికీ తెలియకుండా తాను అనుకున్న పాఠశాలకు మాత్రమే వెళ్లి ఆకస్మిక తనిఖీ చేపట్టడం జరుగుతుందన్నారు. గురువారం నాడు కూడా శ్రీకాకుళం నియోజకవర్గంలోకి వచ్చిన తర్వాత మాత్రమే స్థానిక శాసనసభ్యులకు సమాచారం ఇచ్చినట్లు వెల్లడించారు. వాస్తవాలు తెలుసుకోవడానికి ఆకస్మికంగా పాఠశాలలు తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. పాలసీలు రూపొందిస్తున్నందు వల్ల పాఠశాలల్లో పాలసీలు అమలు జరుగుతుందా లేదా అని పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఉపాధ్యాయులు ఆలోచనలు, ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యను ఏ విధంగా అందించాలి అనే అంశాలపై ఉపాధ్యాయులతో చర్చించడం జరిగిందన్నారు. మున్ముందు ఇలాంటి ఆకస్మిక తనిఖీలు ఉంటాయని స్పష్టం చేశారు.

## మీరు మారరా.. పేదలపై దయలేదా?

### - ఆస్పత్రి వైద్యులపై బొజ్జలరిషితారెడ్డి రుస..రుస


ఆస్పత్రిలో చిలుముపట్టిన వీల్‌చైర్‌లను పరిశీలిస్తున్న రిషితారెడ్డి


**తొట్టంబేడు, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిని శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జల రిషితారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె ఆస్పత్రిలో పేదలకు అందు తున్న వైద్యసదు పాయాల్లో నిర్లక్ష్యంపై అవాక్కయ్యారు. ఒదశలో రిషితారెడ్డి దయాలసిస్ కేంద్రం, ఆస్పత్రిల్లోని వార్డుల్లో పరిస్థితిని చూసి డాక్టర్లతో మీరు మారరా..పేదలంటే దయలేదా.. ఇంత నిర్లక్ష్యమా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తూ నిలదీశారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టిన వందరోజుల్లో పదిసార్లు ఎంఎల్ఏ సతీమణి రిషితారెడ్డి ఆయన మాతృమూర్తి బొజ్జలబృందమ్మ ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీచేసి డాక్టర్ల తీరు మార్చుకోమంటూ సూచించారు. ఆస్పత్రిలోని సమస్యలకు సంబందించి నివేదికలు తయారు చేసుకుని అభివృద్ధికి నిధులు ఇవ్వాలంటూ ప్రభుత్వాన్ని కోరారు. ఆస్పత్రి పరిపాలనపై వైద్యుల నిర్లక్ష్యంపై రిషితారెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రి అభివృద్ది జరగడం నీకు ఇష్టం లేదా అంటూ సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మిని ఎంఎల్ఏ బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి బొజ్జలరిషితారెడ్డి నిలదీశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ దివంగత నేత, నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత స్వర్గీయ బొజ్జలగోపాక్రృష్ణారెడ్డి హయంలో నిర్మించిన శ్రీకాళహస్తిలోని వంద పడకల ఏరియా ఆస్పత్రి నేడు 150పడకలు ఆస్పత్రిగా మారింది. మంగళవారం ఎంఎల్ఏ సతీమణి బొజ్జలరిషితారెడ్డి ఏరియా ఆస్పత్రిని ఆకస్మికంగా తనిఖీచేశారు. ముందుగా ఆమె దయాలసిస్ కేంద్రాన్ని పరిశీలించారు. ఇక్కడ వైద్యసేవలు ఎలా ఉన్నాయంటూ అక్కడ ఉన్న రోగులను ప్రశ్నించగా వారు కొందరు మౌనం వహించగా సిబ్బంది తీరు బాగోలేదని చెప్పినట్లు సమాచారం. ఎంతో మహోన్నత ఆశయంలో బొజ్జలబృందమ్మ రోగులకు దయాలసిస్ కేంద్రాన్ని శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రిలో ఏర్పాటు చేయించగా గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్వహణ అధ్వాన్నంగా మారింది. దీన్ని తిరిగి పూర్వవైభవం తీసుకువస్తామని బొజ్జలరిషితారెడ్డి తెలిపారు.

## పోలవరంలో అక్టోబరు 20న కీలక వర్కుషాపు

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** విదేశీ నిపుణుల బృందం ప్రతిపాదించిన కీలక సాంకేతిక వర్కుషాపును అక్టోబరు 20 న నిర్వహించాలని పోలవరం అధికారులు నిర్ణయించారు. కేంద్ర జలసంఘం, పోలవరం ప్రాజెక్టుఅథారిటీ, విదేశీ నిపుణుల బృందానికి ఈ విషయాన్ని తెలిపారు. వర్కుషాపును ఎన్నిరోజులు నిర్వహించేది ఎజెండాలోని అంశాలపై ఆధారపడి ఉంది. పోలవరం ప్రాజెక్టు డిజైనర్ ఆఫ్రి ఆకృతుల సంస్థప్రాజెక్టులో పని చేసే ఇంజీనీర్ల బృందం విదేశీ నిపుణుల బృందం పోలవరం అథారిటీ సభ్యులు, కేంద్ర జలసంఘం సభ్యులు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొంటారు. పోలవరం ప్రాజెక్టులో సాంకేతిక ఇబ్బందులన్నింటికి ఒక దారికి తీసుకుని వస్తున్నారు. అమెరికా, కెనడాలకు చెందిన ఇంజినీరింగ్ నిపుణులు జులై మొదటి వారంలో ప్రాజెక్టును సందర్శించారు. కాఫర్‌డ్యాంల సీపూజీ, దయాఫ్రం వాల్ ధ్వంసం, ప్రధాన డ్యాం ప్రాంతంలో అగాథాలు తదితరాల్ని పరిశీలించారు ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలను కొనసాగిస్తూ కొత్త దయాఫ్రం వాల్ నిర్మించాలని ఆ బృందం సిఫారసు చేసింది. ఎగువ, దిగువ కాఫర్ డ్యాంల సీపేజీ నీటిని ఎత్తిపోస్తూ, వాటికి కొన్ని రక్షణ పనులు చేపట్టాలని ఫిల్టర్లను అమర్చాలని ప్రతిపాదించింది. ఆయా నిర్మాణాల డిజైన్లను , పనుల షెడ్యూలను కొలిక్కి తెచ్చేందుకు వర్కుషాపు వేదిక కానుంది. కొత్త దయాఫ్రం వాల్ నిర్మాణాన్ని నవంబరులో ప్రారంభించాలని భావిస్తున్నారు. 2025 జూన్ నాటికి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన . ఈ వ్యవదిలో డయాఫ్రం వాల్ పూర్తికి మూడు సెట్ల యంత్ర సామగ్రి అవసరమని అధికారుల అంచనా మేఘా సంస్థ బావర్‌కంపెనీ సాయంతో ఈ పనులు చేపట్టబోతోంది. పోలవరంలో గతంలో డయాఫ్రం వాల్ నిర్మించిన అనుభవం బావర్ కంపెనీకి ఉంది. దయాఫ్రం వాల్‌ను రెండు సీజన్లలో నిర్మించాల్సి వచ్చినా అందుకు తగ్గట్టుగా డిజైన్లను రూపొందించవచ్చని విదేశీ నిపుణుల బృందం స్పష్టం చేసింది.

## కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపై

### సిఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్ సమీక్ష



**సచివాలయం,సెప్టెంబర్ 26,ప్రభాతవార్త :** రాష్ట్రంలో అమలవుతున్న వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలపై గురువారం రాష్ట్ర సచివాలయంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్ సంబంధిత శాఖాధికారులతో సమీక్షించారు. పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి, హోమ్, నైపుణ్యాభివృద్ధి, సాంఘీక,బిసి,గిరిజన మహిళా శిశు సంక్షేమం విభిన్న ప్రతిభావంతుల శాఖలతో పాటు, గృహనిర్మాణ,వ్యవసాయ,వైద్య ఆరోగ్య,మత్స్య శాఖలకు సంబంధించి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలువుతున్న వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాల అమలు తీరును,ఆయా పథకాల ప్రగతిని సిఎస్ సమీక్షించారు. తొలుత పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖకు సంబంధించిన వివిధ కేంద్ర ప్రాయోజిత పథకాలపై సిఎస్ సమీక్షించగా ఆశాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ కుమార్ మాట్లాడుతూ పిఆర్ అండ్ ఆర్డి శాఖలో మొత్తం 22కేంద్ర ప్రాయోజిత పథకాలను అమలుచేయడం జరుగుతోందని వివరించారు.

## ప్రతి జిల్లాకో సైబర్‌క్రైమ్ పోలీస్ స్టేషన్..

### హోం మంత్రి వంగలపూడి అనిత



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న మంత్రులు అనిత,గుమ్మడి సంధ్యారాణి

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** మానవ అక్రమ రవాణాను అరికట్టడమే లక్ష్యంగా కఠిన చట్టాలు తీసుకుని వస్తామని ఏపీ హోంశాఖా మంత్రి వంగలపూడి అనిత స్పష్టం చేసారు. విజయవాడ నోవటెల్ హోటల్ వేదికగా మానవ అక్రమ రవాణా, సైబర్ నేరాలు అరికట్టేందుకు మేధావులతో జరిగిన జాతీయ సదస్సులో వంగలపూడి అనిత ముఖ్య అతిధిగా పాల్గొనడమే కాకుండా కీలకోపన్యాసం చేస్తూ ఈ సదస్సులో న్యాయవాదులు, సామాజికవేత్తల విలువైన సలహాలను పరిగణలోకి తీసుకుంటామన్నారు., చిన్నారుల మహిళల రక్షణే మొదటి ప్రాధాన్యత, టెక్నాలజీ శిక్షణ కలిగిన వారిని నియమించి హ్యూమన్ ట్రాఫికింగ్‌పై ఉక్కుపాదం, ఆకర్షించే సందేశాలతో వలేసి అమాయకుల డబ్బు కాజేస్తున్నారు. కాదంబరి జెత్వాని కేసులో వేగంగా దర్యాప్తు జరుగుతోంది. ముంబయి నటి కేసులో ఇప్పటికే ముగ్గురు ఐపీఎస్‌లను సస్పెండ్ చేశాం. కేసులో కొంతమంది పోలీసులను విచారిస్తున్నాం. విచారణ తర్వాత కొంతమంది పోలీసులపై చర్యలు ఉంటాయి. కేసును సీఎం చంద్రబాబు చాలా సీరియస్‌గా తీసుకున్నారు.

కుక్కల విద్యాసాగర్‌ను అరెస్ట్ చేశాం. మహిళల ఫోటోలను మార్ఫింగ్ చేసి డబ్బులు వసూలు చేసే మాఫియాల పని పడతాం. ప్రజల మహిళల అవగాహన కోసం ప్రభుత్వం సదస్సులు .

సైబర్ హ్యూమస్ ట్రాఫికింగ్‌పై చర్చ జరగాలి. సైబర్ హ్యూమస్ ట్రాఫికింగ్‌ను అరికట్టేందుకు ఎన్జీవోలు , సామాజిక సంస్థలు ఏకమవ్వాలి.

## వంగవీటి రాధాకు అస్వస్థత, ఆసుపత్రికి తరలింపు

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** తెదేపా నేత వంగవీటి రాధా అస్వస్థతకు గురయ్యారు. ఛాతిలో నొప్పిగా ఉండటంతో ఆయన్ను ఆసుపత్రికి తరలించారు. ఉదయం ఛాతీలో తీవ్రంగా నొప్పి రావడంతో రాధ ఎంతో ఇబ్బంది పడ్డారు. అది గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే ఆయన ఆస్పత్రికి తీసుకుని వెళ్ళారు. వైద్యులు ఆయనను అత్యవసర చికిత్స విభాగంలో ఉంచి వైద్యం అక్కడ వైద్యం అందిస్తున్నారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ప్రమాదమేమీ లేదని తెలిపారు. రాధా అస్వస్థతకు గురైనట్లు తెలియడంతో టీడీపీ, జనసేన, రాధారంగా మిత్ర మండలి కార్యకర్తలు ఆస్పత్రి దగ్గరకు చేరుకున్నారు.

ఆయన త్వరగా కొలుకోవాలని అభిమానులు ఆలయాల్లో ప్రార్దనలు చేస్తున్నారు.

వార్త

మనం ఉన్నత లక్షణాలు కలిగి ఉంటే సరిపోదు. వాటిని నిలబెట్టుకోవడానికి తగిన సామర్థ్యం కూడా కలిగి ఉండాలి.

-సెయింట్ థెరిస్సా

# మాటలతో ధరలు తగ్గవు

ఎవరి గోల వారికి ఆనందం అంటారు. రాబోయే ఎన్నికలగూర్చి రాజకీయపార్టీలు వ్యూహాలు, ప్రతి వ్యూహాలతో మునిగి తేలుతుంటే పెరిగినధరలతో సామాన్యులు అతలాకుతలం అవుతున్నారు. ధరల నియంత్రణకు కొత్త చట్టాలు చేయమని అడగడం లేదు. ఉన్న చట్టాలను అమలు చేసేసత్తా పాలకులకు లేకపోవడం, అమలు చేయాల్సిన చిత్తశుద్ధిఅధికారగణానికి లోపించడంతో పరిస్థితి అంతకంతకు దిగజారిపోతున్నది. పెరుగుతున్న ధరలపై ఉక్కుపాదం మోపుతాం, నల్లబజారు వ్యాపారులపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించడానికి వెనుకాడమని పాలకులు పదేపదే చెప్తుంటారు. ఇప్పుడేకాదు ఏనాటినుంచో అటు కేంద్రంలో కానీ,ఇటు రాష్ట్రాల్లో కానీ ఏపార్టీ అధికారంలో ఉన్నా అక్రమనిల్వలు చేసే వారిపై చర్యలు తీసుకొని జైళ్లకు పంపుతామని, ధరలను నియంత్రిస్తామని చెప్పడం రివాజుగా మారిపోయింది.కానీ రానురాను నల్లబజారు వ్యాపారులకు ఇష్టానుసారంగా ధరలు పెంచుతున్నా మరికొందరు దళారులకు భయభక్తులు సన్నగిల్లుతున్నాయి. గతంలో ప్రభుత్వమన్నా, అందులో పనిచేసే అధికారులన్నా గజగజలాడిన సందర్భాలు కోకొల్లలు. కానీ ఇప్పుడు నల్లబజారు వ్యాపారుల అక్రమాలపై చట్టప్రకారం చర్యలు తీసుకోవడానికి కూడా అధికారులు సాహసం చేయలేకపోతున్నారు. అందుకే పాలకుల అరుపులు, హెచ్చరికలే తప్పచర్యలు నామమాత్రంగా మిగిలిపోతున్నాయి. ఇందుకు ప్రధాన కారణం రాజకీయాల్లో కీలకపాత్ర వహిస్తున్న కొందరు పెద్దలు ఈ అక్రమ వ్యాపారంలో మమేకం కావడమే. కొన్నిప్రాంతాల్లో నాయకులే వారి బంధుమిత్రుల పేరుతో వ్యాపారాలు కొనసాగిస్తున్నారు.ఇదేమీ కొత్తకాకపోయినా ఇప్పటికిప్పుడు పుట్టకపోయినా ఈ సంప్రదాయం రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. వాస్తవంగా చూస్తే రాజకీయమే వ్యాపకంగా జీవనం సాగించేవారి సంఖ్య క్రమేపీ తగ్గిపోతున్నది. మరొకమాటలో చెప్పాలంటే దుర్భిణి పెట్టి వెతికినా అలాంటి వారు దొరక్కపోవచ్చునేమో. డబ్బు సంపాదనే ధ్యేయంగా మారిపోతున్నది. ఫలితంగా ఈ ప్రభావం సమాజంపై పడుతున్నది. ఇక ద్రవ్యోల్బణంతో పాటు మార్కెట్ మాయాజాలం, జిఎస్టీ విధానం అన్ని కలిపి నిత్యావసర వస్తువుల ధరలు సామాన్యుడు అందుకోలేనంతగా పెరిగిపోతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజాపంపిణీ వ్యవస్థ సమర్థవంతంగా పనిచేస్తే, చేయించగలిగితే కొంతవరకైనా వినియోగదారులకు కష్టాలు తగ్గే అవకాశం ఉండేది. కానీ ఆ వ్యవస్థ విఫలమంకావడంతోనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. తాజాగాబియ్యం రేట్లు గతవారం రోజులుగా విపరీతంగా పెరిగిపోయాయి. వాస్తవంగా చూస్తే తెలుగు రాష్ట్రాల్లో గత నాలుగైదు సీజన్‌లుగా వరిధాన్యం ఇబ్బడిముబ్బడిగా వచ్చాయి. సాగు పెరగడమేకాక, పంటలు అనుకూలించడంతో దిగుబడులు పెరిగాయి. నిల్వ చేసుకోలేని పరిస్థితుల్లో ప్రభుత్వాలు ఉన్నాయి. వాటిని దృష్టిలో ఉంచుకుంటే బియ్యం ధరలు తగ్గాలి. కానీ పెరిగిపోతున్నాయి. అయితే రైతుల వద్ద ఉత్పత్తులు ఉన్నప్పుడు ధరలు పాతాళలోకానికి దిగజారుతున్నాయి. అవి దళారుల ద్వారా గోదాములు చేరుకున్న తర్వాత ఆకాశాన్ని అంటుతున్నాయి. అసలు ప్రజాపంపిణీ వ్యవస్థ మరింత పటిష్టం చేయాల్సిన పాలకులు దాన్ని ఒకవ్యూహం ప్రకారం నీరుగారుస్తున్నారేమోనని పిస్తున్నది. ఆ వ్యవస్థ ఆవిర్భావానికి సుదీర్ఘ చరిత్రఉంది. పేద, బడుగువర్గాలకు నిత్యావసర వస్తువులను సబ్సిడీపై అందిస్తూనే మరొకపక్క రైతులకు గిట్టుబాటు ధర అందించే లక్ష్యంతో దాదాపు శతాబ్దం క్రితమే ఒక వ్యవస్థను ఏర్పాటు చేశారు. కాలక్రమేణా అది ప్రజాపంపిణీ వ్యవస్థగా రూపాంతరం చెందింది. 1880లో మన దేశంలో తీవ్రక్షామం ఏర్పడి ఆకలితీర్చుకోవడానికి సరుకులు లభించక, లభించినా కొనే ఆర్థిక స్తోమతలేక ఆకలితో ఎందరో ప్రాణాలు వదలడంతో ఆనాడు బ్రిటిష్ ప్రభుత్వం అధికారికంగా ఒక కమిటీని ఏర్పాటుచేశారు. ఆ కమిటీ అధ్యయనం అనంతరం ఇచ్చిన నివేదికను అంతగా పట్టించుకోలేదు. 1943లో వచ్చిన భయంకర కరవు దేశాన్ని అతలాకుతలం చేసింది.ఆ క్షామంలో భారతదేశంలో అంతకు ముందు ఎన్నడూలేని విధంగా లక్షలాది మంది అసువులు బాసారు. ఒక్క బెంగాల్‌లోనే ముప్పైలక్షల మందికిపైగా ఆకలి చావులకు గురయ్యారు. దీంతో ఆందోళన చెందిన ఆనాటి బ్రిటిష్ పాలకులు గతంలో కమిటీ చేసిన ప్రతిపాదనలు బయటకు తీసి అప్పటినుంచి ఒక నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం వాటిని అమలు చేశారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా వాటిని కొనసాగించారు. ధరలను నియంత్రించేందుకు, దళారుల వ్యవస్థకు అడ్డుకట్ట వేసేందుకు, అలాగే రైతులకు గిట్టుబాటు ధర ఇప్పించేందుకు భారత ఆహార సంస్థను ఏర్పాటు చేశారు. ఇదంతా ఒక చరిత్ర. అయినా ధరలను నియంత్రించలేకపోతున్నారు. చట్టాల్లో కొన్ని లొసుగులు ఉండవచ్చు. వాటికి మించి రాజకీయ జోక్యం, అవినీతి, అధికారుల అసమర్థత వ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నది. మొత్తం మీద అన్ని రకాల నిత్యావసర వస్తువులు,కూరగాయలతోపాటు ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి.లాభాల కోసమే దళారులు, వ్యాపారులుఇందుకు పాల్పడుతున్నారనేది వాస్తవం.అలా వ్యవహరిస్తేవారిని పెద్దగా తప్పుపట్టలేం. కానీ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పి ఇప్పుడు ప్రజల ఓట్లతో పదవులకెక్కి ప్రజలు కట్టే పన్నులతో సర్వసౌఖ్యాలు అనుభవిస్తూ ప్రజానాయకులమని చెప్పుకుంటున్న నేతలే ఆత్మపరిశీలన చేసుకుంటే వారికే అర్థమవుతుంది.అలాగే ప్రజల సొమ్మును నెలనెలా జీతభత్యాల రూపంలో తీసుకుంటున్న అధికారగణం కూడా ఆత్మవిమర్శ చేసుకోవాలి. ధరలను నియంత్రించేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నం చేయాలి.

జీవించడం వల్ల గొప్పగా ఏదీ గణనలోకి రాదు. కాని మన అల్పకాలపు జీవితంలో మనం ఏం చేశాం అన్నదే గణనలోకి వస్తుంది.



నెహ్రూ

కష్టతరమైన పనిని చేసే వ్యక్తి, అప్పగించబడిన పనిని చాలా బాగా చేసే వ్యక్తి ఎన్నటికీ తన ఆత్మ గౌరవాన్ని కోల్పోడు.



జార్జి బెర్నార్డ్ షా

## ప్రజావాక్కు



### తప్పులెన్నువారు..

ఎనభైఎనిమిది మంది సభ్యులతో శాసనసభలో బిఆర్‌ఎస్‌కి బంపర్ మెజారిటీ ఉన్నా కూడా కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలకి చెందిన వారిని కెసిఆర్ తనపార్టీలో చేర్చుకున్నారు. తెలుగుదేశం పార్టీని కనుమరుగు చేశారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన సభ్యులలోంచి సగానికి సగం మందిని లాగేసుకుని ఆ పార్టీకి ప్రతిపక్ష హోదా లేకుండా చేశారు.ఇవన్నీ మరిచిపోయిఇప్పుడు ఫిరాయింపులగురించి మాట్లాడుతున్నారు. ఆ అర్హత వారికెక్కడిది?

-మిథునం, హైదరాబాద్

### జమిలి ఎన్నికలు సాధ్యమేనా?

ఒక దేశం ఒకే ఎన్నిక నినాదాన్ని బలంగా వినిపిస్తున్న మోడీ ప్రభుత్వం దానిని అమలు చేసేందుకు సిద్ధమైంది. ప్రధాని మోడీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఒకే దేశం ఒకే ఎన్నిక ప్రతిపాదనను కేంద్ర కేబినెట్ ఆమోదించింది. దేశవ్యాప్తంగా ఏక కాలంలో ఎన్నికల నిర్వహణపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీ ఇచ్చిన సిఫార్సులను ఆమోదించింది. ప్రస్తుతం లోక్‌సభకు ఐదేళ్ల కాల వ్యవధిలో ఎన్నికలు జరుగుతున్నాయి. కానీ వివిధరాష్ట్రాల్లో అర్థాంతరంగా శాసనసభల రద్దు, ఇతరేతర కారణాల వల్ల పదేపదే ఎన్నికలు జరపాల్సి వస్తున్నది.ఏకకాల ఎన్నికల విషయంలో దేశంలోఏకాభిప్రాయం లేదు.దీన్ని సమర్థించేవారు ఉన్నట్టుగానే వ్యతిరేకించేవారు కూడా బహుళ సంఖ్యలో ఉన్నారు.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### పొరుగుసేవల సిబ్బందికి న్యాయం చేయాలి

ప్రభుత్వయంత్రాంగంలో కీలకంగా వ్యవహరిస్తున్న పొరుగు సేవల సిబ్బందికి ఏళ్లతరబడి వేతనాల విషయంలో అన్యాయం జరుగుతుంది. అతి తక్కువ జీతాలతో ఎన్నో ఏళ్లుగా విధులు నిర్వహిస్తున్న ఈ సిబ్బందిపై ప్రభుత్వం దయ చూపాలని కోరుతున్నారు. కనీస వేతన ఫార్ములాని అమలుపరిచి సిబ్బందికి న్యాయం చేయవలసిన అవసరం ఉంది. ప్రస్తుత కాలంలో ఒక సాధారణ కుటుంబం బతకడానికి కావలసిన కనీస అవసరాలను, ఆర్థిక సూచీని ఆధారం చేసుకొని వేతనాలను కనీసం 28వేల నుంచి 35వేల వరకు పెంచవలసిన అవసరం ఉంది. ఎపిలో దాదాపు అన్నిశాఖల్లో రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా విధులు నిర్వహిస్తున్నారు.

-బి. సురేష్, శ్రీకాకుళంజిల్లా

### మండుతున్న ధరలు

రాష్ట్రంలో నిత్యావసర ధరలు పెరిగాయి. ఉల్లిగడ్డ అల్లం వెల్లులి,వంట నూనెలధరలు భగ్గుమంటున్నాయి. ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టాలి. పండుగల ఆగమన నేపథ్యంలో ఇలా నిత్య అవసరాల ధరలు పెంచడం దారుణం. పేదలు మధ్యతరగతి ప్రజలపై ఇది ఎంతో భారం పడుతుంది. రేషన్ షాపుల్లో కిరాణా సరుకులు సబ్సిడీ మీద అందించడం ద్వారా పెరిగిన ధరలను పేదలు తట్టుకోగలరు. అయితే అందరికీ ఈ అవకాశం లేనందున వెంటనే పెరిగిన ధరలను నియంత్రించాలి. ప్రతి పక్షాలు వీటిపై పోరాడాలి. ప్రజలకు ఉపయోగం లేని విషయాలపై అనవసర చర్చలు రాద్ధాంతం చేయడం వల్ల ప్రజలకు ఉపయోగం ఉండదు అని ప్రతిపక్షాలు గ్రహించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### అనుకున్నదొకటి...

అధికారంలో ఉన్న పార్టీ వారు ప్రజల కోసం ఏవో పనులు చేస్తుంటారు. సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుంటారు. వీటిని ఎన్నికల సమయంలో ప్రచారం కోసం ఉపయోగించుకుంటారు. గెలుపుమాదే అధికారం మాదే అని సంబరపడుతుంటారు. వాటిపై ఎన్నో ఆశలు పెట్టుకుంటుంటారు. అయితే ఒక్కొక్కసారి వారిఆశలు అడియాశలు అవుతుంటాయి. ఒకరు గెలుస్తారనుకుంటే మరొకరు గెలుస్తుంటారు. అధికార మార్పిడి జరిగి పదవులను కోల్పోతుంటారు.తెలంగాణ, ఎపిలో అదే జరిగింది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

### ధర్మకర్తల మండలిని ప్రక్షాళన చేయాలి

ప్రపంచ ప్రసిద్ధ హిందూ ధార్మిక క్షేత్రం తిరుమల శ్రీవారికి సంబంధించిన విధాన నిర్ణయాల్లో రాజకీయ జోక్యాన్ని నిరోధించాలి.ఇటీవలకాలంలో తిరుమల దేవస్థానంలో జరుగుతున్న వివిధ పరిణామాలు కోట్లాది మంది భక్తులకు తీవ్ర మనోవేదనకు గురి చేస్తున్నాయి. తాజాగా స్వామి వారికి సమర్పణ చేసే నైవేద్యాలలో అలాగే భక్తులకు ప్రసాదంగా ఇచ్చే లడ్డు తయారీలో జంతు అవశేషాలతో కూడిన కల్తీ నెయ్యి వాడుతున్నారన్నవిషయం ఇప్పుడు తీవ్రచర్చనీయాంశమైంది. ప్రస్తుతం అంచనాల ప్రకారం స్వామివారి వార్షికాదాయం ఏడువందల యాభై కోట్ల రూపాయల పైమాటే. శ్రీవారికి భక్తుల ద్వారా లభించే ఆదాయాన్ని కేవలం తిరుపతి క్షేత్ర అభివృద్ధికి, సౌకర్యాల కల్పనకు మాత్రమే వినియోగించేలా చట్టం చేయాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# కులగణనతోనే బిసిల భవిష్యత్తు!

**బిసిల రిజర్వేషన్లు పెరిగితే స్థానిక సంస్థలఎన్నికల్లో గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, మండల పరిషత్ ఛైర్మన్, జెడ్పి టిసి, జిల్లా పరిషత్ ఛైర్మన్, పట్టణ కౌన్సిలర్, మున్సిపల్ ఛైర్మన్, నగర కార్పొరేటర్, నగర మేయర్ లాంటి ఉన్నత పదవుల్లో బిసిల రిజర్వేషన్లు ఎంతగానో ఉపకరిస్తాయి. ఇలా బిసిల రాజకీయ ప్రాధాన్యం, ప్రాతినిధ్యం కూడా పెరుగుతుంది. కాబట్టి బిసి నాయకులు ఏపార్టీలో ఉన్నా కూడా రాజకీయ విభేదాలు పక్కన పెట్టి ఐక్యతగా ఉండి ముందుకు నడిచినప్పుడే రాజ్యాధికారం చేపట్టగలుగుతారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పినట్టు బోధించు, సమీకరించు, పోరాడు అనేటువంటి మాటలను బిసిలు ఆదర్శంగా తీసుకొని ఒక ఉద్యమాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. అలా చేసినప్పుడే బిసిల లక్ష్యాలు, సామూహిక డిమాండ్లు నెరవేరుతాయి. అప్పుడే బిసిలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడం సాధ్యమవుతుంది. అలా అయితేనే బిసిలకు భవిష్యత్తు ఉంటుంది.**



మోటె చిరంజీవి

విద్యా, సామాజిక, ఆర్థిక రాజకీయ రంగాల్లో బిసిలు ముందు నుండి అనేక వివక్షతకు గురవుతున్నారు. వీరి ఎదుగుదలకు కులగణన ఒక గొప్ప అవకాశం. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా అధికారంలోకి రాగానే 100 రోజుల్లో 23 నుంచి 42 శాతానికి ఓబిసి రిజర్వేషన్లను పెంచుతామని హామీ ఇచ్చారు. దాన్ని పరిగణనలోకి తీసుకొని తెలంగాణలో కులగణన చేయాలని మంత్రివర్గం ఆమోదం కూడా తెలిపింది. 2018లో బిసి కులగణనను చేస్తామని కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో ప్రకటించింది. ఎన్నో ఏళ్లుగా ఎదురు చూస్తున్నటు వంటి కులగణనను ప్రభుత్వము మార్చి 15వ తేదీన జీవో నెంబర్ 26ను 2024 ద్వారా మొత్తం తెలంగాణ ప్రజల జీవన స్థితిగతులు, వృత్తి, విద్యా,ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, కుటుంబ పరిస్థితులు, ఆర్థిక స్థితిగతులు ఇలా మొదలైనటువంటి వివరాలను సేకరించాలని అటువంటి ఉద్దేశంతో ఈ కులగణన చేయాలని నిశ్చయించుకున్నారు. 1931 తర్వాత కులగణన జరగకపోవడం వల్ల చాలా కులాలకు సంక్షేమ ఫలాలు అందక అభివృద్ధిలో కూడా వెనుకబడిపోయారు. ఈ సంపూర్ణ కులగణన ద్వారా వారి స్థితిగతులు ఎలా ఉన్నాయో తెలవడంతోపాటు, వారికి ఏం చేయాలో అనేటువంటి విషయం కూడా తెలుస్తుందని ప్రభుత్వం యోచిస్తుంది. సంపూర్ణ కుటుంబ సర్వే వల్ల జనాభా ప్రాతిపదికన బడ్జెట్, నిధులు, రిజర్వేషన్లకు ఆధారమైంది. 2016లో కర్ణాటకలో ఇలాంటి సంపూర్ణ సర్వే నిర్వహించడం జరిగింది. నిజానికి కులగణన డిమాండ్ 1950 నుండి ఉన్నది. బ్రిటిష్ పాలనలో 1881 నుంచి 1931 వరకు ప్రతి పదేండ్లకు ఒకసారి జరిగే జనాభా గణనలో కులాల వారీగా జనాభా లెక్కలు సేకరించారు. నిజాం రాష్ట్రంలో కూడా సెన్సస్‌తో పాటు కులగణన జరిగింది. కానీ 1951 సెన్సస్‌లో అప్పటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ ఓబిసిల కులగణనను సమ్మతించకపోవడం వల్ల అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ డిమాండ్ కొనసాగుతూ ఉంది. ఈ మధ్య జాతీయ ప్రాధాన్యత అంశంగా మారింది. లెక్కల ప్రకారం విద్య, ఉద్యోగ రంగాల్లో ఎస్టీలకు 1947 నుంచి, ఎస్సీలకు 1950 నుండి రిజర్వేషన్లు కల్పిస్తున్నారు. ఓబిసిలకు సంబంధించి సుప్రీంకోర్టు తీర్పు బాలాజీ వర్సెస్ స్టేట్ ఆఫ్ మైసూర్ తీర్పు 1962 ప్రకారం రిజర్వేషన్లు 50శాతం మించకుండా మండల కమిషన్ నివేదిక ప్రకారం ఉద్యోగాలలో 27శాతం 1993 నుంచి, కేంద్ర ప్రభుత్వ విద్యాసంస్థల్లో 93వ రాజ్యాంగ సవరణ ద్వారా 2006 నుంచి కల్పిస్తున్నారు. బిసిలను రాజకీయ పార్టీలు ఎప్పటికీ కార్యకర్తల్లాగానే చూస్తున్నాయి. వారికి ఉన్నత పదవులను కట్టబెట్టడం లేదు. అందుకే బిసి నాయకులు ఉన్నతమైన రాజకీయ పదవులలో కనిపించడంలేదు. అందు కోసం బిసిలంతా ఐక్యంగా పోరాడవలసిన సమయం ఆసన్నమైంది. స్థానిక సంస్థల ఎన్నికలతో ఈ కులగణనకు ప్రత్యక్ష సంబంధం ఉంది. దీని ద్వారా రాజకీయ ముఖ చిత్రమే మారిపోయే అవకాశం ఉంది. పార్లమెంటు,అసెంబ్లీ,



స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ,ఎస్టీలకు రిజర్వేషన్లు ఉన్నాయి. వాటిని ఎవరూ కూడా మార్చలేరు. కానీ బిసిలకు స్థానిక సంస్థల్లోనే తప్ప, పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికల్లో రిజర్వేషన్లు లేవు. స్థానిక సంస్థల ఎన్నికల ముందు రిజర్వేషన్లను ప్రభుత్వాలు మార్చడం, చాలామంది కోర్టుకువెళ్లడం, రిజర్వేషన్లు ఇవ్వడానికి ఆధారమైనటువంటి కుల జనాభా లెక్కలు అడగడం గత ఎన్నో ఏళ్లుగా జరుగుతున్నటువంటి విషయం. గతంలో 1986లో ఎన్టీ రామారావు ప్రభుత్వ హయాంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బిసిలకు రిజర్వేషన్లు ప్రారంభమయ్యాయని చెప్పవచ్చు. అప్పుడు 20 శాతంగా ఉండేది. తర్వాత కోట్ల విజయభాస్కర్ రెడ్డి హయాంలో 34శాతానికి పెరగగా, 2019లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా కేసిఆర్ ప్రభుత్వం దాన్ని 22 శాతానికి తగ్గించింది. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితుల్లో బిసి కులాల జనాభా వివరాలు సేకరిస్తే ఆ తర్వాత చట్టసభల్లో కూడా తమ సీట్ల సంఖ్య పెరగాలని, రిజర్వేషన్ కల్పించాలనే డిమాండ్ వస్తుందనేటువంటి నేపథ్యంలో పాలకవర్గాలకు చెందినటువంటి అగ్రనేతలు కొంత అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వాలు బిసి కులాల జనాభా వివరాలను శాస్త్రీయంగా సేకరించాలి. ఈ చేపట్టబోయే సర్వే కేంద్ర ప్రభుత్వంతో పాటు, కేంద్ర ఎన్నికల సంఘం కూడా వీటిని గుర్తించేలా ఉండాలి. ఈ కులాల జనాభా వివరాలను సేకరించే ముందు వారికి ఒక అవగాహన అనేటువంటిది అవసరం. దేశ జనాభాలో 56శాతంగా ఉన్నటువంటి బిసిలకు రాజకీయ రిజర్వేషన్లు లేకపోవడంవల్ల ఇటు అసెంబ్లీలోను, అటు పార్లమెంట్‌లోను ఎక్కువ సంఖ్యలో బిసిలు నష్టపోతున్నారు. బిసి నాయకులు ఉన్నత పదవుల్లో కనిపించడం లేదు. పార్లమెంట్‌లో 15 శాతం కూడా బిసిల బలంలేదు. దేశంలో 16రాష్ట్రాల నుంచి ఒక్కబిసి ఎంపీ కూడా లేరు. రిజర్వేషన్‌లు లేకపోవడంవల్ల ఆర్థికంగా ఉన్నటువంటి వారు మాత్రమే అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేస్తున్నారు. తరతరాలుగా బిసిలకు అన్యాయం జరుగుతుంది. వారిని ఇప్పటికే ఎన్నో పార్టీలు మోసం చేశాయి. దేశంలో అధిక సంఖ్యలో ఉన్నటువంటి బిసిలకు 23 శాతం రిజర్వేషన్లు కూడా లేవు. బిసి బిల్లు కోసం ఉద్యమిస్తున్నటువంటి వారిని ఎన్డీఏ ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదు. కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణనలోనైనా బిసి జనగణన చేపట్టాలి. తెలంగాణలో వేగంగా కులగణన కార్యక్రమాన్ని చేపట్టాలి.ఇటీవల కాలంలో బీహార్‌లో ఐదు వారాల్లోనే కులగణన చేశారనే విషయాన్ని ప్రభుత్వం గుర్తుంచుకోవాలి. బిసిల రిజర్వేషన్లు పెరిగితే స్థానిక సంస్థలఎన్నికల్లో గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, మండల పరిషత్ ఛైర్మన్, జెడ్పి టిసి, జిల్లా పరిషత్ ఛైర్మన్, పట్టణ కౌన్సిలర్, మున్సిపల్ ఛైర్మన్, నగర కార్పొరేటర్, నగర మేయర్ లాంటి ఉన్నత పదవుల్లో బిసిల రిజర్వేషన్లు ఎంతగానో ఉపకరిస్తాయి. ఇలా బిసిల రాజకీయ ప్రాధాన్యం, ప్రాతినిధ్యం కూడా పెరుగు తుంది. కాబట్టి బిసి నాయకులు ఏపార్టీలో ఉన్నా కూడా రాజకీయ విభేదాలు పక్కన పెట్టి ఐక్యతగా ఉండి ముందుకు నడిచినప్పుడే రాజ్యాధికారం చేపట్టగలుగుతారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ చెప్పినట్టు బోధించు, సమీకరించు, పోరాడు అనేటువంటి మాటలను బిసిలు ఆదర్శంగా తీసు కొని ఒక ఉద్యమాన్ని నిర్మించుకోవాల్సిన అవసరం ఉంది. అలా చేసినప్పుడే బిసిల లక్ష్యాలు, సామూహిక డిమాండ్లు నెరవేరుతాయి. అప్పుడే బిసిలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా ఎదగడం సాధ్యమవుతుంది. అలా అయితేనే బిసిలకు భవిష్యత్తు ఉంటుంది. ●

# మత్తు విపత్తులో ప్రపంచం యావత్తు

సి. రవీందర్

మాదకద్రవ్యాల విపత్తు అనేది ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు ఒక ప్రధాన సవాలుగా మారింది. మాదకద్రవ్యాల దుర్వినియోగం, మాదకద్రవ్యాల వ్యాపారం కారణంగా సామాజిక,ఆర్థిక, ఆరోగ్యపరమైన ప్రభావాలు తీవ్రంగా ఉంటాయి. 2023లో ప్రపంచంలోని అన్ని ప్రాంతాల్లో మాదకద్రవ్యాల వినియోగం తీవ్రంగా పెరిగింది. యుఎన్ఒడిసి (యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఆన్ డ్రగ్స్ అండ్ క్రైమ్) నివేదిక ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 275 మిలియన్ మందికిపైగా ప్రజలు మాదకద్రవ్యాలను ఉపయోగిస్తున్నారు. ఈ సంఖ్య సంవత్సరానికి 20శాతం చొప్పున పెరుగుతుందని అంచనా వేస్తున్నారు. అమెరికా, యూరోప్, ఆసియా వంటి అన్ని ఖండాల్లో మాదకద్రవ్యాల దుర్వినియోగం తీవ్రత ఎక్కువగా కనిపిస్తోంది. ముఖ్యంగా ఆఫ్రికా, దక్షిణ అమెరికాలో మాదకద్రవ్యాల దుర్వినియోగం గణనీయంగా పెరుగుతోంది. ఆపియాయిడ్స్,కేనాబిస్, కొకైన్, సింథటిక్ డ్రగ్స్ వంటి మత్తుపదార్థాల వినియోగం అత్యంత ప్రమాదకరంగా ఉంది. ఇవి శారీరక,మానసిక ఆరోగ్యంపై తీవ్రమైన ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. ఆపియాయిడ్స్ కారణంగా 2023లో 550,000పైగా మరణాలు నమోదయ్యాయి. ఈ సంఖ్యలో అమెరికా, యూరోప్ దేశాల వాటా గణనీయంగా ఉంది. మాదకద్రవ్యాల వినియోగం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటుంది. కడుపు సంబంధిత రుగ్మతలు, గుండెపోటు వంటి అనేక వ్యాధులు సృష్టిస్తుంది. భారతదేశం కూడా మాదకద్రవ్యాల విపత్తుకు బాధపడుతోంది. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మాదకద్రవ్యాల వినియోగం గణనీయంగా పెరిగింది. తెలంగాణలో హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖపట్నం



వంటి నగరాల్లో మాదకద్రవ్య సంబంధిత కేసులు అధికంగా నమోదవుతున్నాయి. 2023 గణాంకాల ప్రకారం తెలంగాణలో 3,200పైగా, ఆంధ్రప్రదేశ్‌లో 2,800పైగా మాదకద్రవ్య సంబంధిత కేసులు నమోదు అయ్యాయి. భారత ప్రభుత్వం ఎన్‌డిపిఎస్ చట్టంకింద కఠిన చర్యలు తీసుకుంటున్నప్పటికీ, మాదకద్రవ్యాల వ్యాపారం కొనసాగుతూనే ఉంది. మాదకద్రవ్యాల విపత్తు అరికట్టడంలో అమెరికా, యూరోప్, ఆఫ్రికా దేశాలు కఠినచర్యలు తీసుకుంటున్నాయి. డిఇఎ (డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అడ్మినిస్ట్రేషన్), యూరోపియన్ డ్రగ్ అండ్ డ్రగ్ అడిక్షన్ సెంటర్ వంటిసంస్థలు ఈ వ్యాపారాన్ని అరికట్టడంలో కీలకపాత్ర పోషిస్తున్నాయి. అమెరికాలో 11వేలపైగా మాదకద్రవ్యాల వ్యాపారులను 2023లోఅరెస్టు చేశారు. యూరోప్‌లో 320మిలియన్ యూరోలతో నిర్వహించిన ఆపరేషన్‌లో 600టన్నుల కేనాబిస్, 24 టన్నుల కొకైన్ స్వాధీనం చేసుకున్నారు. మత్తు విపత్తు అరికట్టడంలో సామాజిక కృషి ప్రతివ్యక్తి, ప్రతి కుటుంబం, సమాజం దీన్ని అరికట్టడంలో కీలకపాత్ర పోషించాలి.అవగాహన కార్యక్రమాలు, పునరావాస కేంద్రాలు, విద్యాకార్యక్రమాల ద్వారా మత్తు వినియోగం తగ్గించవచ్చు.విద్యార్థులకు వీటి దుర్వినియోగంపై అవగాహన కల్పించడం ముఖ్యమైనదేకాదు, అనివార్యమైనది కూడా. మత్తు విపత్తు ప్రపంచ యావత్తుకు తీవ్ర సవాలుగా మారింది. 2023గణాంకాలు చూసినప్పుడు మాదకద్రవ్యాల దుర్వినియోగంపై ప్రపంచ దృష్టిసారించడం, కఠిన చర్యలు తీసుకోవడం అత్యవసరం.ఈ విపత్తును అరికట్టడంలో కేవలం ప్రభుత్వాలు మాత్రమేకాకుండా ప్రతిఒక్కరు కూడా తమవంతు కృషి చేయాల్సిన అవసరం ఉంది. సమాజం మరింత ఆరోగ్యంగా, సురక్షితంగా మారాలంటే మాదకద్రవ్యాల వినియోగ నియంత్రణపై అందరూ ఒక తాటిపై రావాల్సిన అవసరం ఉంది. ●

# చైనా గుప్పిట్లోకి ఆఫ్రికా ఖండం

బి.లలితానంద ప్రసాద్

ప్రపంచీకరణతో ప్రపంచం ఒక కుగ్రామం అయిందంటారు. కొన్ని సందర్భాల్లో ఇది నిజమే అనిపిస్తుంది. గ్రామాల్లో సహజంగానే సంపన్న, మధ్య, అల్పాదాయ అట్టడుగు వర్గాలుంటాయి. అన్ని చోట్ల ఉన్నట్లే. అదే రీతిలో వారి దైనందిన జీవితంలో ఒడిదుడుకులు, దీనావస్థలు ఉంటాయి. ఈ నెల మొదటి వారంలో చైనాలోని బీజింగ్లో ఆ దేశం, ఆఫ్రికా ఖండం దేశాల ప్రతినిధుల సమావేశం జరిగింది. ఇందులో చైనాతోపాటు ఆఫ్రికా ఖండంలోని పలు దేశాల నేతలు, దౌత్యవేత్తలు, అధికారులు పాల్గొన్నారు. ఆఫ్రికాలోని 54 దేశాల్లో 53 దేశాలు తిరిగి సమావేశానికి హాజరైనవి. ఇందులో ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి కూడా ముఖ్య అతిథిగా పాల్గొనటంతో దీనికి ఒక స్థాయి, గుర్తింపు వచ్చింది. ఇతర సంపన్న దేశాలకు ఆదర్శంగా నిలిచింది. అనుసరణీయంగా మిగిలింది. దీని పరస్పరం విస్తృత, శాశ్విత ప్రయోజనాల దృష్ట్యా దీన్ని చైనా అధ్యక్షుడు 'భవిష్యత్తు భాగస్వామ్యంగా అభివర్ణించడం గమనార్హం. ఇదే సందర్భంగా ఆయన 'ఆధునికత అనేది ప్రపంచంలో అన్ని దేశాల హక్కుఅంటూ, పనిలో పనిగా పశ్చిమ దేశాల ధోరణి వర్ధమాన, బలహీన దేశాలను తీవ్ర బాధలకు గురి చేసింది అని స్పష్టం చేశారు. ఇవి జరిగిన మూడు రోజులలో దాదాపు రెండు డజన్ల దేశాల నేతలు ద్వైపాక్షిక సమావేశాలు కూడా జరిపారు. వీటిలో కటిక పేదరికంలో ఉన్న చాడ్ నుండి ఆ ఖండం ఆర్థికశక్తిగా పేరొందిన నైజీరియా వరకు ఉన్నాయి. ఈ సమావేశాలు దాదాపు 280 కోట్ల ప్రపంచ ప్రజలకు ప్రాతినిధ్యం వహించాయి. అదే దామాషాలో వీటి నిర్ణయాలు అమలు అక్కడ పౌర సమాజంపై తప్పక ప్రభావం చూపుతాయి అనడంలో సందేహం లేదు. ఆఫ్రికా ఖండం అనగానే ప్రపంచానికి అంతటికీ సుపరిచితం అయింది. అది శతాబ్దాల తరబడి ఎంతగా వలస రాజకీయాలు, దోపిడీకి గురైంది అనేది. అలాగే అక్కడ ఎంతగా సహజ వనరులున్నప్పటికీ అక్కడి ప్రజలు అనేక విధాల అర్థాన్నంగా, దయనీయంగా, కడగండ్ల పాలవుతూ బతుకులు ఈడ్చుకువస్తుంది.ఎంతగా పలురూపాల్లో వివక్షతలను ఎదుర్కొంటున్నదో మన కళ్ల ముందు కదలాడుతుంది. నిత్యం సహాయం పేరుతో ఎంతగా దగాలకు, మోసాలకు కుట్రలకు వివిధ దేశాలు ఆయా కాలాలలో వారిని అణచివేసింది, వేస్తున్నది. సునిశిత మేధకు మానవత్వాన్ని కారుణ్యాన్ని జోడించి అర్థం చేసుకునే స్పందించే హృదయం ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసు. అలాంటి చీకటి ఖండంగా పరిగణించే అక్కడి దేశాలకు చైనా స్నేహహస్తం ఇవ్వడం ఓ వెలుగు రేఖలా కనిపించడం సహజం. అందువల్లనే అంత సమిష్టిగా ఎన్నో ఆశలతో ఈ సమావేశాలకు హాజరయ్యారు. వారి ఆశలు అడియాశలు చేయకుండా చైనా కూడా ఉదారంగా గతంలో మూడు సంవత్సరాల క్రితం కన్నా ఇప్పుడు మూడు రెట్లు 51బిలియన్ డాలర్ల సహాయం ప్రకటించింది. ఈ ఉమ్మడి సమావేశాలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయి. ఇవి ఎనిమిదో సమావేశాలు, ఈ సహా



యం ద్వారా ఆయా దేశాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, వ్యవసాయ వృద్ధికి, భద్రత రక్షణకు ఉపయోగిస్తారు. బడుగు దేశాలకు ఇవన్నీ ఉన్న ఒడిదుడుకులను అధిగమించి దారిన పడటానికి, భవిష్యత్తు మెరుగుదలకు తప్పనిసరిగా ఉపకరిస్తాయి. వీటితోపాటు కావాల్సిన సాంకేతిక సహకారం అనుసంధానం ఎలాగూఉంటుంది. లేకుంటే అంతా నిరర్థకం అవుతాయి. చైనా ఇదంతా తాను ఏదో సర్వత్ర పటిష్టంగా, సమర్థవంతంగా ఉండి చేయడం కాదు. వారి సమస్యలు వారికి లేకపోలేదు. అందులో అక్కడ అతిముఖ్యమైన ఆర్థిక మాంద్యం ఉంది.నిర్మాణరంగం సంక్షోభంలోఉంది. తయారీ రంగం సామర్థ్యం వినియోగం తక్కువగా ఉంది. అందుకు అమెరికా ఆకాంక్షలు, ఐరోపా షరతులతో వాణిజ్యం కుదింపు లాంటివి అనేకం. వారి ఎగుమతులను కృంగతీశాయి. ఎంతకు ముగియని ఉక్రెయిన్, గాజా యుద్ధాల కారణంగా అంతటా నెలకొన్నకోల్పోయిన మార్కెట్లు, సరఫరాగొలుసుల ఇక్కట్ల ప్రతిబంధకాలున్నాయి. పైగా ఆఫ్రికా ఖండంతోవారి ఎగుమతులు 16శాతం కాగా అక్కడి నుండి దిగుమతులు 25శాతం. ఆఫ్రికా ఖండానికి వారు పంపే దానికన్నా దిగుమతులు చేసుకునేది ఎక్కువ అని దీన్ని బట్టి తెలుస్తుంది. ఈ పరస్పర విదేశీ వాణిజ్యం ఆఫ్రికాకు ఉపయోగకారిఅనేది దీని వలన స్పష్టం. సమావేశాల సందర్భం, వీటిలో జరిగిన ఒప్పందాలద్వారా ఆఫ్రికాలో తన కార్యకలాపాలను సమర్థించుకునేందుకు ఒక చక్కటి అవకాశం చైనాకు లభించింది. ఆఫ్రికాకి ఈ ఒప్పందం ద్వారా అందించే ఆర్థిక సహకారం విమర్శలకు అతీతం ఏమీ కాదు. అవి ఇతర అంతర్జాతీయ ఆర్థిక సంస్థల విధించే పర్యావరణ, ద్రవ్య, పౌరహక్కుల లాంటి వాటికిసంబంధించిన షరతులు ఒత్తిడిలుండవు.పైగా వాటి కారణంగా పెరిగే అవినీతి, కాలుష్యం, కార్మిక చట్టాల అతిక్రమణలకు అవకాశాలు ఎక్కువ అని విమర్శకులు సమర్థించుకుంటారు. వాస్తవానికి ఆయా అంతర్జాతీయ ఆర్థిక సంస్థలు ప్రపంచవ్యాప్తంగా చేసిన నిర్వాహకాలతో ఆయా దేశాలు, అక్కడి ప్రజలు ఏమైంది ప్రపంచానికంతా తెలుసు. పైగా దీనిలో పలు అతి పెద్ద ప్రాజెక్టులకు సంబంధించిన ఒప్పందాలున్నాయి. మచ్చుకి కెన్యా అధ్యక్షుడు ప్రకారం వారి పశ్చిమ ఉగాండా సరిహద్దుల్లోని రిఫ్ట్ వ్యాలీ నుండి మలబా టౌన్ రైల్వే ప్రాజెక్టు ఒకటి. అలాగే అక్కడ రోడ్లు, డ్యాములు, ఇండస్ట్రియల్ పార్కులు,ఫార్మా కంపెనీలు వస్తాయని ఆశిస్తున్నారు. అయితే చైనా గతంలో లాగా కాకుండా ఇప్పుడు పెద్దపెద్ద రైల్వే ప్రాజెక్టులు, ఎక్కువ సదుపాయాల కన్నా తక్కువ ఖర్చుతోఅయ్యే వాటికి ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలియవస్తుంది. యువతకు డిజిటల్ స్కిల్ శిక్షణ లాంటివి. చైనా అధ్యక్షుడు ప్రకారం 60వేల మందికి ఇందులో శిక్షణ ఇవ్వాలని సంకల్పించారు. మొత్తం మీద ఒక మిలియన్ మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామన్నారు. లాభం లేనిది వ్యాపారం వరదన పోదుఅంటారు. వ్యవహారప్రపంచమంతా వ్యాపార ప్రపంచమైన ప్రస్తుత తరుణంలో ఇది కటికనిజం. ఎంత ఆఫ్రికా ఖండానికి సహాయంచేసిన వారి స్వప్రయోజనాలుండవు అనుకోనవసరం లేదు. అవి అనేక విధాల తప్పనిసరిగా ఉంటాయి. అవి అక్కడి వారిపైన పేర్కొన్న అవసరాలను తీర్చడంతోపాటు దీర్ఘకాల ప్రాతిపదికపై అక్కడ గల అపారం సహజ వనరులను వినియోగించుకోవచ్చు. అక్కడి ప్రజలు అవసరాలు వారిమార్కెట్కు, ఆశాదీపాలు కాగలవు. అమెరికా తనని ఏకాకిని చేయాలనుకునే ప్రయత్నంలో తన అంతర్జాతీయ ప్రతిష్టనుఏకంగా ఓ ఖండంతో పటిష్టం చేసుకుంటుంది. ఇప్పటికే ఆ ఖండం 2022 చివరి నాటికి 80 మిలియన్ల డాలర్లరుణం ఆదేశం నుండి పొందిఉంది.ఇప్పుడు లభించేది దీనికి అదనం అవుతుంది. వీటి పరిణామాలు ఎలా ఉండబోయేది రాబోవు కాలం తెలుపుతుంది. ●

# పోలీస్‌స్టేషన్‌లో తప్పుడు నివేదికలు తయారీ



## ఆర్జీకర్ కేసులో కోర్టుకు సిబిఐ నివేదిక

**కోల్‌కత్తా, సెప్టెంబరు 26:** ఆర్జీకర్ ఆసుపత్రి ట్రైనీ డాక్టర్ హత్యాచారం కేసులో పోలీస్ స్టేషన్‌లోనే బోగస్ రికార్డులు సృష్టించారని సిబిఐ కోర్టుకు నివేదిక ఇచ్చింది. ఇందుకు సంబంధించి పోలీస్ స్టేషన్‌కు ఉన్న సిసిటివిలు కూడా ప్రశ్నార్థకం అయ్యాయని నివేదికలో పొందుపరిచింది. తాలా పోలీస్టు స్టేషన్‌లోనే రికార్డులు అవాస్తవాలతో నివేదికలు రూపొందించినట్లు సిబిఐ తన నివేదికలో అనుమానాలు వ్యక్తంచేసింది. ఈ వివరాలన్నింటినీ కూడా ఫోరెన్సిన్ ల్యాబ్‌లకు పంపించామని కోల్‌కత్తా పోలీసులు ఇప్పటికీ స్పందించలేదని అన్నారు. తాలా ఎస్‌హెచ్‌ఒ అభిజిత్‌మోండల్‌ను ప్రశ్నించామని, సాక్ష్యాలను తారుమారుచేసారన్న అభియోగాలపైనే అరెస్టుచేసారు. ఆసుపత్రి మాజీ చీఫ్ సందీప్‌ఘోష్‌ను ఆసుపత్రిలో ఆర్థికపరమైన అవకతవకలకు పాల్పడినందుకుగాను అరెస్టుచేసినట్లు వెల్లడించింది. వీరిద్దరూ కూడా ఇపుడు సిబిఐ కస్టడీలోనే ఉన్నారు.

ప్రధాన నిందితుడు సంజయ్ రాయ్ పోలీసులకు సివిక్ వలంటీర్‌గాపనిచేస్తు న్నాడు. ట్రైనీడాక్టర్ ఉన్న గదిలోకి వెళ్లడాన్ని సిసిటివి ఫుటేజిలో కనిపించిందని సిబిఐ వెల్లడించింది. సంఘటనకు కొన్ని గంటలముందే ఆతడు వెళ్లాడని అందువల్లనే ఆతడిని కూడా అరెస్టుచేసినట్లు వెల్లడించారు. కోర్టు వారిని కూడా ఈనెల 30వ తేదీవరకూ జ్యుడిషియల్ కస్టడీలో ఉంచింది. గత వారంలోనే సిబిఐ మండల, ఘోష్ ఇద్దరిప్రమేయం ఉందని వాదించింది. మోండల్ లాయర్ మాట్లాడుతూ ఆసుపత్రినుంచి ఫిర్యాదు వచ్చినతర్వాతనే సీరియస్ నేరంగా నమోద యిందని, ఇద్దరికీ అనేక పర్యాయాలు చెప్పిందే చెప్పించడం జరుగుతోందని వాదించారు.

ఇప్పటివరకూ సిబిఐ కూడా సంక్లిష్టమైన ఆధారాలు చూపించలేదని, తన వాదనలకు అనువైన సాక్ష్యాలు కూడా సాధించలేకపోయిందని అన్నారు. 31 ఏళ్ల జూనియర్ డైక్టర్ హత్యానేరంపై సిబిఐ సాక్ష్యాలు ధ్వంసంచేసారన్న కోణంలోను దర్యాప్తు చేసింది. హత్యాచారంకు సంబంధించి మోండల్ నిందితుడు కాదని, బెంగాల్‌ప్రభుత్వం, పోలీసులు ఇందుకు సంబంధించి తీవ్రస్థాయిలో దర్యాప్తును ఎదుర్కొంటున్నట్లు స్థానిక పోలీసులు వాదిస్తు న్నారు. రాష్ట్రప్రభుత్వం నిందితులను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నదన్న వాదనలను కూడా టిఎంసి కొట్టిపారేసింది. సంజయ్‌రాయ్, అభిజిత్‌మోండల్, సందీప్‌ఘోష్‌ల మధ్య ఉన్న సంబంధాలపైనా సిబిఐ దర్యాప్తుచేస్తున్నట్లు ప్రకటించింది. అయితే హైకోర్టు, సుప్రీంకోర్టులు రెండూ కూడా పోలీసు కేసు నమోదు చేయడానికి 14 గంటలు జాప్యం ఎందుకు జరిగిందని ప్రశ్నించాయి. సందీప్‌ఘోష్ వెంటనే స్పందించకపోవడంవల్లనే పోలీసులు కేసునమోదుచేయడంలో జాప్యం జరిగిందని కోర్టులు సైతంప్రశ్నించాయి.

ఇదిలా ఉంటే ఎస్‌హెచ్‌ఒ మోండల్‌ను జైలు ఆసుపత్రిలో చేర్పించారు. మోండల్ ఒక్కసారిగా కుప్పకూలిపడిపోయాడని, కోర్టునుంచి వెనక్కి తీసుకెళ్లేసమయంలో జరగడంతో వెంటనే జైలు ఆసుపత్రికి తరలించినట్లు సిబిఐ వెల్లడించింది. ఈకేసులో సిబిఐ మరో డాక్టర్ బిరూపక్ష బిస్వాస్‌ను కూడా ప్రశ్నించింది. ఘోష్‌కు అత్యంత సన్నిహితంగా ఉండే ఈ డాక్టర్‌ను కూడా సిబిఐ పలు పర్యాయాలుప్రశ్నించింది. ఇదిలా ఉంటే శనివారంనుంచి జూనియర్ డాక్టర్లు పాక్షికంగా విధులకు హాజరయ్యారు. 40 రోజులపాటు నిరవధిక ఆందోళన అనంతరం వారు విధుల్లోకి వచ్చారు. ఇదేమీ ముగిసినట్లు కాదని, అవసరమైతే మళ్లీ నిరవధిక ఆందోళన తప్పదని కూడా జూడాలు హెచ్చరించారు. ఒకదశలో మమతా బెనర్జీ తాను రాజీనామాకు అయినా సిద్ధమేనని, రాష్ట్రప్రజల కంటే తనకు సీఎంపదవి ముఖ్యం కాదని ఉద్వేగంగా ప్రకటించారు.



## చైనాలో రహస్య డ్రోన్ ప్రాజెక్టు మొదలుపెట్టిన రష్యా

**బీజింగ్, సెప్టెంబర్ 26:** యుద్ధంలో మునిగితేలు తున్న రష్యా తన ఆయుధ తయారీని చైనాకు మళ్లిస్తున్నట్లు ఉన్న అనుమానాలు బలపడుతు న్నాయి. తాజాగా ఓ అత్యాధునిక డ్రోన్ తయారీ ప్రాజెక్టును ఉక్రెయిన్‌లో ఏర్పాటుచేసినట్లు ఐరోపా ఇంటెలిజెన్స్ వర్గాలు గుర్తించాయి. ఈ విషయాన్ని ఒక వార్తాసంస్థ వెల్లడించింది. రష్యా ప్రభుత్వ రంగానికి చెందిన అల్మాజ్ యాంటే అనుబంధ సంస్థ ఐఇఎంజెడ్ కూపోల్ సంస్థ ఇటీవల సరికొత్త మోడల్ గర్పియా 3 డ్రోన్‌ను చైనాలో పరీక్షించింది. దీనికి స్థానిక నిపుణులు కూడా సహకరించారు. అనంతరం చైనాలోని ఓ ఫ్యాక్టరీలో ఈ సరికొత్త ఆయుధాన్ని తాజాగా ఉక్రెయిన్‌పై ఆపరేషన్‌లో వినియోగించను న్నారు. చైనా విదేశాంగ శాఖ మాత్రం తమకు ఇటువంటి ప్రాజెక్టు గురించి ఏమీ తెలియదని వెల్లడించింది. డ్రోన్లు, మానవరహిత విమానాల విక్రయంలో బీజింగ్‌కు కఠినమైన ఎగుమతి విధానాలను అనుసరిస్తుందని వెల్లడించింది. శ్వేతసౌధం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ దీనిపై స్పందిస్తూ డ్రోన్ల ప్రోగ్రామ్‌పై వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంది.

ఆంక్షలను ఎదుర్కొంటున్న రష్యా సంస్థలకు చైనా సహకరిస్తోందని ఆరోపించింది. జి3 డ్రోన్లు 2,000 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలవు. ఇవి 50 కిలోల వార్‌హెడ్‌తో ప్రత్యర్థిపై దాడి చేయగలవు. ఈ డ్రోన్ నమూనాలు ఇప్పటికే చైనా నుంచి రష్యాలకు చేరినట్లు తెలుస్తోంది. ఇందుకు ఆధారాలుగా భావిస్తున్న అయిదు పత్రాలు కూడా రష్యాకు చేరుకొన్నాయి. జి1 డ్రోన్ల బ్లూప్రింట్ల ఆధారంగా చైనా నిపుణులు మార్పులు చేసి జి3 మోడల్‌ను తయారు చేసినట్లు భావిస్తున్నారు. అంతేకాదు కూపోల్, టిఎస్‌కె వెక్టారో, రెడ్‌లెపస్ సంస్థలు సంయుక్తంగా రష్యా, చైనా డ్రోన్ రీసెర్చి సెంటర్‌ను కాష్గర్ స్పెషల్ ఎకనామిక్ జోన్‌లో ఏర్పాటు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇది షింజియాంగ్ ప్రావిన్స్‌లో ఉంది.

## భద్రతా మండలిలో భారత్‌కు స్థానం ఉండాలి : ఫ్రాన్స్

**ప్యారిస్, సెప్టెంబరు 26:** ఐక్యరాజ్యసమతి భద్రతా మండలిలో (యుఎన్‌ఎస్‌సి) శాశ్వత సభ్యత్వం కోసం భారత్ చేస్తున్న ప్రయత్నాలకు అంతర్జాతీయంగా మరింత మద్దతు లభిస్తోంది. ఈ క్రమంలో ఫ్రాన్స్ కూడా ఇదే విషయాన్ని వెల్లడించింది. పరిస్థితులకు తగిన విధంగా కాలానుగుణంగా భద్రతా మండలి మరింత విస్తరించాల్సిన అవసరం ఉందని.. భారత్ వంటి దేశాలకు తప్పనిసరిగా చోటు కల్పించాలని సూచించింది. ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్షోభాలను, ఘర్షణలను పరిష్కరించడం ఐరాసకు పెను సవాలుగా మారిందని వార్తలు వినిపిస్తున్న వేళ ఫ్రాన్స్ ఈ విధంగా వ్యాఖ్యానించింది. 'భద్రతా మండలి విస్తరణకు ఫ్రాన్స్ అనుకూలం. భారత్, జర్మనీ, జపాన్, బ్రెజిల్‌లకూ శాశ్వత సభ్యత్వం ఉండాలి. ఆఫ్రికా నుంచి రెండు దేశాలకు ప్రాతినిధ్యం కల్పించాలి' అని ఫ్రాన్స్ ప్రెసిడెంట్ ఇమాన్యుయేల్ మెక్రాన్ పేర్కొన్నారు. ఐరాస సర్వసభ్య సమావేశాల్లో ప్రసంగించి ఆయన.. యుఎన్‌ఎస్‌సి సమర్థతను పునరుద్ధరించడానికి కేవలం ఈ మార్పులు సరిపోవన్నారు. యుఎన్‌ఎస్‌సి అవలంభిస్తున్న విధానాల్లో మార్పులు రావాల్సిన అవసరం ఫ్రాన్స్ అధ్యక్షుడు అభిప్రాయపడ్డారు. సామూహిక నేరాల కేసులో వీటో అధికారాలకు పరిమితులు. శాంతిని నెలకొల్పేందుకు అవసరమైన వ్యూహాలపై దృష్టి పెట్టడంవంటి మార్పులు అనివార్యమన్నారు. క్షేత్రస్థాయిలో కార్యాచరణ చేపట్టేందుకు తగి సమయం ఆసన్నమైందని మెక్రాన్ పిలుపునిచ్చారు. ప్రస్తుతం అమెరికా, రష్యా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్‌దేశాలు భద్రతా మండలిలో శాశ్వతసభ్యత్వం కలిగిఉన్న విషయం తెలిసిందే.



## 92వ యేట అడుగిడిన మాజీ ప్రధాని మన్మోహన్

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** మాజీ ప్రధాని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు మన్మోహన్ 92వ సంవత్సరంలోకి అడుగుపెట్టారు. ఈ సందర్భంగా ప్రధానిమోడీ ఆయనకు జన్మదినశుభాకాంక్షలు తెలిపారు. ఆయన మరింత సుదీర్ఘ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షిస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. 2004 నుంచి 2014 మధ్య కాలంలో మన్మోహన్‌సింగ్ భారత ప్రధాన మంత్రిగా యుపిఎ హయాంలో కొనసాగారు. పివినరసింహారావు ప్రభుత్వంలో అంటే 1991-96 మధ్యకాలంలో ఆయన ఆర్థికమంత్రిగా పనిచేసారు. సరళీకృత ఆర్థిక సంస్కరణలు పివి హయాంలోనే ఆర్థికమంత్రి మన్మోహన్‌సింగ్ అమలుచేసిన సంగతి తెలిసిందే. అలాగే మాజీ ప్రధానికి కాంగ్రెస్ శ్రేణులు కూడా శుభాకాంక్షలు తెలిపాయి. ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్ ఖర్గే, రాహుల్‌గాంధీ, సోనియా గాంధీ, వేణుగోపాల్ ఇతర నాయకులు కూడా పీవీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కంగనా ధోరణి పార్టీకి ఇబ్బందికరమే!

## ఎంపి వైఖరిని తప్పపడుతున్న బిజెపి నేతలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** హిమాచల్ ప్రదేశ్ మండి ఎంపి కంగనా రనౌత్ వ్యవహారశైలిని ఆమె పార్టీ నాయకులే విమర్శిస్తున్నారు. మూడు రైతు చట్టాలపై ఆమెచేసిన వ్యాఖ్యలు పార్టీకి కూడా ఇబ్బందికరంగా మారాయి. భారీ ఎత్తున రైతుల నిరసనలు కూడా ఎదురయ్యాయి. మండి ఎంపికి ప్రభుత్వంనుంచి కూడా కొంత మందలింపులు వచ్చాయి. అయినా కూడా ఆమె తన వైఖరి మార్చుకోలేదని పార్టీ నాయకులు చెపుతున్నారు. పంజాబ్‌లో ఆమె వ్యాఖ్యల వల్ల బిజెపి ప్రతిష్టకు మచ్చ ఏర్పడిందని చెప్పారు. ఆమె చేసున్న వ్యాఖ్యలు పార్టీ వైఖరిని స్పష్టంచేస్తున్నట్లుగా ఉన్నాయని, ఆమెచేస్తున్న ప్రకటనలు అశాస్త్రీయంగా ఉన్నాయని, అసంబద్ధంగా ఉన్నాయని, స్థిరత్వం లేదని బిజెపి నేతలు విమర్శలు కురిపిస్తున్నారు. అయితే కొంతమేర క్షమాపణలుచెప్పినప్పటికీ పంజాబ్‌లో పార్టీకి జరగాల్సిన నష్టం జరుగుతుందన్న ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

పార్టీప్రతినిధి జైవీర్ షెర్గిల్ మాట్లాడుతూ రనౌత్ నిరాధారమైన, అశాస్త్రీయ వ్యాఖ్యలవల్ల ప్రధాని మోడీకి పంజాబ్‌తో ఉన్న బంధాన్ని వేరు చేయలేదని వ్యాఖ్యానించారు. కంగనా రనౌత్ వ్యాఖ్యలపట్ల పార్టీ దూరంగా ఉండటం కొంతమేలు చేసిందని, ఒక పంజాబీగా కంగనా నిరాధారమైన అశాస్త్రీయ ప్రకటనలుచేయడాన్ని వ్యతిరేకిస్తానని, సిక్కు మతస్తులపైనా ఆమె ఇదేరకమైన వ్యాఖ్యలు చేసారని, వీటివల్ల పంజాబ్‌లో పార్టీపరంగాచేసిన మంచిపనులకు రైతులనుంచి ఇప్పటికే నష్టం కలిగిందని, సంక్షేమాధారిత, అభివృద్ధికారక పనులు చేసామని అయితే ఇలాంటి అసంబద్ధ వ్యాఖ్యలవల్ల ఇపుడు పంజా బ్‌లోను, హర్యానా ఎన్నికల పరంగా కూడా నష్టం కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. పంజాబీ వ్యక్తిగా పంజాబ్‌పై ఆమె చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. పంజాబ్‌తో మోడీకి విడదీయ లేని బంధం ఉందని, అది ఎవ్వరూ కాదనలేని వాస్తవమని అన్నారు. అయితే కొందరుచేస్తున్న బాధ్యతా రాహిత్య ప్రకటనల వల్ల నష్టంజరుగుతోందని షెర్గిల్‌చెప్పారు. మరో బిజెపి ప్రతినిధి గౌరవ్ భాటియా మాట్లాడుతూ రనౌత్ వ్యాఖ్యలు ఆమె వ్యక్తిగతమని రైతు బిల్లులపై ఆమె వ్యాఖ్యలు ఎంతమాత్రం ప్రభావం చూపించబోవని అన్నారు. కేంద్రం ఉపసంహరించిన రైతు బిల్లులపై బిజెపి ఎంపి కంగనా రనౌత్ వ్యాఖ్యలు ఇపుడు వైరల్ అవుతున్నాయి.

అయితే ఇవి కేవలం ఆమె వ్యక్తిగత ప్రకటనలని పార్టీకి నరేంద్రమోడీ ఎన్డీయే ప్రభుత్వానికి ఎలాంటి సంబంధం ఉండదని అన్నారు. వ్యాఖ్యలపై కంగనాకూడా స్పందించింది. తాను కేవలం నటి మాత్రమే కాదని, బిజెపి కార్యకర్తనని, అందులోను ఎంపినని చెపుతూ ఇకపై బాధ్యతాయుతంగా వ్యవహరిస్తానని సమర్థించుకుంది. ఇప్పటికే ఒకపర్యాయం బిజెపి రనౌత్‌ను మందలించింది. కేంద్రం పటిష్టమైన చర్యలు తీసుకోనట్లయితే బంగ్లాదేశ్ పరిస్థితుల్లాగే భారత్‌లో ఉండేవని ఆమె వ్యాఖ్యలుచేసారు.

అలాగే ఇపుడు ఆమె నిర్మించి దర్శకత్వం వహించి తీసిన ఎమర్జెన్సీ చిత్రం కూడా ఇబ్బందుల్లోపడింది. ఇప్పటికీ సెన్సార్ అనుమతి పత్రం రాలేదు. సిక్కుల ప్రతిష్టను దెబ్బతీసారని, సిక్కు మతస్తులపైనా, ఆ మతంపైనా తప్పుడు ఆరోపణలుచేసిన సంఘటనలు చిత్రంలో ఉన్నాయంటూ ఫిర్యాదులు రావడంతో సెన్సారు బోర్డునుంచి ఇప్పటికీ ఆ చిత్రానికి విముక్తి అభించలేదు.

## ఒకే ఒక్క పరిష్కారం.. హెజ్బుల్లా అంతం -ఇజ్రాయెల్

**జెరూసలెం, సెప్టెంబరు 26:** పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు ఏ మాత్రం తగ్గుముఖం పట్టడం లేదు. హెజబొల్లాను అంతం చేయడమే లక్ష్యంగా ఇజ్రాయెల్ గగతల దాడులు చేస్తోంది. క్షిపణులు, రాకెట్లతో విరుచుకుపడుతోంది. లెబనాన్ సరిహద్దుల్లో ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇప్పటి వరకు 600 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. సుమారు 5 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. పరిస్థితి తారస్థాయికి చేరిన నేపథ్యంలో అగ్రరాజ్యం అమెరికాతో పాటు, ఫ్రాన్స్ జోక్యం చేసుకున్నా ఫలితం కనిపించడంలేదు. అమెరికా, ఫ్రాన్స్ 21 రోజుల కాల్పుల విరమణ ప్రతిపాదనను ఇజ్రాయెల్ తిరస్కరించింది. హెచ్‌బొల్లాను అంతం చేయడం ద్వారా మాత్రమే ఉత్తర సరిహద్దుల్లో చోటు చేసుకున్న సమస్యకు ఒకే ఒక్క పరిష్కారం ఉంది. అదే హెచ్‌బొల్లాను అంతం చేయడం అని ఇజ్రాయెల్ రెవెన్యూశాఖ మంత్రి స్మోట్రిచ్ వెల్లడించారు.

## కేసుల విచారణపై సిబిఐకి అనుమతి రద్దు: సిద్దరామయ్య

**బెంగళూరు, సెప్టెంబరు 26:** మైసూర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీస్ (ముడా) కుంభకోణం ఇప్పుడు కర్ణాటక రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ నేపథ్యంలో కర్నాటక ప్రభుత్వం కీలకమైన నిర్ణయం తీసుకుంది. సిబిఐకు కేసుల విచారణపై అనుమతిని రద్దు చేసుకుంది. కర్ణాటక న్యాయశాఖామంత్రి హెచ్ కె పాటిల్ మీడియాతో మాట్లాడుతూ– "సిబిఐను తప్పు దోవ పట్టిసారనే ఆందోళనతోనే సిబిఐను నియం త్రించటానికై ఈ నిర్ణయాన్ని తీసుకున్నామని" పేర్కొన్నారు. గవర్నర్ అడిగినాసరే, తన అనుమతి లేకుండా, ఎటువంటి సమాచారాన్ని ఇవ్వకూడదని రాష్ట్ర ముఖ్య కార్యదర్శిని ఆదేశించింది. కానీ మంత్రివర్గం ఆదేశాల రద్దును తీర్మానించగా, గవర్నర్ ఆ తీర్మానాన్ని తోసిపుచ్చారు. ఈ విషయంగా సిఎం ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించినా ఎటువంటి ఫలితం పొందలేకపోయారు. సిద్ద రామయ్యను ఈవిషయంగా విచారించేందుకు గవర్నర్ అనుమతించటం చట్టబద్ధమైన విషయమేనని ప్రత్యేక న్యాయస్థానం ఇంతకుముందు తీర్పునిచ్చింది. సిద్ధరామయ్య రోజురోజుకీ సమస్యల్లో కూరుకుపోతున్న సందర్భంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

# షేక్ హసీనాను దించేయడం వెనుక కుట్ర

## బంగ్లాదేశ్ తాత్కాలిక సారథి యూనస్ వ్యాఖ్య



**వాషింగ్టన్, సెప్టెంబరు 26 :** బంగ్లాదేశ్‌ను రిజర్వేషన్ల వ్యవహారం అగ్నిగుండంలా మార్చడంతో షేక్ హసీనా ప్రధానమంత్రి పదవి నుంచి తప్పనిసరి పరిస్థితిలో దిగిపోయి పొరుగున్న భారత దేశంలో ఆశ్రయం పొందుతున్నారు. అయితే ఆమెను గద్దె దించేయడం ఓ ప్రణాళిక ప్రకారం జరిగిన కుట్రే అని ఆ దేశ తాత్కాలిక సారథి, నోబెల్ గ్రహీత మహ్మద్ యూనస్ సంచలన వ్యాఖ్యలు చేశారు. అగ్రరాజ్యం అమెరికా పర్యటనలో ఆయన పైవిధంగా స్పందించారు. బిల్ క్లింటన్ గ్లోబర్ ఇనిషియేటివ్ వార్షిక సమావేశంలో యూనస్‌ప్రసంగించారు. ఆ సమయంలో అక్కడ యుఎస్ ప్రెసిడెంట్ జో బైడెన్, మాజీ అధ్యక్షుడు బిల్‌క్లింటన్ ఉన్నారు.

మహ్మద్ యూనస్ తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ.. విద్యార్థి నేతలు బంగ్లాదేశ్‌కు నూతన రూపం తీసుకువచ్చారని ప్రశ్నించారు. షేక్ హసీనాను పదవినుంచి దింపే కుట్ర వెనక ఎవరున్నారో వెల్లడి కాలేదు కానీ.. మహఫుజ్ అబ్దుల్లా పాత్ర ఉండొచ్చంటూ పరోక్షంగా వ్యాఖ్యానించారు. ఈ వ్యవహారమంతా అనుకోకుండా జరిగింది కాదని, ఓ ప్రణాళిక ప్రకారం జరిగిందని అన్నారు. ఇదిలా ఉండగా.. హసీనాను గద్దె దించే కుట్రలో విదేశీ హస్తం ఉందని వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అందులో అమెరికా పేరు కూడా వినిపించింది. ప్రధాని పదవి నుంచి దిగిపోవడానికి ముందు మేలో హసీనా చేసిన ప్రకటన కూడా అందుకు కారణమైంది. బంగ్లాదేశ్‌కు చెందిన సెయింట్ మార్టిన్ దీవిలో వైమానిక స్థావరం ఏర్పాటు చేసుకోవడానికి ఒక దేశానికి ఆమోదం తెలిపితే.. తన ఎన్నిక సజావుగా జరిగేటట్లు చేస్తానని ఆఫర్ వచ్చిం దన్నది దాని సారాంశం. ఒక్కసారిగా ఆ ప్రకటన ప్రపంచం దృష్టిని ఆకర్షించింది. అయితే అమెరికానే ఆ దేశం అయి ఉంటుందనే ప్రచారం జరిగింది. మరోపక్క.. అలాగే ఈ సంవత్సరం జనవరిలో జరిగిన బంగ్లాదేశ్ ఎన్నికలు స్వేచ్ఛగా, పారదర్శకంగా సాగలేదని గతంలో అమెరికా విదేశాంగ శాఖ వ్యాఖ్యానించింది. ఇదిలా ఉంటే.. ప్రస్తుత తాత్కాలిక సారథి మహ్మద్ యూనస్‌కు తొలి నుంచి అగ్రదేశంతో సత్సంబంధాలు ఉన్నాయి.

# రూ.7 కోట్ల ప్రశ్నకు సమాధానం తెలిసినా గేమ్ నుంచి తప్పుకుని కోటి గెలుచుకున్న యువకుడు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:** 'కౌన్ బనేగా కరోడ్‌పతి' పరిచయం అక్కర్లేని టివి షో. ఎన్నో సీజన్ల నుంచి ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ దక్కించుకుంటున్న ఈ షో తాజాగా 16వ సీజన్ నడుస్తోంది. ఇందులో 22 ఏళ్ల కుర్రాడు చందర్ ప్రకాశ్ సంచలనంసృష్టించాడు. ఏకంగా రూ.కోటి గెలుచుకున్నాడు. ఈ సీజన్‌లో రూ.కోటి గెలిచిన తొలి కంటెస్టెంట్ ఇతడే కావడం విశేషం. అయితే రూ. 7 కోట్ల ప్రశ్నకు సమాధానం తెలిసినప్పటికీ రిస్క్ తీసుకోకుండా గేమ్ నుంచి క్విట్ అయ్యాడు. బాలీవుడ్ నటుడు అమితాబ్‌బచన్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న ఈ షోలో అన్ని ప్రశ్నలకు సమాధానాలు చెప్పిన కంటెస్టెంట్ చందర్ ప్రకాశ్ రూ.కోటి ప్రశ్నకు చేరుకున్నాడు. ఏ దేశంలో అతి పెద్ద నగరం దాని రాజధాని కాదు కానీ.. శాంతి నివాసం అనే అరబిక్ పేరుతో ఆ నగరం ఓ పోర్టును కలిగి ఉంది అని వ్యాఖ్యాత అమితాబ్ ప్రశ్న అడిగారు. ఇందులో చందర్‌ప్రకాశ్ డబుల్ డిప్ లైఫ్‌లైన్‌ను ఉపయోగించుకుని ఆప్షన్ సి టాంజానియాను ఎంచుకున్నాడు. అది సరైన సమాధానం కావడంతో రూ.కోటి గెలుచుకున్నట్లు బిగ్ బి ప్రకటించాడు. వెంటనే షోలో ఉన్నవారంతా చప్పట్లతో అతడిని అభినందించారు. అమితాబ్ సీట్లో నుంచి లేచి ఆత్మీయ ఆలింగనం చేసుకున్నాడు. రూ.కోటితో పాటు అతడు ఓ కారును కూడా బహుమతిగా అందుకున్నాడు. ఆతర్వాత చందర్ ప్రకాశ్ రూ.7 కోట్ల ప్రశ్నకు చేరుకున్నాడు.



1587లో ఉత్తర అమెరికాలో ఇంగ్లీష్ దంపతులకు జన్మించిన మొట్టమొదటి బిడ్డ ఎవరు? అని అమితాబ్ ప్రశ్నించారు. దీనికి ప్రకాశ్‌కు జవాబు తెలియకపోవడంతో పాటు అప్పటికే లైఫ్‌లైన్‌నుఅన్ని వినియోగించుకోవడంతో తప్పనిపరిస్థితుల్లో షో నుంచి క్విట్ అయ్యాడు. ఆ తర్వాత అమితాబ్ సరదాగా ఆ ప్రశ్నకు సమాధానం ఊహించమని అడిగారు. అతడు ఆప్షన్ ఎ వర్జీనియాడేర్ అని చెప్పగా అదే సరైన జవాబు అని బిగ్‌బి తెలిపారు. 22 ఏళ్ల ప్రకాశ్ స్వస్థలం జమ్మూకశ్మీర్.

# విస్తృత మార్పులతో పట్టాలెక్కనున్న కొత్త డబుల్‌డెక్కర్ రైళ్లు!





**న్యూఢిల్లీ, సెప్టెంబరు 26:** రైలు ప్రయాణికులకు సురక్షిత, సౌకర్యవంతమైన ప్రయాణాన్ని అందించేందుకు భారతీయ రైల్వే ఎప్పటికప్పుడు ప్రయత్నిస్తున్నది. ఇప్పటికే పలు కొత్త రైళ్లను ప్రవేశపట్టింది. అందులో భాగంగానే తాజాగా డబుల్ డెక్కర్ రైళ్లలోనే భారీగా మార్పులు తీసుకురాబోతున్నది. త్వరలోనే ఈ రైళ్లను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నది. ప్రస్తుతం డబుల్ డెక్కర్ రైళ్లలో ప్రయాణికులు మాత్రమే వెళ్లే వీలుంది. ఇకపై ప్యాసింజర్లతో పాటు వస్తువులను కూడా చేరవేసేందుకు వీలు కల్పిస్తున్నది. ఈ రైళ్లను టూ ఇన్ వన్ రైళ్లుగా పిలుస్తున్నారు. నిజానికి, భారత్‌లో డబుల్ డెక్కర్ రైళ్లు నడుస్తున్నా.. వీటి సంఖ్య చాలా తక్కువ. వీటిలో ప్రస్తుతం ప్రయాణికలు మాత్రమే ప్రయాణిస్తున్నారు. సరకు రవాణాకు అవకాశం లేదు. అయితే, వీటిని రైల్వే ఆధునీకరిస్తున్నది. ఈ రైళ్లలో 20 బోగీలు ఉంటాయి. ఈ కొత్త డబుల్ డెక్కర్ రైలును కపుర్తలోని కోచ్ ఫ్యాక్టరీలో తయారుచేస్తున్నారు. రైలు ఎగువ కోచ్‌లో 46 మంది ప్రయాణికులు కూర్చునేలా సీటింగ్ ఏర్పాటు చేస్తారు. దిగువ బోగీలో ఆరుటన్నుల వరకు వస్తువులను రవాణా చేసేలా ఏర్పాట్లు చేస్తారు. అయితే, మూడు రైళ్ల డిజైన్లను రైల్వే బోర్డుకు నివేదించగా.. ఇందులో ఓ డిజైన్‌కు ఆమోదం లభించింది. ఒక్కో కోచ్ తయారీకి రూ. 2.70 కోట్ల నుంచి రూ. 3 కోట్ల వరకు వ్యయం అవుతుందని అంచనా. రైల్ కోచ్ ఫ్యాక్ట రీలో మొదటి కార్గో లైనర్ రైలును నిర్మిస్తు న్నారు.

ఈ డిజైన్ చాలా ప్రత్యేకంగా ఉంటుం దని అధికార వర్గాలు తెలిపాయి. ఈ రైలు పూర్తిగా ఎయిర్‌కండీషన్ ఉంటుందని, అన్ని రకాల వస్తువులను రవాణా చేసేలా రూపొం దించినట్లు పేర్కొనారు. త్వరలో ఈ విధమైన రైళ్లను రైల్వే శాఖ ప్రవేశపెట్టబోతున్నది.

## 21మంది విద్యార్థినులపై లైంగిక వేధింపులు

### వార్డెన్‌కు మరణశిక్ష, హెడ్మాస్టర్, టీచర్‌లకు 20 యేళ్ల జైలుశిక్ష

**గువాహతి, సెప్టెంబరు 26:** అరుణాచల్‌ప్రదేశ్‌లో కొంతకాలం క్రితం వెలుగుచూసిన అత్యాచారం కేసులో పోక్సో ప్రత్యేక న్యాయస్థానం కీలక తీర్పు చెప్పింది. సుమారు 21 మంది విద్యార్థులపై లైంగిక దాడికి పాల్పడిన కేసులో హాస్టల్ వార్డెన్‌కు మరణశిక్ష విధించింది. ఇదే కేసులో మాజీ ప్రధానోపాధ్యాయుడితోపాటు మరో టీచర్‌కు 20 ఏళ్ల జైలుశిక్ష విధిస్తూ తీర్పు చెప్పింది. అరుణాచల్‌ప్రదేశ్‌లోని ఒక ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాలలో లైంగిక దాడుల సంఘటన 2022లో వెలుగులోకి వచ్చింది. తన 12 ఏళ్ల కవల కుమార్తెలను హాస్టల్ వార్డెన్ లైంగికంగా వేధిస్తున్నాడని ఒక తండ్రి ఫిర్యాదు చేసాడు. మరికొందరు బాధుతులు కూడా ఇలాంటి ఆరోపణలు చేయడంతో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని ఏర్పాటుచేసింది. దాంతో వార్డెన్ అరాచకాలు బయటపడ్డాయి. 2014-22 మధ్యకాలంలో 21 మంది మైనర్లపై ఆతడు లైంగిక దాడులు వేధింపులకు పాల్పడినట్లు వెల్లడయింది. బాధితుల్లో ఆరుగురు బాలురు కూడా ఉన్నారు. వీరు ఆరేళ్లనుంచి 14 ఏళ్లలోపువారే. ఈ కేసుకు సంబంధించి గత ఏడాది జులైలో దాఖలుచేసిన అభియోగపత్రంలో అనేక విషయాలు బయటపడ్డాయి. లైంగిక దాడికి పాల్పడేముందు బాధితులకు వార్డెన్ మత్తుమందు ఇచ్చేవాడు.

ఈ విషయాలు బయటకు చెప్పకూడదని బెదిరించేవాడు. ఈ క్రమంలో ఆరుగురు బాధజతులు ఆత్మహత్యకుకూడా ప్రయత్నించారు. వార్డెన్ ఆగడాలగురించి ఒక మహిళా టీచర్‌కు బాధిత చిన్నారులు చెప్పినప్పటికీ పైఅధికారుల దృష్టికి ఆమె తీసుకెళ్లలేదని దర్యాప్తులో వెల్లడిఅయింది. విచారణ జరిపిన పోక్సో న్యాయస్థానం వార్డెన్‌కు మరణశిక్ష విధించగా మాజీ ప్రధానోపాధ్యాయుడితోపాటు మరో మహిళా టీచర్‌కు 20 ఏళ్లచొప్పున జైలు శిక్ష విధించింది.

## ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు తిరుమల వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

**విజయవాడ సెప్టెంబరు 26 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు తిరుమల శ్రీవారు వెంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం లభించింది. టీటీడీ అధికారులు గురువారం పవన్ కల్యాణ్‌ను కలుసుకుని ఆయనకు శ్రీవారి బ్రహ్మోత్సవాల స్వయంగా ఆహ్వానపత్రం అందించారు. తిరుమల ఆలయ అర్చక స్వాములు ఆయన వేదాశ్శీస్సులు అందించారు. తీర్థప్రసాదాలు అందించారు. ఉత్సవాలను దిగ్విజయంగా జరిపించాలని డి.సీఎం పవన్ కల్యాణ్ ఈ సందర్భంగా ఆకాంక్షించారు. టీటీడీలో ప్రతి అంశంలోను అప్రమత్తంగా ఉండాలన్నారు. స్వామివారి కీర్తి ప్రతిష్టలకు భంగం రాకూడదన్నారు. తాను ప్రాయశ్చిత దీక్షను పూర్తి చేసుకుని తిరుమల శ్రీవారిని దర్శించుకుంటానన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు , కమ్యునిటీ హెల్త్ సెంటర్స్ లో ఉన్న వైద్యులకు పీజీలో ఇన్ సర్వీస్ కోటాకు సంబంధించి జీవో 85 తమకు రావాల్సి సీట్లను దూరం చేస్తుందని ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ అసోసియేషన్ ప్రతినిధులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి విజ్ఞాపన పత్రం అందజేశారు బుధవారం సాయంత్రం మంగళగిరిలోని క్యాంపు కార్యాలయం దగ్గర అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు. గతంలో మూడేళ్ళ సర్వీసు ఉంటే సీటుకు అర్హత ఇచ్చేవారిని, ఇప్పుడు అయిదేళ్ళు చేయడమే కాకుండా ఇన్ సర్వీస్ కోటాలో సీట్లు శాతాన్ని కూడా తగ్గించారని వివరించారు.

## భెల్‌కు అప్పగించిన స్థలం స్వాధీనానికి పరిశీలన

### డైరెక్టర్‌తో చర్చలు


భెల్ దుర్గతిని పరిశీలిస్తున్న ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి, కలెక్టర్ వెంకటేశ్వరన్

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 26 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి మండలంలోని మన్నవరం గ్రామం వద్ద 2009లో భెల్‌కు కేటాయించిన 760 ఎకరాల స్థలంలో ఆ సంస్థ కేవలం 30 నుంచి 40 ఎకరాల్లో మాత్రమే పరిశ్రమను ఏర్పాటు చేసారు. మిగిలిన స్థలం ఏళ్ళు గడుస్తున్నా ఎలాంటి ఉత్పత్తులు జరగలేదు. గత పాలకులు 2019 వరకు ఉద్యమాలు చేసారు కానీ తరువాత ఐదేళ్ళు పట్టించుకోలేదు. ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. మన్నవరం వద్ద ఉన్న భారీ పరిశ్రమను పునరుద్దరించటమా.? లేక ఆ పరిశ్రమకు కేటాయించిన స్థలాన్ని స్వాధీనం చేసుకొని ఇతర పరిశ్రమలకు కేటాయించటమా? అనే అంశంపై శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వరన్‌తో చర్చించారు. పరిశ్రమ స్థలాన్ని పరిశీలించారు. మిగిలిన స్థలాన్ని స్వాధీనం చేసుకొనుటకు నివేదికలు తయారు చేయటానికి సిద్దం చేస్తున్నారు. శ్రీకాళహస్తి మండలం మన్నవరం గ్రామం వద్ద కేంద్ర ప్రభుత్వం, భారత్ హెవీ ఎలక్ట్రికల్ సంస్థ సంయుక్తంగా విద్యుత్ పరికరాల తయారికి సంబంధించి రూ.6వేల కోట్లు పెట్టుబడులతో మంజూరు చేసిన భారీ పరిశ్రమను ఏర్పాటుకు అప్పటి ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి అనుమతించారు. శ్రీకాళహస్తికి సంబంధించి డాక్టర్ రాజశేఖర్‌రెడ్డికి గల అనుబంధానికి నిదర్శనంగా ఇక్కడ కేంద్ర ప్రభుత్వం పెట్టుబడులను మంజూరు చేసింది. అప్పటిలో కేంద్ర ప్రభుత్వం 50 సంవత్సరాల తరువాత రాష్ట్రానికి మంజూరు చేసిన ఒకే ఒక భారీ పరిశ్రమకు స్థలం కేటాయింపుకు సంబంధించి ముఖ్యమంత్రి శ్రీకాళహస్తి నియోజకవర్గాన్ని ఎంపిక చేసారు. ఈ పరిశ్రమ శంకుస్థాపనకు వస్తూ అప్పటి ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందారు. తరువాత ముఖ్యమంత్రి కొణ జేటి రోశయ్య భారత ప్రధాని మన్మోహన్ సింగ్ ద్వారా శంకుస్థాపన చేశారు. అప్పటిలో 6వేల మందికి ఉపాధి అవకాశం అంటూ ఊరించారు. శ్రీకాళహస్తి మండలంలోని మన్నవరం వద్ద ఏర్పాటు చేసిన భెల్ సంస్థకు సంబంధించిన పరిశ్రమను ఏర్పాటు చేసారు. ఈ పరిశ్రమ వస్తుందనే భావంతో ఈ పరిసరాల్లో భూములను కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొనుగోలు చేసారు. కానీ పరిశ్రమ ఏర్పాటు చేయకపోవటంతో వ్యాపారుల పరిస్థితి ఆగమ్య గోచరంగా మారింది. కొందరు వ్యాపారులు పెట్టుబడులు పెట్టి వ్యాపారం లేక వడ్డీలు కట్టలేక చివరకు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. మరి కొందరు ఈ ప్రాంతాలను వదలిపెట్టి పలాయనం చిత్తగించారు. రియల్ ఎస్టేట్ స్థలాల్లో పిచ్చి మొక్కలు, ముళ్ళ పొదలు చోటు చేసుకున్నాయి. ఇక్కడ ప్రభుత్వం అందించిన 760 ఎకరాల భూమిలో కేవలం 30లేదా 40 ఎకరాల్లో మాత్రం నామమాత్రపు పరిశ్రమ నడుస్తుందన్నారు. ఇక్కడ పరిశ్రమ స్థాపిస్తే 6వేల మందికి ప్రత్యక్షంగానూ, మరో 6వేల మందికి పరోక్షంగా ఉపాధి కల్గుతుందని పరిశ్రమను గోపాలకృష్ణారెడ్డి ఆహ్వానించారన్నారు. ఇక్కడ పరిశ్రమ పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్ ఎంఎల్ఏ పరిశ్రమ లేదు. కరెంటు సరఫరా కూడా లేదు. ఇక్కడ ఉద్యోగులు పట్టుమని పది మంది కూడా లేదని గుర్తించారు. ఇక్కడి పేరుతో భూములను తీసుకొని ఇతర రాష్ట్రాల్లో పబ్బం గడుపుకుంటున్నారని ఎంఎల్ఏ సుధీర్‌రెడ్డి కలెక్టర్ దృష్టికి తెచ్చారు. ఇక్కడ మంజూరు అయిన సంస్థను మహారాష్ట్ర ప్రభుత్వం గద్దలా తన్నుకు పోయిందని ఎంఎల్ఏ కలెక్టర్‌కు వివరించారు.

## వెరికోస్ వెయిన్ చికిత్సకు తెలంగాణలో జిఒ ఆసుపత్రులు

### రోగులకు సమర్థవంతమైన వాస్కులర్ చికిత్స



**విశాఖపట్నం, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త** తెలంగాణలో ఆరోగ్య పరిరక్షణ రంగంలో కీలకమైన అభివృద్ధిగా జీఓ ఆసుపత్రులు తమ ప్రత్యేక కేంద్రం జీఓ వాస్కులర్ ఆసుపత్రిలో రాష్ట్రంలోనే తొలిసారి ఏ1-సహాయిత వేరికోస్ వెయిన్ చికిత్సను ప్రవేశపెట్టాయి. ఈ ఆధునిక చికిత్స ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ శక్తిని ఉపయోగించి వేరికోస్‌వెయన్ సమస్యల నిర్వహణను మార్చుతుంది రోగులకు వేగంగా, సురక్షితంగా సమర్థవంతమైన చికిత్సను జీవో ఆసుపత్రులు తమ ప్రత్యేక కేంద్రం జీవో వాస్కులర్ ఆసుపత్రిలో రాష్ట్రంలోనే తొలిసారి ఏ1 సహాయిత వేరికస్ వెయిన్ సమస్యల నిర్వహణను మార్చుతుంది రోగులకు వేగంగా సురక్షితంగా సమర్థవంతమైన చికిత్సను అందిస్తుంది. జీవో వాస్కులర్ యొక్క ఏ 1 ఆధారిత వ్యవస్థ నిర్ధారణ ఖచ్చితత్వాన్ని పెంచుతుంది దీని ద్వారా వాస్కులర్ సమస్యలను ప్రారంభ దశలోగుర్తించడంలో సహాయపడుతుంది. శాస్త్రచికిత్స సమయంలో శాస్త్రచికిత్స వైద్యులకు రియల్ టైమ్ మార్గదర్శకత్వాన్ని అందించి ప్రమాదాలను తగ్గించి రోగుల వ్యాధి నొప్పిని తగ్గిస్తుంది ఇది వాస్కులర్ వైద్యంలో గణనీయమైన పురోగతిగా నిలుస్తుంది. జీఓ వాస్కులర్ ఆసుపత్రులో జరిగిన ప్రారంభ కార్యక్రమానికి ప్రముఖ వైద్య నిపుణులు ప్రముఖులు పారిశ్రామిక ప్రముఖులు హాజరయ్యారు. మాజీ మంత్రి జానా రెడ్డి వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ సిహెచ అయ్యన్నపాత్రుడు కూడా హాజరై జీఓ ఆసుపత్రులు రాష్ట్రంలో వైద్య పరిశ్రమలో కొత్త ఆవిష్కరణలలో ముందుండి పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఈ ప్రారంభంతో జీవో ఆసుపత్రులు తెలంగాణ భారతదేశంలో వైద్య పరిష్కారాలను అందించడంలో తమ శక్తిని మరింత బలపరుస్తున్నాయి. జీవో వాస్కులర్ ఆసుపత్రి జీవో ఆసుపత్రులల సమూహంలో భాగంగా రోగుల అభివృద్ధి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన వాస్కులర్ చికిత్సలను అందించడంలో కట్టుబడి ఉంది ఏ1 అనుసంధానం సాంకేతిక ఆవిష్కరణలు దయతో కూడిన వైద్యం ద్వారా రోగుల అనుభవాన్ని , ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడంలో ఆసుపత్రి లక్ష్యాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రపంచ స్థాయి వైద్య సేవలను ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం , రోగి ప్రథమ విధానంతో అందించడంలో కట్టుబడి ఉన్న మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ జీఓ వాస్కులర్ వంటి సౌకర్యాలతో జీఓ ఆసుపత్రులు వైద్య ఆవిష్కరణలలో కొత్త శిఖరాలను చేరుకుంటున్నాయి.

## రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా పనిచేయాలి : షర్మిల

**విజయవాడ, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీకి పునరుత్తేజం తీసుకువచ్చి అధికారంలోకి తీసుకురావటమే లక్ష్యంగా శ్రేణులు పనిచేయాలని రాష్ట్రకాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు వైఎస్.షర్మిల పిలుపునిచ్చారు. విజయవాడలోని ఏ కన్వెన్షన్ సెంటర్‌లో గురువారం జరిగిన రాష్ట్రనూతన



రాష్ట్రషకార్యవర్గసమావేశంలో ప్రసంగిస్తున్న షర్మిల

కార్యవర్గ సమావేశంలో షర్మిల ప్రసంగిస్తూ పార్టీశ్రేణులకు దిశానిర్దేశం చేసారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలోనూ, కేంద్రంలోనూ కాంగ్రెస్‌పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు శ్రేణులు అంకితభావంతో పనిచేయాలన్నారు. రాహుల్‌ను ప్రధానిని చేయటమే ధ్యేయంగా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని, గ్రామస్థాయిలో, బూత్‌స్థాయిలో పార్టీని బలోపేతం చేసేందుకు కార్యాచరణ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెపా ్పరు. స్థానికసంస్థల ఎన్నికల సమయానికి రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీని తిరుగులేని శక్తిగా నిలిపేందుకు అందరూ కృషిచేయాలని కోరారు. స్థానిక ఎన్నికల్లో సత్తాచాటి ఎక్కువ స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. పాత, కొత్తతరం నాయకుల్ని కలుపుకుని ముందుకుసాగాలని, ఇప్పుడున్న వైసిపి నాయకులు, కార్యకర్తల్లో దాదాపు అందరూ కాంగ్రెస్ నుండి వెళ్ళిన వారేనని వారితోపాటు అన్ని పార్టీల నాయకుల్ని, కార్యకర్తల్ని కాంగ్రెస్‌లో చేరేలా కృషిచేయాలని నాయకులకు సూచించారు. మొన్న జరిగిన ఎన్నికల్లో జగన్‌పైన కోపంతో కూటమికి ఓట్లు వేసారని, గతంలో చంద్రబాబుపై కోపంతో జగన్‌కు ఓట్లువేసారే తప్ప వారిపై ప్రేమతో ఓట్లు వేయలేదని పెర్కొన్నారు. రాష్ట్రంలో రెండుపార్టీల తీరుతో ప్రజలు ఇబ్బందులు పడుతూ ప్రత్యామ్నాయం కోసం చూస్తున్నారని ఈతరుణంలో కాంగ్రెస్‌ను దీటైనశక్తిగా మార్చుకోవాల్సి ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ ఏ ప్రతిపక్షంగా ఉందని, టిడిపి, వైసిపిలు బిజేపికి తొత్తులుగా వ్యవహరిస్తున్నాయని మండిపడ్డారు. రాష్ట్రానికి బిజెపి చేస్తున్న ద్రోహానికి నిరసనగా గాందీజయంతి రోజున నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్లు షర్మిల తెలిపారు.

## ప్రభుత్వ లాంఛనాలతో ముగిసిన మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలు




**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు** మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలు పోలీసు లాంఛనాలతో గురువారం ముగిశాయి. మాజీ ఎంపి, మాజీ ఎమ్మెల్యే మాగుంట పార్వతమ్మ అనారోగ్య కారణాలతో చెన్నైలోని అపోలో వైద్యశాలలో చికిత్స పొందుతూ ఈనెల 25వ తేది ఉదయం మాగుంట పార్వతమ్మ మృతి చెందిన విషయం తెలిసిందే. బుధ,గురువారాలు మాగుంట అభిమానులు, ప్రజాప్రతినిధులు, రాజకీయనాయకులు సందర్శనార్థం ఆమె పార్థివదేహాన్ని నగరంలోని మాగుంట లేఅవుట్‌లో గల ఆమె స్వగృహంలో ఉంచారు. పలువువురు ప్రజాప్రనిధులు, వివిధ రాజకీయపార్టీల నాయకులు, ప్రముఖులు ఆమె పార్థివదేహానికి నివాళులర్పించారు. పార్వతమ్మ మరిది, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డిని, మాగుంట కుటుంబసభ్యులను పరామర్శించారు. మాగుంట పార్వతమ్మ సేవలను గుర్తుచేసుకున్నారు. మాగుంట పార్వతమ్మ పార్థివదేహాన్ని గురువారం రాష్ట్ర విద్యుత్‌శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్, సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, మాజీ ఒఎపి పనబాకలక్ష్మీ, మాజీ ఎమ్మెల్యేలు కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి, కరణం బలరాం, కంభంపాటి విజయరామిరెడ్డి, నన్నపనేని రాజకుమారి, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి, మాజీ జడ్పీ ఛైర్మన్ బొమ్మిరెడ్డి రాఘవేంద్రరెడ్డి, సూళ్ళూరుపేట చెంగాళమ్మ ఆలయ మాజీ ఛైర్మన్ వేనాటి రామచంద్రారెడ్డి పలువురు ప్రముఖులు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం మధ్యాహ్నం మాగుంట పార్వతమ్మ అంత్యక్రియలను పోలీసు లాంఛనాలతో నిర్వహించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరై నివాళులర్పించారు. ప్రకాశం, నెల్లూరు రాజకీయాల్లో ఆమెకు ప్రత్యేక గుర్తింపు ఉందని, ప్రజలతో మాగుంట కుటుంబానికి విడదీయలేని అనుబంధం ఉందని మంత్రి గొట్టిపాటి అన్నారు. అనంతరం మధ్యాహ్నం పోలీసు లాంఛనాలతో పార్వతమ్మ అంత్యక్రియలు నిర్వహించారు. తొలుత మాగుంట నివాసంలో పార్వతమ్మ పార్థివదేహానికి పోలీసులు గౌరవ వందనం సమర్పించగా, పోలీసు బ్యాండ్‌తో నివాళులర్పించారు.

## కడియం నర్సరీ పరిసర ప్రాంతాల్లోనే చిరుత పాదముద్రలు

### - అంబేడ్కర్ కోనసీమ జిల్లా అటవీశాఖ అధికారి ప్రసాదరావు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 26, ప్రభాతవార్త:** తూర్పుగోదావరి జిల్లా కడియం నర్సరీ పరిసర ప్రాంతాల్లోనే చిరుత పులి సంచరిస్తున్నట్లు అడుగుజాడల ద్వారా తెలుస్తుందని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అటవీశాఖ అధికారి ఎంవి ప్రసాదరావు తెలిపారు. గురువారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. స్థానిక ప్రజలు ఏ ఒక్కరూ భయాందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలోని సుమారు 60 మంది అటవీశాఖ ఉద్యోగులు ఈ ప్రాంతంలో పహారా నిర్వహిస్తున్నారన్నారు. ప్రతీ ఒక్కరూ సాయంత్రం 5 గంటలు అయ్యేసరికి వారి ఇళ్లలోనికి చేరుకోవాలన్నారు. చిన్న పిల్లలను బయట వదల వద్దని సూచించారు. తప్పనిసరి అయితే ఇద ్దరు ముగ్గురు తప్ప ఒక్కరే ప్రయాణం చేయవద్దని తెలిపారు. వారి చేతిలో తప్పనిసరిగా టార్చ్‌లైట్ ఉంచుకోవాలని సూచించారు. 20 సిసి కెమెరాలు, నాలుగు సోలార్ కెమెరాలను, రెండు ట్రాప్ బోనులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.
చిరుత ఆచూకీ తెలిస్తే ఈ రాత్రికి బోన్‌లో చిక్కకపోతే మరిన్ని ఏర్పాట్లు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. రాజమండ్రిలో నాలుగు బోనులు ఉన్నాయని, అవసరమైతే వాటిని తీసుకువచ్చి ఏర్పాటు చేస్తామని తెలిపారు.

## వైసిపి ప్రభుత్వం ఆలయాలను అపవిత్రం చేసింది : మంత్రి దుర్గేష్



**వెంకటగిరి, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ఆలయాలను అపవిత్రం చేసిందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. వెంకటగిరి గ్రామ శక్తి స్వరూపిణి పోలేరమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి దుర్గేష్ దేవాదాయ శాఖ మంత్రి రామానారాయణరెడ్డితో కలిసి పట్టు వస్త్రాలను అమ్మవారికి సమర్పించారు. ఇప్పుడు ఉమ్మడి ప్రభుత్వంలో ఆలయాల పవిత్రతను కాపాడుతామని చెప్పారు. హిందూ ధర్మాన్ని కూడా కాపాడుతామని తెలిపారు. వెంకటగిరి పోలేరమ్మ జాతరను రాష్ట్ర పండుగ చేయడంతో నిధులు కూడా ఇచ్చినట్లు చెప్పారు. పోలేరమ్మ జాతరలో పాల్గొని అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వెంకటగిరి పోలేరమ్మ జాతరను, కన్యక పరమేశ్వరి అమ్మవారి నవరాత్రులను రాష్ట్ర పండుగ గుర్తించినట్లు తెలిపారు.

## టెక్స్‌టైల్స్ పార్కు అభివృద్ధికి కృషి చేస్తాం: మంత్రి సవిత


మంత్రికి స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యే కాలవ

**రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 26 ప్రభాతవార్త:** టెక్స్‌టైల్స్ పార్కు అభివృద్ధికి కృషి చేస్తామని బీసీ సంక్షేమశాఖ మరియు చేనేత జౌళిశాఖ మంత్రి సవిత పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని 74ఉడేగోళం సమీపంలో ఉన్న టెక్స్‌టైల్స్ పార్కును స్థానిక ఎమ్మెలల్యే కాలవ శ్రీనివాసులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గత ప్రభుత్వం వైఫల్యం వల్ల టెక్స్ టైల్స్ పార్కు అభివృద్ధి కుంటుపడిందని, ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పరిశ్రమలకు పెట్టపీట వేస్తున్నారని, పరిశ్రమల ద్వారా యువతకు, మహిళలకు ఉపాధి కల్పించేందుకు కృషి చేస్తామని ప్రస్తుతం రాయదుర్గం టెక్స్‌టైల్స్ పార్కు సంబంధించి 8యూనిట్లు మాత్రమే పనిచేస్తున్నాయని, మిగిలిన వారికి ప్రభుత్వం ద్వారా సహాయ సహకారాలు అందించి వారు ఈ నెట్‌లో ప్రారంభించేలా కృషి చేస్తామన్నారు. ఇక్కడ తయారుచేసిన వస్తువులకు విక్రయించేందుకు మార్కెటింగ్ నిర్వహించి కొనేవారు, అమ్మేవారు ఒకే చోట ఉండేలా చేస్తామన్నారు.

# తిరుమల సమాచారం

## మరింత నాణ్యతతో నందిని నెయ్యి సరఫరా

### - నెయ్యి ట్యాంకర్లకు జిపిఎస్, ఎలక్ట్రిక్‌లాక్



**తిరుమల,సెప్టెంబర్ 26ప్రభాత వార్తప్రతి నిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూలకు వినియోగించే నెయ్యి మరింత నాణ్యతతో మెరుగ్గా అందించేందుకు తమవంతు విశ్వాసంతో సరఫరా చేస్తామని కర్నాటక మిల్క్‌ఫెడరేషన్ (కెఎంఎఫ్) ప్రతినిధులు ఉద్ఘాటించారు. ఇందుకోసం కర్నాటక బెంగుళూరులోని నందిని డైరీ నుండి తిరుమలకు పంపే ట్యాంకర్లకు జిపిఎస్, ఎలక్ట్రిక్ లాకింగ్ విధానం ఏర్పాటుచేసి, నెయ్యి కల్తీకి ఎలాంటి అవకాశం లేకుండా చూడనున్నారు. కెఎంఫ్ ప్రతినిధులు ఎండి ఎంకె జగదీష్, డైరెక్టర్లు రఘునందన్, రాజశేఖర్‌మూర్తి, మంజునాథ్ టిటిడి ఇఒ జె.శ్యామలరావు, జెఇఒ గౌతమిని గురువారం ఉదయం టిటిడి పరిపాలన భవనంలో కలిశారు. కెఎంఫ్ ఉత్పత్తులపై టిటిడికి పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. తిరుమలలో నెయ్యి కల్తీదుమారం దేశవ్యాప్తంగా సంచలనం రేకెత్తించడంతో లడ్డూలకోసం కర్నాటక నుండి స్వచ్ఛమైన నాణ్యత ఉన్న ఆవునెయ్యి ట్యాంకర్లను కెఎంఎప్ సరఫరా చేస్తోంది. లడ్డూప్రసాదాలకు అవసరమైన నెయ్యి సరఫరా టెండర్లను 2024-25కుగాను 350 టన్నుల నెయ్యి సరఫరా చేసేందుకు కెఎంఎఫ్‌తో టిటిడి ఒప్పందం కుదుర్చుకున్న విషయం విదితమే. తాజా సమావేశం మరికొన్ని పటిష్టమైన అంశాలపై చర్చించారు.

## డిక్లరేషన్ ఇస్తేనే జగన్‌ను తిరుమలకు అనుమతించండి

### - టిటిడి ఇఒకు బిజెపి నేతల వినతి



**తిరుమల,సెప్టెంబర్ 26ప్రభాతవా ్రప్రతినిధి:** మాజీ ముఖ్యమంత్రి ,వైసిపి నేత వైఎస్ జగన్మోహన్‌రెడ్డికి తిరుమల తిరుపతి దేవస్థానం పై ,శ్రీవేంకటేశ్వరస్వామి విశ్వాసాలపై నమ్మకం ఉందని ,హిందూ ధర్మంమీద నమ్మకం ఉందని ఆయన డిక్లరేషన్ ఇస్తేనే తిరుమలకు అనుమతించాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు తిరుపతిలో టిటిడి ఇఒ జె.శ్యామలరావును బిజెపి నేతలు భానుప్రకాష్‌రెడ్డి, సామంచిశ్రీనివాస్, పొనగంటి భాస్కర్, అజయ్‌కుమార్, వరప్రసాద్ తదితరులు కలసి వినతిపత్రం ఇచ్చారు. అన్యమతస్థుడైన జగన్ హిందూ ధర్మంపై, తిరుమల శ్రీవారిపై విశ్వాసం ఉందని డిక్లరేషన్ ఇచ్చిన తరువాతే అనుమతించాలని కోరారు. దీనిపై ఇఒ టిటిడి శ్యామలరావు, టిటిడి నిబంధనల మేరకు తాము పాటిస్తామని తెలిపారన్నారు.

## రేపు తిరుమలకు సిజెఐ జస్టిస్ చంద్రచూడ్



**తిరుమల,సెప్టెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డాక్టర్ ధనంజయ వై.చంద్రచూడ్ శనివారం సాయంత్రం తిరుమలకు వస్తున్నారు. ఆయన ఆదివారం ఉదయం శ్రీవారిని దర్శించుకోనున్నారు. శనివారం సాయంత్రం 5.30గంటలకు తిరుపతి విమానాశ్రయంకి చేరుకుని రోడ్డుమార్గంలో తిరుమలకు వస్తారు. తిరుమలలో బసచేసి ఆదివారం ఉదయం శ్రీవారి ఆశీస్సులందుకోనున్నారు.

## తెలుగురాష్ట్రాలు అభివృద్ధి చెందాలి

### - శ్రీవారిసేవలో తెలంగాణ గవర్నర్ శర్మ



**తిరుమల,సెప్టెంబర్ 26ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగురాష్ట్రాల్లోని ప్రజలకు మంచి జరగాలని,రెండు రాష్ట్రాలు అన్ని రంగాల్లో అభివృద్ధిచెందాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని కోరుకున్నట్లు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మ తెలిపారు. స్వామివారి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. గురువారం ఉదయం గవర్నర్ శర్మ దంపతులు ఏడుకొండల వేంకటేశ్వరస్వామివారిని ఉదయం విఐపి బ్రేక్‌లో దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి డిప్యూటీ ఇఒ భాస్కర్, అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## కాణిపాకం వరసిద్ధి వినాయకునికి దుర్గమ్మవారి పట్టువస్త్రాలు



**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 26, ప్రభాత'వార్త' :** ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మవారు కాణీపాకంలో వేంచేసియున్న శ్రీ వరసిద్ధి వినాయకునికి పట్టువస్త్రాలను పంపారు. శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఏఇఓ బి వేంకటరెడ్డి, ప్రధానార్చకులు దుర్గాప్రసాద్, వైదిక కమిటీ సభ్యులు గురువారం శ్రీ అమ్మవారి తరపున పట్టువస్త్రాలను కాణీపాకంకు తీసుకెళ్ళి ఆలయానికి చేరుకోగా అక్కడ కాణీపాకం వినాయకుని ఆలయ ఇఓ గురుప్రసాద్ మంగళవాయిద్యాలు, మంత్రోచ్ఛారణల నడుమ ఘన స్వాగతం పలికి పట్టువస్త్రాలను అందుకుని శ్రీస్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా దుర్గమ్మ ఆలయ ప్రతినిధి బృందం కాణీపాకం వినాయకుని దర్శించుకున్నారు. అనంతరం వారికి కాణీపాకం వినాయకస్వామివార్ల దేవాలయం తరపున స్వామివారి చిత్రపటం, ప్రసాదములను అందించారు. దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా గురువారం శాంతిహోమం నిర్వహించారు. సకలదోషని వారణార్థం, రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలనే సత్సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలమేరకు ఈ శాంతిహోమాన్ని చండీహోమం యాగశాలలో నిర్వహించారు. కార్యక్రమంలో ఇఓ కెఎస్ రామారావు, ఇతర అధికారులు,సిబ్బందిపాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో జరిగే దసరా ఉత్సవాల సందర్భంగా పెద్దఎత్తున తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకూడదనే ఉద్దేశ్యంతో కొండచరియలు విరిగిపడే ప్రాంతంలో రక్షణ గోడ నిర్మాణం తదితర పనులు వేగవంతం చేయాలని ఇఓ కెఎస్ రామారావు అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన రాక్ మిటిగేషన్ పనులు పరిశీలించి తదుపరి పలుసూచనలు చేశారు. రాక్‌మిటిగేషన్ నిపుణులు కొండలరావు బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. దుర్గమ్మ ఆలయంలో కళావేదికపై గురువారం విజయవాడకుచెందిన శ్రీ కావ్య కౌస్తుభ కూచిపూడి నృత్యాలయంకు చెందిన నాట్యాచార్యులు కోట సరిత నేతృత్వంలో ఆమెశిష్యబృందం వినాయకకౌతం, కదిరి, నమశ్శివాయతే, లలితా హారతి, రామదాసు కీర్తన, శివస్తుతి, జయజయ రమానాథ లకు అనుగుణంగా నాట్యరీతులను పలికించి దుర్గమ్మకు నీరాజనాలర్పించారు.

# జైళ్లలో మగ్గుతున్న వారిలో 75శాతం విచారణ ఖైదీలే

## 130 యేళ్లనాటి చట్టాల రద్దు ఘనత మోడీదే

### రాజస్థాన్ జైపూర్ జైళ్ల శాఖ మహిళా అధికారుల జాతీయ సదస్సులో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా జైళ్లలో మగ్గుతున్న వారిలో సుమారు 75శాతం మంది విచారణ ఖైదీలేనని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్‌కుమార్ అన్నారు. ఆర్థిక స్తోమత లేని పేద ఖైదీలకు న్యాయ సేవలు అందించడంతో పాటు జరిమానాలు చెల్లింపు, బెయిల్ బాండ్లను అందించే విషయంలో ఆర్థిక సహాయం పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. జైళ్లలో పరిమితికి మించి అధికంగా ఖైదీలు ఉండటం పెద్ద సమస్యగా మారిందన్నారు. రాజస్థాన్ జైపూర్‌లో బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జైళ్ల పరిపాలనలో మహిళా అధికారులు 4వ జాతీయ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి సంజయ్‌కుమార్ మాట్లాడుతూ 130 సంవత్సరాల నాటి జైలు చట్టాలను రద్దు చేసి ఆదర్శకార, సంస్కరణ సేవా చట్టాన్ని తీసుకుని వచ్చిన ఘనత ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాదే అన్నారు. నేరస్తులను నిర్బంధించడం, ఆంక్షలు విధించడానికి 1894 నాటి జైలు చట్టాలు పరిమితం అయ్యాయన్నారు. ఖైదీలలో మార్పు తీసుకుని వచ్చి పునరావాసం కల్పించాలనే మానవతా దృక్పథంతోనే నూతన చట్టాలను అమలు చేస్తున్నామన్నారు. జైళ్లలో సంస్కరణలు, పరిపాలన, నిర్వహణతో పాటు కొత్త చట్టాలు అమలు బాధ్యత రాష్ట్ర ప్రభుత్వాలదే అన్నారు. జైళ్లలోని లోపాలను తొలగించి, జైలు నిర్వహణను మెరుగుపరిచేందుకు నూతన చట్టాన్ని తక్షణమే రాష్ట్రప్రభుత్వాలు అమలు చేయలన్నారు. దేశవ్యాప్తంగా జైళ్లలో పరిమితికి మించి అధికంగా ఖైదీలు ఉండటం పెద్ద సమస్యగా మారిందన్నారు. జైళ్లలో మగ్గుతున్న వారిలో సుమారు 75శాతం మంది విచారణ ఖైదీలే అన్నారు. భారతీయ నూతన న్యాయం, సాంకేతిక చట్టం ద్వారా ఖైదీలకు తగిన సహాయం అందించాల్సిన అవసరం ఉందన్నారు. కొత్త క్రిమినల్ చట్టాలకు సంబంధించి 325 కోర్సులను అందించిన బిపిఆర్‌డి సంస్థ ఇప్పటి వరకు నేరుగా 4476 మంది జైలు సిబ్బందికి శిక్షణ ఇచ్చిందన్నారు. దేశంలో 23,772 మంది మహిళా ఖైదీలకు వివిధ రంగాలలో నైపుణ్య శిక్షణ ఇవ్వడం వల్ల జైలు జీవితం తరువాత ఉద్యోగావకాశాలు మెరుగుపడ్డాయన్నారు. మోడీ, అమిత్ షా తీసుకుంటున్న చర్యలవల్ల జైలు పరిపాలనలో అనేక మార్పులు తీసుకొస్తున్నాం అన్నారు. అమృత్ కాల్‌లో న్యాయ బద్ధమైన, ప్రభావవంతమైన, మానవీయ సున్నితమైన సంస్కరణల పరిపాలన వ్యవస్థవైపు అడుగు వేయడానికి ఈ వేదిక తోడ్పడాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.



గాంధీభవన్‌లో గురువారం వీరనారి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి, షబ్బీర్‌అలీ తదితరులు

# గాంధీభవన్‌లో చాకలి ఐలమ్మకు ఘనంగా నివాళులు

**హైదరాబాద్,సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** నైజాం నిరంకుశ రాజుతో పోరాటం చేసిన వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ 129వ జయంతి సందర్భంగా గురువారం ఆమె చిత్రపటానికి గాంధీభవన్‌లో పూలమాలవేసి ఘనంగా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు నివాళులు అర్పించారు. గాంధీభవన్‌లో జరిగిన కార్య క్రమంలో ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మిద్దె శ్రీనివాసులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు టి కుమార్ బొల్లు కిషన్, ఫిషరీస్ ఛైర్మన్ మెట్టు సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య మాట్లాడుతూ హైదరాబాద్‌లోని కోఠి ఉమెన్స్ కళాశాల పేరు తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వీరవనిత చాకలి ఐలమ్మ పేరు పెట్టడం హర్షణీయమని వారు అన్నారు.

**ఐలమ్మ పోరాట స్ఫూర్తి యువతకు మార్గదర్శకం : విహెచ్**

ఐలమ్మ పోరాట స్ఫూర్తి యువతకు మార్గదర్శకం కావాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి. హనుమంతరావు అన్నారు. ఆమె పోరాటం వృధా పోకుండా మహిళలు అసాంఘిక శక్తులపై తిరగబడాలని కోరారు. ఉదయం 11 గాంధీభవన్ చేరుకొనిమాజీ ఎంపి నివాళ్ళు అర్పించారు.

# కొత్త జిల్లాలు, రెవెన్యూ డివిజన్‌లకు విద్యాధికారుల పోస్టులను మంజూరు చేయాలి

## ప్రభుత్వానికి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి లేఖ

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన జిల్లాలకి, రెవిన్యూ డివిజన్లకి, అర్బన్ మండలాలకి విద్యాధికారులను మంజూరు చేయాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన 21 జిల్లాలకి డీఈవో పోస్టులను, 28 డిప్యూటీ విద్యాధికారి పోస్టులతోపాటు 59 ఎంఈవో పోస్టులు, మరో 5 అసిస్టెంట్ డైరక్టర్ పోస్టులను మంజూరు చేయాలని పాఠశాల విద్య కమిషనర్‌తోపాటు విద్యా శాఖ ముఖ్య కార్యదర్శికి ఈ ఏడాది ఫిబ్రవరి 12న లేఖ రాసినట్టు నర్సి రెడ్డి గుర్తు చేశారు. లేఖ రాసి 7 నెలలు పూర్తవుతున్న ఇప్పటి వరకు పోస్టులను మంజూరు చేయలేదన్నారు. ఈ పోస్టులు లేకపోవడంతో పాఠశాల విద్య శాఖలో పర్యవేక్షణ లోపించిందని ఆవేదన వ్యక్తం చేవారు. పాఠశాల విద్య కమిషనర్ పంపించిన ప్రతిపాదనల్లో పాఠశాలల సంఖ్యను మరియు విద్యార్థుల సంఖ్యను పరిగణనలోకి తీసుకోకుండా రెవిన్యూ మండలాలు, డివిజన్ల ప్రాతిపదికన ఎంఈవో, డిప్యూటీ ఈవో పోస్టులను నప్రతిపాదించారని అన్నారు. అర్బన్ మండలాలలో పాఠశాలల సంఖ్య మరియు విద్యార్థుల సంఖ్య ఎక్కువగా ఉంటుందని.. అర్బన్ మండలాలకి ఒకటి కంటే ఎక్కువ ఎంఈవో పోస్టులను ఇవ్వవలసి ఉంటుందన్నారు. అర్బన్ రెవిన్యూ డివిజన్‌లకి కూడా ఒకటి కంటే ఎక్కువ డిప్యూటీ ఈవో పోస్టులను ఇవ్వాలన్నారు. ప్రస్తుతం విద్యా శాఖ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరనే ఉన్నందున పైపోస్టులు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ గురువారం మరోసారి ప్రభుత్వానికి లేఖ రాసినట్టు నర్సి రెడ్డి తెలిపారు.

# సనాతన ధర్మరక్షణకు హిందూబోర్డు అవసరమే: బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్

**హైదరాబాద్ (బేగంబజార్), సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** తిరుమల లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేశారనే విషయం తెలిసి హిందువు లంతా ఎంతో బాధపడుతున్నారని, ఇలాంటి పాపిష్టులు కూడా ఈ ప్రపంచంలో ఉన్నారా? అని చర్చించుకుంటున్నారని బిజెపి శాసనసభ్యులు టి.రాజాసింగ్ అన్నారు. ఇంత పాపం చేసిన తర్వాత కూడా ఇంకా సిగ్గు లేకుండా మళ్లీ తిరుమల ధర్మనానికి వెళ్లడం ఏమిటని వైసిపి అధినేత జగన్ ఉద్దేశించి అన్నారు.హిందూ ధర్మాన్ని గౌరవించకుంటే ఇబ్బందులు తప్పవని హెచ్చరించారు. ప్రసాదాన్ని అపవిత్రం చేసినందుకు హిందువులు అందరూ తిడుతున్నారని,దొరికితే మాత్రం చంపేస్తారని సంచలన వ్యాఖ్యలు చేశారు.ఏపి ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాన్ ఓ మంచి మాట చెప్పారని,ఒక సనాతన ధర్మ రక్షణకు హిందు బోర్డు అవసరమని చెప్పారని ప్రశంసించారు. మన గుడిని, మన ప్రసాదాన్ని, అపవిత్రం చేయాలని చూస్తే వారికి బుద్ధి చెప్పాలన్నారు. ఎపిలోనిఎన్నో దేవాలయాలలో ఇతర మతస్తులు ఉద్యోగం చేస్తున్నారని, హిందూధర్మంపై నమ్మకంలేని వారికి మన గుళ్లలో ఉద్యోగాలు ఎందుకు అని ప్రశ్నించారు. దేవాలయాలల్లో పని ఇతర మతస్తులను వెంటనే తొలగించాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.లేకపోతే తిరుపతి, శ్రీశైలం లాంటి ప్రాంతాల్లో ఇతర మతస్థులు వచ్చి మత మార్పిడి చేసే అవకాశం ఉందన్నారు. ఎపి ప్రభుత్వం తక్షణమే టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని కోరారు.

# నిమ్స్‌ను సందర్శించిన బ్రిటిష్ డిప్యూటీ హైకమిషనర్ గారెత్‌విన్ ఓవెన్

## నిమ్స్ వైద్యులు చేస్తున్న కృషి అభినందనీయం

**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** నిమ్స్ వైద్యులు చేస్తున్న కృషి అభినందనీయమని బ్రిటీష్ డిప్యూటీ హై కమీషనర్ గారెత్ విత్ ఓవెన్ అన్నారు.నిమ్స్‌లో గత నాలుగు రోజులు ప్రముఖ బ్రిటన్ వైద్యులు దన్నపనేని రమణ,నిమ్స్ కార్డియో థొరాసిక్ విభాగాధిపతి అమరేశ్వరరావుల సారథ్యంలో చిన్నారులకు ఉచితంగా గుండె ఆపరేషన్‌లు నిర్వహిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న ఆయన గురువారం మిలీనియం బ్లాక్‌లోనిపీడియాట్రిక్ గుండె విభాగాన్ని సందర్శించారు.ఇక్కడ చిన్నారులకు అందుతున్న వైద్యం పటన్ల ఆరా తీశారు.స్వంత గడ్డకు సేవ చేస్తున్నారని రమణను ప్రశంశించారు. పుట్టుకతోనే గుండె సమస్యలతో బాధపడుతున్న చిన్నారుల బంగారు భవిష్యత్ కోసం ప్రభుత్వ సహకారంతో ఉచితంగా వైద్యం అందించి వారికి కొత్త జీవితాన్ని ప్రసాదిస్తున్నారని దీనిలో బ్రిటన్ వైద్యులు పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. బ్రిటన్ వైద్యులు రమణ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలనుంచి తెలంగాణా ప్రభుత్వం, నిమ్స్ సంయుక్తంగా విజయవంతంగా గుండె ఆపరేషన్‌లు పూర్తి చేశారన్నారు.

# వైద్యుల నిర్లక్ష్యంతో వైద్య విద్యార్థి మృతి

**బంధువుల ఆందోళన**

**హైదరాబాద్ (కెపిహెచ్‌బి కాలనీ), సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** వైద్యుల నిర్లక్ష్యం కారణంగా ఎంబిబిఎస్ విద్యార్థి మృతి చెందిన సంఘటన కెపిహెచ్‌బి కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్నూలు జిల్లాకు చెందిన రవీంద్ర చౌదరి కెవి హెచ్‌బి కాలనీ 9వ ఫేస్‌లో నివాసం ఉంటూ, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. అతని కుమారుడు వరుణ్‌తేజ్‌చౌదరి (22) ఎంబిబిఎస్ ద్వితీ య సంవత్సరం చదువుతున్నాడు. కడుపునొప్పి రావడంతో ఈనెల 24న కెపిహెచ్‌బికాలనీ రోడ్ నెంబర్‌వన్‌లోని శ్రీశ్రీ హోలిస్టిక్ ఆసుపత్రిలో చేర్పిం చారు. డాక్టర్లు పరిశీలించి ఆపరేషన్ చేయాలని తల్లిదండ్రులతో పేర్కొన్నారు. వారి వద్ద నుంచి లక్ష రూపాయలను కట్టించుకున్నారు. ఆపరేషన్ పూర్తయిన మరుసటిరోజు వరుణ్‌తేజ్ మృతి చెందాడని కుటుంబ సభ్యులతో ఆస్పత్రి డాక్టర్లు పేర్కొన్నారు. కడుపునొప్పి ఉందని వస్తే తన కుమారుడికి వైద్యులు నిర్లక్ష్యంగా చికిత్స నిర్వహించడం వల్లే మృతి చెందాడని గురువారం సాయంత్రం ఆస్పత్రి ముందు బంధువులు ఆందోళన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న కెపిహెచ్‌బి పోలీసులు ఆసుపత్రికి చేరుకొని డాక్టర్లతో మాట్లాడి మృతుడి బంధువులచే ఆందోళన విరమింపచేశారు.

# బతుకమ్మ చీరెల ఉత్పత్తి సిరిసిల్ల నేతన్నలకు ఇవ్వాలి

## రేషన్ షాపులపై హైకోర్టుకు వెళతాం

### అక్రమ నిర్మాణలకు అనుమతి ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకోవాలి: మాజీమంత్రి కెటిఆర్



సిరిసిల్ల తెలంగాణ భవనంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:** బతుకమ్మ చీరెల ఆర్డర్లు సిరిసిల్ల నేత కార్మికులకు అందించాలని మాజీ మంత్రి కెటిఆర్ అన్నారు. సిరిసిల్ల తెలంగాణ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బతుకమ్మ చీరెలపై అసెం బ్లీలో మాట్లాడే ప్రయత్నం చేసినా పట్టించుకోని ప్రభుత్వమని అన్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో గోడలపై ఆకలిచావులు రాతలు చూసి చలించి కెసిఆర్ రూ. 50 లక్షలు విరాళాలు సేకరించి సిరిసిల్లకు అందించడం జరిగిందని గుర్తు చేశారు. బతుకమ్మ పండుగ త్వరలో ప్రారంభం కానున్నదని, ఆడబిడ్డలకు బతుకమ్మ చీరెలు అందిం చడం లేదని అన్నారు. నేత కార్మికులకు 6వేల జీతం వచ్చేందుకు బతు కమ్మ చీరెల పథకం తీసుకవచ్చాం అని అన్నా రు. నేత కార్మికులకు 3,312 కోట్ల అర్డర్‌లు ఇచ్చింది కేసిఆర్ ప్రభు త్వం అని అన్నారు. సిరి సిల్లను త్రిపురలాగా చే యాలనే ఇక్కడి యజమా నులను నాయకులను త్రిపుర వెళ్లి అధ్యయం చేశారన్నారు. గత ప్రభుత్వం కంటే ఎక్కువ అర్డర్ ఇస్తా అని అన్న మీరు ఎన్ని కోట్ల రుపాయల ఆర్డర్ ఇస్తారని అడిగారు. అధికారలు తప్పు చేస్తే ఫలితం ఎలా ఉంటుందో పక్క రాష్ట్రంన అంధ్రప్రదేశ్‌లో ఏంజరిగిందో అదేవిధంగా జరుగుతుందని అన్నారు. రేషన్ షాపులపై హైకోర్టుకు వెళ్తామని అన్నారు. అధికారులు తప్పు తెలుసుకొని సమీక్షించుకొని రేషన్ షాపులను రద్దు చేయాలని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, ఎక్కడ చేశారని అన్నారు. అక్రమ నిర్మాణలకు పర్మిషన్ ఇచ్చిన అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ, తోట అగయ్య, జిందం చక్రపాణి, మాజీ జడ్పి చైర్‌పర్సన్ న్యాలకోండ అరుణ, గుడూరి ప్రవిణ్, సెస్ చైర్మన్ చిక్కల రామరావు, బోల్లి రాంమోహన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయం, పునరావాసం తర్వాతే ఇళ్లు కూల్చాలి

## ప్రభుత్వానికి సిపిఎం డిమాండ్

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** పేదలకు ప్రత్యామ్నాయం, పునరావాసం చూపించిన తరువాతనే హైడ్రా అధికారులు ఇండ్లను కూల్చివేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఎలాంటి ప్రత్యా మ్నాయం, పునరావాసం చూపించకుండానే హైదరాబాద్ మూసీ నది పరివాహక ప్రాంతాల్లో దశాబ్ధాలుగా నివాసముంటున్న పేదల ఇండ్లు, గుడిసెలను హైడ్రా అధికారులు తొలగించేందుకు పూనుకోవడాన్ని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తీవ్రంగా ఖండించారు. ముందుగా పునరావాసం కల్పించిన తరువాతనే ఇండ్లను కూల్చే పనిని చేపట్టాలని, మూసీ అభివృద్ధి పేరుతో పేదలను ఇబ్బందులకు గురిచేయవద్దని ప్రభు త్వాన్ని హెచ్చరించారు. మూసీ సుందరీకరణ పేరుతో హైదరాబాద్‌లోని చాదర్‌ఘాట్, మూసానగర్, శంకర్‌నగర్ తదితర ప్రాంతాల్లో ఎఫ్‌టీఎల్ జోన్‌లో దశాబ్దాలుగా ఉన్న 2వేలకిపైగా పేదల ఇండ్లు కూల్చడానికి హైడ్రా ప్రస్తుతం సర్వే చేసి మార్కింగ్ చేస్తుందన్నారు. ఈ పేదలంతా కూలీ పనితోపాటు చిన్న చిన్న షాపుల్లో పనులు చేసుకుంటున్న వారని తెలిపారు. పేదరికం, ఆర్థిక ఇబ్బందుల వల్ల గుడిసెలు వేసుకున్న వారు కొందరైతే, స్థలాలను కొనుగోలు చేసి, రిజిస్ట్రేషన్లు చేసుకుని, ఇంటి నిర్మాణానికి మున్సిపల్ పర్మిషన్ తీసుకొని ఇండ్లు కట్టుకున్నవారు కొందరున్నారు. అందువల్ల వారు నివాసం ఉంటున్న సమీప ప్రాంతాల్లో ఇండ్లను కేటాయించాల్సిన అవసరం ఉందని.. ప్రభుత్వం వారికి హైదరాబాద్ నగర శివారులో డబుల్ బెడ్‌ఇళ్లు ఇవ్వడం వల్ల .. వారు రోజువారీ పనులకి వెళ్లి పనులు చేసుకోవడం సాధ్యం కాదన్నారు. కాబట్టి ప్రత్యామ్నాయం కల్పించకుండా ఇండ్ల తొలగింపునకు పూనుకోవద్దని తమ్మినేని వీరభద్రం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.



# టిజిఎస్‌పిడిసిఎల్ కార్యాలయం ముందు ధర్నా

## తమను రెగ్యులర్ చేశాకే పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్

**హైదరాబాద్,సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** ఆర్టిజన్ల ధర్నాతో మింట్‌కాంపౌండ్ దద్దరిల్లింది. ఆర్టిజన్‌లను రెగ్యూలర్ చేసిన తర్వాతే జేఎల్‌ఎం, సబ్ ఆర్డినెట్స్, జూనియర్ అసిస్టెంట్ పోస్టుల భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ మింట్ కాంపౌండ్‌లోని టిజిఎస్‌పిడిసిఎల్ కార్యాలయం వద్ద సుమారు 2వేల మంది ఆర్టిజన్ కార్మికులు ధర్నా చేపట్టారు. అర్హతను భట్టి ప్రమోషన్ కల్పించాలన్నారు. ప్రభుత్వం వెంటనే ఆర్టిజన్స్‌ను రెగ్యూలర్‌గా చేయాలని, అర్హులకు ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ధర్నాలో రెండువలమందికిపైగా ఆర్టిజన్లు పాల్గొనడంతో సెక్రటేరియట్ వైపు నుంచి మింట్‌కాంపౌండ్‌కు వెళ్లే రోడ్డును పోలీసులు మూసివేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ సంస్థలను ప్రైవేటీకరించే ప్రయత్నాలను మానుకోవాలన్నారు. దశాబ్దాల తరబడి సంస్థలో పనిచేస్తున్న ఆర్టిజన్లకు ప్రమోషన్లు ఇవ్వకుండా ఉద్యోగాల భర్తీకి ప్రయత్నించడం సరికాదని మండిపడ్డారు. ప్రభుత్వం స్పందించకుంటే పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.

# రాష్ట్ర పునర్నిర్మాణంలో ఇంజినీర్లదే కీలకపాత్ర

## విశ్వేశ్వరయ్య, నవాబ్ అలీజంగ్ బాటలో సాగండి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**హైదరాబాద్,సెప్టెంబరు 26,ప్రభాతవార్త:** తెలంగాణ ఏర్పాటు తర్వాత గత పాలకుల వైఖరివల్ల పదేళ్ళుగా ఇక్కడ విధ్వసం చోటు చేసుకొందని రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని యువ ఇంజినీర్లు అంకితభావంతో ఆ దిశగా పనిచేయాలని ఆర్అండ్‌బి, సినిమాటోగ్రఫి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం హైటెక్స్ ప్రాంగణంలోని న్యాక్ (నేషనల్ అకాడమి ఆఫ్‌కన్‌స్ట్రక్షన్ )లో టిజిపిఎస్ ద్వారా ఎంపికైన 156 మంది ఆర్ అండ్ బి యువ ఇంజనీర్లకు శాఖపరమైన అవాగహన కల్పించేందుకు ఐదు రోజుల ఓరియెంటేషన్ క్లాస్‌ల ప్రారంభానికి మంత్రి కొమటిరెడ్డి వెంకటరెడ్డి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా మంత్రి వెంకటరెడ్డి మాట్లడుతూ కొత్తగా నియామకమైన ఇంజనీర్లు మోక్షగుండం విశ్వేశ్వరయ్యను ఆదర్శంగా తీసుకోని కెరియర్‌లో అభివృద్దిచెందాలని సూచించారు. గత పదేళ్ళుగా రాష్ట్రం అనేక ఇబ్బందులుపడ్డట్లే ఆర్ అండ్ బి శాఖ కూడా నియామకాలు జరగక ఇంజనీర్లు లేక అభివృద్ధి పనులు కుంటుపడ్డాయని ఆయన ఆవేదన చెందారు. పది మండలాలకు ఒక ఏఇఇ కూడా లేని దుర్భర ధైన్యపరిస్థితులు ఉండేవని ఆయన తెలిపారు.టిజిపిఎస్‌సి 1540 అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్‌లను ఆర్ అండ్ బికి కేటాయించిందని అందులో 156 మంది ఎఇఇ లకు ఫీల్డ్‌లోకి పంపడానికి ఓరియెంటేషన్ తరుగతులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పదేళ్ళ విధ్వంసంతో దగాపడ్డ తెలంగాణను పునర్నిర్మాణం చేయాలంటే ఇంజినీర్ల పాత్ర చాల కీలకం కాబోతున్నదని ఆయన అన్నారు. రాష్ట్రంలో కొన్ని ప్రాజెక్టులు కుప్పకూలడానికి గత పాలకుల కుటుంబం, అతికొద్దిమంది ఇంజనీర్ల స్వార్థంతో యావత్ ఇంజనీర్లందరికి మచ్చగా మారిందని ఆయన తెలిపారు. మీరు మోక్షగుండం విశ్వేశ్వరయ్య, నవాబ్ అలీజంగ్ బహదూర్ వంటి వారిని ఆదర్శంగా తీసుకోండి కానీ కాళేశ్వరం కట్టిన ఇంజనీర్ల బాటలో వెళ్ళకూడదని ఉద్బోదించారు. మోక్షగుండం విశ్వేశ్వర్య ఎంతో గొప్ప మేధావని ఆయన విధానాలు ఆచరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త ఇంజనీర్ల పట్ల అత్యంత ఆశాభావంతో ఉందని ఆయన అన్నారు. మీరంతా అప్పగించిన పనులు నిబద్దతతో చేయాలని కోరారు. రీజినల్ రింగ్ రోడ్ సూపర్ గేమ్ చేంజర్‌గా రాష్ట్రానికి మారబోతుందని ఆయన తెలిపారు.

# కాలేయ మార్పిడిలో ఉస్మానియా రికార్డు

**హైదరాబాద్ (గోషామహల్), సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ఉస్మానియా ఆసుపత్రి వైద్యులు మరో మారు కాలేయ మార్పిడి శస్త్ర చికిత్సను విజయ వంతంగా నిర్వహించి ప్రజలతోపాటు వైద్యాధికారుల ప్రశంసలు అందుకున్నారు.గత నెలలోబ్రెయిన్ డెత్ అయిన ఇద్దరి శరీరం నుంచి సేకరించిన అవయవాలతో ఇద్దరు వ్యక్తులకు కాలేయ మార్పిడి, నలుగురి మూత్రపిండాల మార్పిడి, నలుగురి కార్నియా మార్పిడి శస్త్ర చికిత్సలను విజయవంతంగా నిర్వహించారు. ఈ మేరకు గురువారం ఉస్మానియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఉస్మానియా కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ నరేందర్‌కుమార్, ఉస్మానియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ రాకేష్ సహాయ్,సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ, విభాగదిపతి డాక్టర్ సిహెచ్. మధుసూధన్‌తో కలిసి కాలేయ మార్పిడి శస్త్రచికిత్స సంబంధిత వివరాలను వెల్లడించారు. నల్గొండ జిల్లాకు చెందిన డాక్టర్ రవిసుందర్(46),గతంలో ఉస్మానియా వైద్యకళాశాలలో ఎంబిఎస్ఎస్,ఎం.ఎస్ పూర్తి చేశారు.ప్రస్తుతం సూర్యాపేట ప్రభుత్వ వైద్య కళాశాలో జనరల్ సర్జరీ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.గతనెలలో డాక్టర్ రవిసుందర్ హఠాత్తుగా వైరల్ ఇన్‌పెక్షన్‌తో తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. పచ్చకామెర్లతోపాటు రక్తం గడ్డ కట్టడంతో కోమాలోకి వెళ్లి ప్రాణాపాయ స్థితికి చేరుకోవడంతో చికిత్సల నిమిత్తం కుటుంబ సభ్యులు ఆయనను ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించారు. డాక్టర్ రవిసుందర్‌ను పరీక్షించి సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగంలో విభాగధిపతి డాక్టర్ సిహెచ్.మధుసూదన్ ఆయన కాలేయం పూర్తిగా దెబ్బతిన్నదని నిర్ధారించారు. కుటుంబీకుల శరీరం నుండి కొంత కాలేయం సేకరించి కాలేయ మార్పిడి చేయాలని నిర్ణయించారు.అయితే కాలేయ మార్పిడి శస్త్ర చికిత్స చేసేందుకుగాను కుటుంబసభ్యులు రక్తనామూనాలు కలువలేదు.అదే సమయంలో

**మూత్రపిండాలు, కాలేయ మార్పిడిలో డాక్టర్లు సక్సెస్**

మహబూబ్‌నగర్ జిల్లా హన్వాడా మండలానికి చెందిన గుంత చెన్నయ్య(25),గతనెల 26న రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్సలు పొందుతూ బ్రెయిన్ డెత్‌కు గురయ్యారు.దీంతో ఉస్మానియా వైద్యులు జీవన్‌దాన్ ట్రస్ట్ సభ్యులు సహకారంతో బ్రెయిన్‌డెత్‌కు గురైన మృత్యున్ని కుటుంబీకులకు అవయవ దానంపై అవగాహన కల్పించారు. చెన్నయ్య తండ్రి గోపాల్‌తోపాటు కుటుంబసభ్యులు అవయవ దానం చేసేందుకు అంగీకరించారు. బ్రెయిన్‌డెత్‌కు గురైన చెన్నయ్య శరీరం నుండి సేకరించి కాలేయాన్ని ఉస్మానియా ఆసుపత్రి వైద్యుల బృందం డాక్టర్ రవిసుందర్‌కు అమర్చారు.విజయవంతంగా కాలేయ మార్పిడి శస్త్రచికిత్స చేశారు.అతని ఆరోగ్యం కుదుట పడటంతో గురువారం డాక్టర్ రవిసుందర్‌ను డిశ్చార్జ్ చేశారు.

# ప్రపంచంలో తెలంగాణ విత్తులు పేరొందాలి

## వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 26, ప్రభాతవార్త:** ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ విత్తనం పేరొందాలని వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. అందుకు తగినట్లుగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలకు కలసి రావాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో గురువారం జరిగిన సీడ్ మెన్ సమావేశంలో మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించడమే లక్ష్యంగా కలిగి ఉండాలన్నారు. విత్తనోత్పత్తి రైతుల ప్రయోజనాల తోపాటు, విత్తన రంగ పరిశ్రమలకు కూడా తమ ప్రభుత్వం చేయూతనిస్తోందన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విత్తనోత్పత్తి రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు వివరించారు. విత్తనోత్పత్తి చేసే రైతులకు పంట రుణాల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వారికి సాగు చేసే వారికి సాధారణ పంట రునాల కంటే 30 నుండి 50 శాతం మేర పెంచి ఇవ్వడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో విత్తనోత్పత్తికి అనువైన వాతావరణ పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 5 లక్షల మంది విత్తన ఉత్పత్తి రైతులు ఉన్నారని చెప్పారు. పంటలు సాగు చేసే వారి కన్నా విత్తనోత్పత్తి చేసే రైతులు 30 నుండి 40 శాతం అధిక ఆదాయాన్ని పొందుతున్నారని వెల్లడించారు. దాదాపు 8 లక్షల ఎకరాల్లో వివిధ పంటల విత్తనోత్పత్తి జరుగుతూ, రాష్ట్రంతో పాటు, దేశ అవసరాలు తీర్చే స్థాయికి ఎదిగిందని పేర్కొన్నారు.

# చాకలి ఐలమ్మ పోరాటాల జీవితం భవిష్యత్‌తరాలకు స్ఫూర్తి

## రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రి పొన్నం ప్రభాకర్

**హహైదరాబాద్ (రవీంద్రభారతి), సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** ఆనాడు భూమికోసం, విముక్తికోసం, నిజాం నిరంకుశ రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణ పోరాటయోధురాలు చేసిన పోరాటాలు, జీవితం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిదాయకమని తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖల మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వీరపల్లి శంకర్ అధ్యక్షతన గురువారం మధ్యాహ్నం రవీంద్రభారతి ప్రధాన మందిరంలో రాష్ట్ర ప్రభుత్వపరంగా జరిగిన వీరనారి చాకలి (చిట్యాల) ఐలమ్మ 129వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథులుగా విచ్చేసిన మంత్రులు పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక, పర్యాటక, ఎక్సైజ్, క్రీడాశాఖల మంత్రి జూపల్లి కృష్ణారావులు విశిష్ట అతిథులు రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ కె.కోదండరామ్, బస్వరాజు సారయ్య, బిసి కమిషన్ ఛైర్మన్ జి.నిరంజన్, కమిషనర్ బాల మాయాదేవి, చాకలి ఐలమ్మ మనవరాలు శ్వేత ఇతర కుటుంబసభ్యులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులు అర్పించి ప్రసంగించారు. పొన్నం మాట్లాడుతూ ఇటీవలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చారిత్రాత్మక కోఠి మహిళా విశ్వవిద్యాలయానికి చాకలి ఐలమ్మ పేరుపెట్టి క్యాబినెట్ ఆమోదంతో జీఓ తీసుకు రావడమూ జరిగిందని, అలాగే ఐలమ్మ మనవరాలు శ్వేతమ్మకు మహిళా కమిషన్ సభ్యురాలిగా ఇవ్వడం జరిగిందని గుర్తుచేశారు. తెలంగాణ రాష్ట్రంలో కులగణన తప్పక చేస్తామని, తదనుగుణంగా తీర్మానంచేసి నిధులు మంజూరు చేశామని చెప్పారు. అలాగే బిసి కమిషన్‌ను ఏర్పాటు చేసుకున్నామని, రాష్ట్రంలో బలహీన వర్గాల కోసం అన్ని కార్యక్రమాలు చేపడతామని అన్నారు.

ఎక్కడా, ఎప్పుడూ బిసిలకు అన్యాయంచేసే ఆలోచన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి లేదని పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బలహీనవర్గాల తల్లిదండ్రులు మనం తిన్నా తినకపోయినా పిల్లలను తప్పక చదివించాలని, మన కులవృత్తులు కూడా ఆధు నీకరణ అయ్యాయని, పిల్లలు మంచిగా చదివితేనే మనజాతికి భవిష్యత్తు ఉంటుందని స్పష్టం చేస్తూ చదువు విషయంలో ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని హితవుపలికారు. చివరిగా భవిష్యత్తులో రాజకీయ, ఆర్థిక, సామాజిక ఐక్యతతో బిసిలంతా ముందుకు రావాలని సూచించారు.



వీరనారి చాకలి ఐలమ్మ 129వ జయంతి సభలో ప్రసంగిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్

మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఐలమ్మ స్ఫూర్తిప్రదాత, సాయుధ పోరాటంలో దశ దిశ నిర్దేశంచేసి నిజాం నిరంకుశ పాలన విముక్తి కోసం పోరాటంచేసి యావత్ పీడితవర్గాలకు అండగా ఉద్యమం చేసిన వీరవనిత అని ఘననివాళులు అర్పించారు. ఐలమ్మ ప్రభుత్వం తరఫున ఎన్ని చేసిన తక్కువేనని అభిప్రాయపడ్డారు. ఏ కష్టం వచ్చినా రైతులు, విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవాలనుకునేవారు చనిపోవడం కాదు పోరాటం అంటే ఏమిటో ఐలమ్మ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ఎక్కడ అన్యాయం జరిగినా ధైర్యంగా పోరాడాలన్నారు. చాకలి ఐలమ్మ లాంటి వారిని స్ఫూర్తిగా తీసుకొని తెలంగాణను ప్రగతిపథంలో నడిపిస్తామని హామీనిచ్చారు.

# ప్రవాసీ ప్రజావాణి ప్రత్యేక కౌంటర్

## నేడు ప్రారంభించనున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 26, ప్రభాతవార్త :** బేగంపేట లోని మహాత్మా జ్యోతీబాపూలే ప్రజాభవన్‌లో గల్ఫ్‌కార్మికులు,ఎన్నారైల కోసం ప్రవాసీ ప్రజావాణీ ప్రత్యేక కౌంటర్‌ను ఉదయం గం 10లకు రవాణా మరియూ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు.ఈ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ తో పాటు రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ఎమ్మెల్సీ ,పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్,పలువురు ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలు హాజరు కానున్నారు. గల్ఫ్ సమస్యలు,పరిష్కారం కోసం శుక్రవారం నుంచి ప్రవాసీ ప్రజావాణీ ప్రత్యేక కౌంటర్ ద్వారా పరిష్కరించనున్నారు.గల్ఫ్ సమస్యల పరిష్కారం కోసం ఏమైనా సమస్యలుంటే శుక్రవారం నుంచి ఈ కౌంటర్ ను ఉపయోగించుకోవాల్సి ఉంటుంది.ప్రతి బుధవారం,శుక్రవారాల్లో ప్రవాసీ ప్రజావాణీ ప్రత్యేక కౌంటర్ నిర్వహించనున్నారు.ఈ అవకాశాన్ని గల్ఫ్ సమస్యల పరిష్కారం కోసం ఉపయోగించుకోవాలని ప్రజావాణీ అధికారులు తెలియజేసారు.

# ఆంధ్రకు జి ఆదిశేషగిరిరావు, మోహన్ ముళ్లపూడి, పెద్దిరాజు రూ.25లక్షల విరాళం

ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఇటీవల భారీ వర్షాల వల్ల వరదలు రావడం జరిగింది. ముఖ్యంగా విజయవాడలోని బుడమేరు పొంగడంతో భారీ నష్టం వాటిల్లింది. అయితే వరద బాధితుల సహాయార్థం ఇప్పటికే ఎందరో సినీ, ఇతర రంగా ప్రముఖులు అండగా నిలిచారు. ఇప్పుడు ఎఫ్ఎన్‌సిసి తరపున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడుని కలిసి రూ.25 లక్షల విరాళాన్ని అందచేసిన ప్రెసిడెంట్ జి ఆదిశేషగిరిరావు, సెక్రటరీ మోహన్ ముళ్లపూడి, జాయింట్ సెక్రటరీ పెద్దిరాజు. ప్రెసిడెంట్ జి. ఆదిశేషగిరిరావు మాట్లాడుతూ, ప్రకృతి విపత్తులు



సంభవించినా ప్రతిసారి ఎఫ్ఎన్‌సిసి క్లబ్ సహాయ కార్యక్రమాలలో ముందు ఉంటుందని తెలియచేశారు. ఈ సందర్భంగా సెక్రటరీ మోహన్ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్‌లో గానీ, తెలంగాణలో కాని ఎలాంటి విపత్తు వచ్చినా ఎఫ్ఎన్‌సిసి తరపున సహాయం గతంలో చేశాం ఇప్పుడు, ఎప్పుడు చేయడానికి ముందుంటాం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుని కలిసి రూ.25 లక్షలు, తెలంగాణ ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిని కలిసి రూ.25 లక్షలు విరాళం ఇవ్వడం జరిగింది. అదేవిధంగా రెండు రాష్ట్రాల ప్రభుత్వాలు ఫిలిం నగర్ క్లబ్‌కి చాలా అండగా నిలబడుతున్నాయి. అందుకుగానూ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులకు కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాము. ఎఫ్.ఎన్.సిసి ఎప్పుడు ఇలాంటి సహాయ కార్యక్రమాల్లో ముందుంటుంది అని తెలియచేశారు. ఈ సందర్భంగా వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకు వచ్చిన ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ సభ్యులను రెండు రాష్ట్రాల సిఎంలు అభినందించారు.


# 'వేట్టయన్-ద హంటర్' ప్రివ్యూ విడియో..

సూపర్‌స్టార్ రజినీకాంత్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం 'వేట్టయన్-ది హంటర్'. టి.జె.జ్ఞానవేల్ దర్శకత్వంలో ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ సంస్థ బ్యానర్‌పై సుభాస్కరన్ ఈ సినిమాను నిర్మించారు. దసరా సందర్భంగా అక్టోబర్ 10న రిలీజ్ అవుతుంది. ఈ నేపథ్యంలో వేట్టయన్-ద హంటర్ చిత్రానికి సంబంధించిన ప్రివ్యూ పేరుతో చిత్ర యూనిట్ విడియోను విడుదల చేసింది. ఇంతకీ ఈ ప్రివ్యూ విడియోలో ఏముందనే వివరాల్లోకి వెళితే.. పోలీస్ డిపార్ట్‌మెంట్‌లోని టాప్ మోస్ట్ సీనియర్ ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌ల ఫొటోలు చూపిస్తూ, ఈ ఆఫీసర్స్ ఎవరో మీకు తెలుసా! అని సత్యదేవ్ అడుగుతారు. వీళ్ల పేరు మోసిన ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ అని ట్రెనింగ్‌లోని ఓ ఆఫీసర్ సమాధానం చెబుతారు. ఈ దేశంలో లక్షలాది మంది పోలీసులున్నారు. కానీ వీళ్లని మాత్రం చూడగానే గుర్తుపడుతున్నారంటే? అదెలా సాధ్యం అని మళ్లీ ప్రశ్నవేయగా, ట్రెనింగ్ తీసుకుంటోన్న మరో లేడీ ఆఫీసర్ మోస్ట్ డేంజరస్ క్రిమినల్స్ న భయపడకుండా ఎన్‌కౌంటర్స్ చేయడం వల్ల వీళ్లు హీరోస్ అయ్యారు అని సమాధానం చెబుతుంది. మధ్య మధ్యలో మన కథానాయకుడు వేట్టయన్ తన డ్యూటీలో ఎంత పవర్‌ఫుల్‌గా వ్యవహరించారు. ఎనకౌంటర్స్ ఎలా చేశారనే సన్నివేశాలను చూపిస్తూ వచ్చారు. మనకు ఎస్.పి. అనే పేరు మీద ఒక యముడొచ్చి దిగినాడు అని నేరస్థులు రజినీకాంత్ అంటే భయపడుతుంటారు. విలన్స్ వేట్టయన్ పేరు చెబితేనే హడలిపోతుంటారు. డీల్ చేయడానికి భయపడుతుంటారు. రౌడీయిజం పేరు చెప్పి ప్రజల్ని ఇబ్బందులు పెడుతున్న వారిని వేట్టయన్ వేటాడుతుంటాడని ప్రివ్యూ సన్నివేశాల్లో చూపిస్తూ వచ్చాయి. ఇక ఫహద్ ఫాజిల్, దుసారా విజయన్, ప్రతినాయకుడిగా నటించిన రానా దగ్గుబాటి, అభిరామి, మంజు వారియర్ పాత్రలను పరిచయం చేశారు. అసలు వీళ్ల పాత్రలకు, వేట్టయన్‌కు ఉన్న సంబంధం ఏమిటి? ఎన్‌కౌంటర్ స్పెషలిస్ట్‌గా ఎంతో గొప్ప పేరు సంపాదించుకున్న వేట్టయన్ జీవితంలో ఎలాంటి పరిస్థితులను ఎదుర్కొన్నారనే విషయాలు తెలుసుకోవాలంటే వేట్టయన్ - ద హంటర్ సినిమా చూడాల్సిందేనంటున్నారు మేకర్స్. బ్లాక్ బస్టర్ చిత్రాలు 2.0, దర్బార్, లాల్ సలామ్ వంటి చిత్రాల తర్వాత రజినీకాంత్, లైకా ప్రొడక్షన్‌కలయికలో రాబోతున్న సినిమాఇది. అలాగే పేట, దర్బార్, జైలర్ చిత్రాలకు ఫుల్ స్టాపింగ్ ట్యూన్ అందించి మెప్పించిన మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్



రవిచందర్ నాలుగోసారి సంగీతం అందించిన సినిమా కావడంతో వేట్టయన్-ద హంటర్‌పై భారీ అంచనాలు నెలకొన్నాయి. రజినీకాంత్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న వేట్టయన్-ద హంటర్ చిత్రంలో బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఇందులో కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇంకా ఈ చిత్రంలో మంజు వారియర్, ఫహద్ ఫాజిల్, రానా దగ్గుబాటి, రితికా సింగ్, దుషరా విజయన్, రోహిణి, అభిరామి తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# 'పొట్టేల్' పోస్టర్ రిలీజ్



యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల లీడ్ రోల్స్‌లో సాహిత్ మోత్ఖూరి డైరెక్ట్ చేస్తున్న పొట్టేల్ రూరల్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే ఫ్రెష్ అండ్ మాసెస్ట్ నొవల్ కాన్సెప్ట్ మూవీ. ఈ చిత్రంలో అజయ్ ఇంపార్టెంట్, పవర్ ఫుల్ రోల్ పోషిస్తున్నారు. అజయ్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియచేస్తూ, మేకర్స్ అతనిని ఫెరోషియస్ అవతార్‌లో చూపిస్తూ బ్రాండ్ న్యూ పోస్టర్‌ను విడుదల చేశారు. షర్ట్, లుంగీ ధరించి జీప్‌పై కూర్చొని పవర్ ఫుల్‌గా కనిపించారు అజయ్. అతని సాల్ట్ అండ్ పెప్పర్ లుక్, ఇంటెన్స్ లుక్స్ క్యారెక్టర్ ఎగ్రెసన్‌ని ప్రజెంట్ చేస్తున్నారు. నిసా ఎంటర్‌టైన్‌మెంట్స్ పై నిశాంక్ రెడ్డి కుడితి, ప్రజ్ఞ సన్నిధి క్రియేషన్స్‌పై సురేష్ కుమార్ సడిగే నిర్మిస్తున్న ఈ సినిమా దసరా కానుకగా విడుదల కానుంది. ఈ ప్రాజెక్ట్ ఇప్పటికే ఆకట్టుకునే పోస్టర్‌లు, సూపర్ హిట్ పాటలు, టీజర్‌తో స్ట్రాంగ్ బజ్‌ని సృష్టించింది. ఈ చిత్రానికి మోనిష్ భూపతి రాజు సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. కార్తీక శ్రీనివాస్ ఎడిటర్. నార్ని శ్రీనివాస్ ఆర్ట్ డైరెక్టర్. నటీనటులు: యువ చంద్ర కృష్ణ, అనన్య నాగళ్ల, అజయ్, ప్రియాంక శర్మ, తనస్వి చౌదరి, నోయల్ సీన్, చత్రపతి శేఖర్, శ్రీకాంత్ అయ్యంగార్, జీవన్, రియాజ్, విక్రమ్.



నయన తార నయా లుక్

# 'గ్యాంగ్ స్టర్' రిలీజ్ తేదీ పోస్టర్

చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంచన్ హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా గ్యాంగ్ స్టర్. ఈ చిత్రంలో అభినవ్ జనక్, అడ్ల సతీష్ కుమార్, సూర్య నారాయణ తదితరులు ఇతర పాత్రల్లో కనిపించనున్నారు. వైల్డ్ వారియర్ ప్రొడక్షన్స్‌లో రవి, నరసింహా సమర్పణలో చంద్రశేఖర్ రాథోడ్ దర్శకత్వం వహిస్తున్న గ్యాంగ్ స్టర్ సినిమా అక్టోబర్ 25న గ్రాండ్‌గా ప్రపంచవ్యాప్తంగా థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. తాజాగా ఈ చిత్ర విడుదల తేదీ పోస్టర్‌ని సాయి మాధవ్ బుర్ర విడుదల చేశారు. సాయిమాధవ్ బుర్రా మాట్లాడుతూ, సినిమాలో టీజర్, ట్రైలర్ ఇంకా పోస్టర్స్ అద్భుతంగా ఉన్నాయి. ఈ సినిమాకి కష్టపడ్డ ప్రతి ఒక్కరిని విజయం వరించాలని కోరుకుంటున్నాను అన్నారు.

నటుడు అభినవ్ జనక్ మాట్లాడుతూ, రెండు గ్యాంగ్స్ మధ్య వార్‌ను మా డైరెక్టర్ చంద్రశేఖర్ ఆకట్టుకునేలా డిజైన్‌చేశాడు. ప్రతి సీన్ రిచ్‌గా ఉంటుంది. ఈచిత్రంలో నేనొక ఇంపార్టెంట్ రోల్ ప్లే చేశాను. గ్యాంగ్ స్టర్ మా అందరికీ మంచి పేరు తెచ్చే సినిమా అవుతుంది అన్నారు. డిస్ట్రిబ్యూటర్




అచ్చిబాబు మాట్లాడుతూ సినిమా చాలా అద్భుతంగా వచ్చింది. ఇక రిలీజ్ అయిన టీజర్, ట్రైలర్‌తో సినిమాపై బజ్ మరింతగా పెరిగింది. అక్టోబర్ 25న విడుదలయ్యే సినిమాని మీరంతా ఆశీర్వదించాలని కోరుకుంటున్నా. హీరో, దర్శక నిర్మాత చంద్రశేఖర్ రాథోడ్ మాట్లాడుతూ, సినిమా అంటే నాకు చాలా ఇష్టం. అన్నపూర్ణ స్టూడియోస్ డిఎఫ్‌టి కోర్స్ చేశాను. దిల్ రాజు ట్రైలర్ చూసి బాగుందన్నారు. మా సినిమా తేదీ ప్రచార చిత్రాన్ని విడుదల చేసిన మా సాయి మాధవ్ బుర్రాకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిర్మాత బోగేంద్ర గుప్తా, సాయిమాధవ్ బుర్రా డిస్ట్రిబ్యూటర్ అచ్చిబాబు ఎం అతిథులుగా పాల్గొన్నారు. నటీనటులు: చంద్రశేఖర్ రాథోడ్, కాశ్వీ కాంఛన్, అభినవ్ జనక్, అడ్ల సతీష్ కుమార్, సూర్యనారాయణ తదితరులు.

# 'శర్వా 37' కేరళ షూటింగ్ షెడ్యూల్ పూర్తి

చార్మింగ్ స్టార్ శర్వానంద్ 37వ మూవీ శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. సామజవరగమనతో బ్లాక్ బస్టర్ అందించిన రామ్ అబ్బరాజు దర్శకత్వంలో అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర ఎకె ఎంటర్‌టైన్‌మెంట్స్ రామబ్రహ్మం సుంకర ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తాజాగా టీం 10 రోజుల పాటు జరిగిన కేరళ షూటింగ్ షెడ్యూల్ పూర్తి



చేసింది. ఈషెడ్యూల్‌లో సాంగ్, ఫైట్ సీక్వెన్స్‌తోపాటు కీలక సన్నివేశాలని చిత్రీకరించారు. శర్వా, సాక్షి వైద్య డైనమిక్ పెర్ఫార్మెన్స్‌లతో బృందామాస్టర్ కొరియోగ్రఫీలోసాంగ్‌ని షూట్‌చేశారు. దీంతోపాటు పృథ్వీ మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన ఎక్సయిటింగ్ ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరించారు.అలాగే ప్రధాన నటీనటులపై కొన్ని కీలక సన్నివేశాలు షూట్ చేశారు. శర్వా37 టైటిల్ అండ్ ఫస్ట్‌లుక్ త్వరలో విడుదలచేయనున్నారు మేకర్స్. హిలేరియస్ రైడ్‌గా రూపొందుతున్న ఈ చిత్రంలో శర్వానంద్‌కు జోడిగాసాక్షివైద్య, సంయుక్త హీరోయిన్స్‌గా నటిస్తున్నారు. టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు.

# 'మిస్టర్ సెలెబ్రిటీ' రిలీజ్ డేట్ పోస్టర్ లాంచ్

ప్రస్తుతం కొత్త కాన్సెప్ట్‌లనే ఆడియెన్స్ ఎక్కువ ఆదరిస్తున్నారు. నవతరం తీస్తున్న చిత్రాలకు తెలుగు ఆడియెన్స్ ఫిదా అవుతున్నారు. ఈ క్రమంలోనే సుదర్శన్ పరుచూరి మిస్టర్ సెలెబ్రిటీ అనే చిత్రంతో హీరోగా పరిచయం కాబోతున్నాడు. ఆర్‌పి సినిమాస్ బ్యానర్ మీద చిన్న రెడ్డయ్య, ఎన్.పాండు రంగారావు నిర్మాతలుగా రాబోతోన్న ఈ మూవీకి చందిన రవి కిషోర్ దర్శకత్వం వహించారు. ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్, శ్రీదీక్ష, నాజర్, రఘుబాబు వంటి వారు ముఖ్య పాత్రలను పోషించారు. ఇది వరకు మిస్టర్ సెలెబ్రిటీ నుంచి రిలీజ్ చేసిన పోస్టర్, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టు కున్నాయి. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్ పోస్టర్‌ను పరుచూరి గోపాల కృష్ణ రిలీజ్ చేశారు. అక్టోబరు 4న ఈ చిత్రం రానుందని ప్రకటించారు. అనంతరం పరుచూరి గోపాల కృష్ణ మాట్లాడుతూ, మా మనవడు పరుచూరి సుదర్శన్ నటించిన మిస్టర్ సెలెబ్రిటీ అక్టోబర్ 4న రాబోతోంది. మమ్మల్ని ఆదరించినట్లుగానే మా మనవడ్ని కూడా ఆదరిస్తారని కోరుకుంటున్నాను. కొత్త దర్శకుడైనా కూడా సినిమాను బాగా తీశారు. ఈ చిత్రం అందరినీ ఆకట్టుకునేలా ఉంటుంది. అక్టోబర్ 4న తప్పకుండా మిస్టర్ సెలెబ్రిటీ సినిమాను చూడండి అని కోరారు. పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, మమ్మల్ని ప్రేక్షకులు ఈ నలభై యేళ్లుగా ఆదరిస్తూనే ఉన్నారు.




ఇప్పుడు మా మనవడు పరుచూరి సుదర్శన్ అక్టోబర్ 4న మిస్టర్ సెలెబ్రిటీ ద్వారా ఆడియెన్స్ ముందుకు రాబోతున్నాడు. ఈ చిత్రాన్ని నిర్మాతలు ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా గొప్పగా నిర్మించారు. దర్శకుడు అద్భుతంగా సినిమాను తీశారు. మా మనవడ్ని ఆదరించి ఈ సినిమాను విజయవంతం చేయండి అని కోరారు. తారాగణం: వరలక్ష్మి శరత్ కుమార్, సుదర్శన్ పరుచూరి, శ్రీ దీక్ష, నాజర్, రఘు బాబు తదితరులు.

# తెలుగు డబ్బింగ్ 'కిల్'

ఈ యేడాది బాలీవుడ్ బ్లాక్ బస్టర్స్‌లో ఒకటిగా నిలిచిన కిల్ ఏ స్థాయిలో ప్రేక్షకులను మెప్పించిందో చూశాం. ట్రెన్‌లో ఒక రాత్రి జరిగే దొంగతనాన్ని ఆధారంగా చేసుకుని రూపొందించిన ఈ వయొలెంట్ డ్రామా తెలుగు, తమిళ భాషల్లో రీమేక్ రాబోతోందనే వార్త గట్టిగా తిరుగుతోంది. లారెన్స్ హీరోగా రాక్షసుడు ఫేమ్ రమేష్ వర్మ దర్శకత్వంలో భారీ బడ్జెట్‌తో ప్లాన్ చేశారని వినిపించింది. కాంబోకి సంబంధించిన ప్రకటన వచ్చింది కానీ అది కచ్చితంగా కిల్ రీమేకని చెప్పలేదు. అయితే హక్కులు కొన్న మాట మాత్రం వాస్తవమే. ఈ విషయాన్నలా ఉంచితే ఇటీవలే కిల్ హాట్ స్టార్‌లో వచ్చింది. ఒరిజినల్ వెర్షన్ అలాగే ఉంటే ఇబ్బందిలేదు. కానీ తాజాగా తెలుగులో డబ్బింగ్ చేసి దాని ఆడియోని జత చేయడంతో హిందీ రాని జనాలకు శుభ్రంగా చక్కని క్వాలిటీతో కిల్ చూసే అవకాశం దొరికింది. ఒకపక్క రీమేక్ ఏర్పాట్లు జరుగుతుంటే ఇలా అనువాదం చేయడం ఏంటని మూవీ లవర్స్ ఆశ్చర్యపోతున్నారు. గతంలో చిరంజీవి గాడ్ ఫాదర్ ప్రకటించి నప్పుడు దాని అసలు మలయాళం లూసిఫర్ తెలుగు డబ్‌తో పాటు అందుబాటులో ఉంది. షూటింగ్ జరుగుతున్న టైంలోనూ టీమ్ పట్టించుకోలేదు. దీంతో ఫ్యాన్స్‌తో సహా ఎందరో మోహన్‌లాల్ వెర్షన్ చూసేశారు. ఇప్పుడదే తరహాలో కిల్ కూడా రావడం కంటెంట్ మీద ఎగ్జైట్‌మెంట్ తగ్గించేస్తుంది. ముందే చేసుకున్న ఒప్పందంప్రకారమే అలా చేసి ఉంటారు ఇలాంటి విషయాల్లో నిర్మాతలు



జాగ్రత్తగా ఉండడం అవసరం. అందుకే మలయాళంప్రొడ్యూసర్లు తమ సినిమాను వేరే భాషల వాళ్లు కొంటారని నమ్మకం ఉంటేనే రైట్స్‌ని అట్టిపెట్టుకుంటున్నారు. లేదంటేఅన్ని భాషల డబ్బింగ్ హక్కులు ఓటిటికి అమ్మేస్తున్నారు. ఫహద్ ఫాసిల్ ఆవేశం తెలుగులో అందుబాటులో లేకపోవడానికి కారణం ఇదే.

# ఫ్యామిలీ ఎంటర్‌టైన్ మూవీ 'సత్యం సుందరం'

హీరో కార్తీ, అరవింద్ స్వామి లీడ్ రోల్స్‌లో రాబోతున్న హోల్సమ్ ఎంటర్‌టైనర్ సత్యం సుందరం. 96 ఫేమ్ సి ప్రేమ్ కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు. 2డి ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై సూర్య, జ్యోతిక నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రమోషనల్ కంటెంట్‌కి చాలా మంది రెస్పాన్స్ వచ్చింది. ఏషియన్ సురేష్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రాన్ని తెలుగులో రిలీజ్ చేస్తున్నారు. సెప్టెంబరు 28న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో డైరెక్టర్ సి ప్రేమ్ కుమార్ సినిమా విశేషాలను పంచుకున్నారు.

**96 తర్వాత మీ నుంచి వస్తున్న సత్యం సుందరం కథపరంగా ఎలాంటి వైవిధ్యం ఉంటుంది?**

96 లవ్ స్టోరీ. సత్యం సుందరం ఫ్యామిలీ డ్రామా. కార్తీ, అరవింద్ స్వామి క్యారెక్టర్స్ మధ్య ఒక నైట్‌లో జరిగే కథ. వాళ్ల మధ్య అనుబంధం ఏమిటీ? ఆ ఒక్క నైట్‌లో వారి మధ్య ఎలాంటి మానసిన సంఘర్షణ జరిగిందనేది హోల్ స్టోరి.

**ఈ కథని ముందుగా నవలగా రాసిన తర్వాత స్క్రీన్ ప్లే చేశారని విన్నాం? అది స్క్రీన్ పైకి తీసుకురావడంలో ఎంతవరకూ సక్సెస్ సాధించారని భావిస్తున్నారు?**

ఒక ఆర్ట్‌ని చేయడంలో సక్సెస్, ఫెయిల్యూర్ గురించి ఆలోచించను. ఇట్ ఈజ్ ఎన్ ఆర్ట్ దటాల్స్. వర్క్ చేస్తున్నప్పుడు మనకి హ్యాపీనెస్‌ని ఇచ్చిందా? ఆసక్తిని కలిగించిందా? ఆర్టిస్టులు ఎక్సయిటెడ్‌గా ఉన్నారా లేదా అనేది చూస్తాను. నేను తృప్తిగా ఉంటేనే సినిమాని తీయగలను. కార్తీ అరవింద్ స్వామి లాంటి మంచి యాక్టర్స్‌ని కన్విన్స్ చేయగలను.

**కార్తీ, అరవింద్ స్వామీ మీ ప్రైమరీ ఛాయిస్ నా?** కార్తీ, అరవింద్ స్వామీ ఇద్దరిలో ఎవరు అంగీకరించకపోయినా ఈ సినిమా చేసేవాడిని కాదు. ఇలా ఎందుకు చెబుతున్నానో సినిమా చూసినప్పుడు మీకు అర్థమవుతుంది.

**ప్రొడ్యూసర్‌గా సూర్య నుంచి ఎలాంటి సపోర్ట్ ఉంది?**

సూర్యకి సినిమా అంటే చాలా పాషన్. మంచి సినిమాలు చేయాలనే తపనతో ఉంటారు. ఈ కథ ఆయనకి చాలా నచ్చింది. ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమాని నిర్మించారు.

**సత్యం సుందరం మ్యూజిక్ గురించి?**

96 సినిమాకి పని చేసే మ్యూజిక్ డైరెక్టర్. కెమెరామ్యాన్, ఎడిటర్ ఈ సినిమాకీ పని చేశారు. మేమంతా ఫ్రెండ్స్. ఇది నాకు బిగ్ స్ట్రెంత్. గోవింద వసంత 96కి ఎంత మంచి మ్యూజిక్ ఇచ్చారో అందరికీ తెలుసు. సత్యం సుందరం సినిమాకి కూడా అంతే అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. సినిమా మ్యూజికల్ ట్రీట్‌లా ఉంటుంది.

**సత్యం సుందరం తెలుగు ప్రేక్షకులని ఎంతలా ఆకట్టుకుంటుంది?**

తెలుగు వెర్షన్ డబ్బింగ్ అద్భుతంగా వచ్చింది. సినిమా చూసిన ఫ్రెండ్స్ చాలా బావుందని చెప్పారు. సత్యం సుందరం మంచి ఫ్యామిలీ డ్రామా. తెలుగు ఆడియన్స్ ఎమోషనలీ చాలా స్ట్రాంగ్‌గా ఉంటారు. ఈ జోనర్‌ని చాలా ఇష్టపడతారు. సత్యం సుందరం తెలుగులో హోం గ్రౌండ్‌లా ఉంటుంది.



# ఆరు కోట్లు ఆస్తి విరాళం ఇచ్చిన నారీమణులు



తెనాలికి చెందిన మహిళామణులు ఆదర్శవంతమైన బాట పట్టారు. ఒకటి కాదు రెండు కాదు.. ఆరుకోట్ల విలువైన ఆస్తిని నిస్వార్థంగా ప్రభుత్వానికి అప్పగించారు. ఆరు దశాబ్దాల కిందట ఏ లక్ష్యంతో అయితే దాన్ని కొన్నారో అదే లక్ష్యంతో కొనసాగించాలని మాత్రమే కోరుతున్నారు ఆ మహిళా మూర్తులు. సాధారణంగా ప్రభుత్వం నుంచి అందాల్సిన పథకాలు, మన ప్రాంతంలో కల్పించాల్సిన మౌలిక సదుపాయాలు. వీటి గురించి ఆలోచిస్తాం. దీనికి భిన్నంగా గుంటూరు జిల్లా తెనాలికి చెందిన మహిళలు ప్రభుత్వానికి రూ.6 కోట్ల ఆస్తిని ఎదిరిచ్చారు. బదులుగా అది మహిళాభ్యున్నతికై ఉపయోగపడాలని వారు కోరుకున్నారు. ఆరు దశాబ్దాల కిందట పట్టణంలోని వైద్యులు, న్యాయవాదులు, అధ్యాపకులు, విద్యావేత్తలు, చైతన్యవంతులైన గృహిణులు సుమారు 100 మంది కలిసి తమందరికీ వేదికగా మహిళా మండలిని ఏర్పాటు చేయాలనుకున్నారు. తలా కొంత మొత్తం వేసుకుని, మరికొందరు మహిళా దాతల నుంచి విరాళాలు సేకరించి 1967లో తెనాలి నడిబొడ్డున 514 గజాల స్థలాన్ని కొనుగోలు చేసి మహిళా మండలి పేరుతోనే రిజిస్టర్ చేయించి భవనం నిర్మించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధురాలు దుర్గాబాయి దేశ్‌ముఖ్ 1969లో ఈ భవనాన్ని ప్రారంభించారు. డాక్టర్ చలసాని ఝాన్సీ వాణి, బోయపాటి సుభద్రాదేవి అధ్యక్ష కార్యదర్శులుగా నాడు మహిళల కోసం మొదలైన కార్యక్రమాలు అర్థ శతాబ్దానికిపైగా కొనసాగాయి. మహిళలకు ప్రత్యేక గ్రంథాలయం ఏర్పాటు చేయడంతోపాటు ఉచిత వైద్య శిబిరాలు, కుట్టు శిక్షణ కేంద్రాలు, శాస్త్రీయ నృత్య, సంగీత శిక్షణ.. వంటి కార్యక్రమాల్ని నిర్వహిస్తూ వచ్చారు. ప్రతి నెలా సమావేశాలు ఏర్పాటు చేసుకుని మహిళల్లో చైతన్యం తీసుకువస్తూ, వారికి మేమున్నామనే భరోసా ఇచ్చేవారు. అవగాహన కార్యక్రమాలపై తీర్మానాలు చేసుకుని వాటిని అమలు చేసేవారు.

మరింత మేలు జరగాలని ... మహిళా మండలి ఏర్పాటైన నాటి నుంచి సభ్యురాలిగా ఉన్న డాక్టర్ ముద్దన కస్తూరిబాయి 20 ఏళ్ల క్రితం అధ్యక్షురాలయ్యారు. మహిళలు ముందడుగు వేసేలా అనేక కార్యక్రమాలు చేపట్టారు. సభ్యుల్లో చాలామంది మరణించటం, మిగిలినవారు వయోభారంతో క్రియాశీలకంగా లేకపోవడంతో ఇటీవల కార్యక్రమాలు నెమ్మదించాయి. దాంతో మహిళా మండలి భవనం తమ పర్యవేక్షణలో ఉండేకంటే ప్రభుత్వానికి అందిస్తే మహిళలకు మరింత మేలు జరుగుతుందన్న ఆలోచనను సభ్యుల ముందు ఉంచారు కస్తూరిబాయి. వారందరి సమ్మతితో తీర్మానం ద్వారా తాను హక్కులు పొంది.. మహిళా మండలి వేదికగా స్థానిక శాసనసభ్యులు, రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ సమక్షంలో పత్రాలపై సంతకాలు చేసి కార్యదర్శి కొసరాజు ఝాన్సీ కుమారితో కలిసి మహిళా మండలి భవతిని ప్రభుత్వానికి అప్పగించారు. ప్రస్తుత ప్రభుత్వ ఆధ్వర్యంలో తమ దానానికి న్యాయం, మహిళలకు మంచి జరుగుతాయన్న నమ్మకంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతారు కస్తూరిబాయి. తమ దాతృత్వంతో దేశం నలుమూలలనుంచీ ప్రశంసలు అందుకుంటున్నారు ఈ తెనాలి మహిళలు. □

# ఆమె జీవితం దివ్యాంగులకు ఆదర్శం



**పోలియో కారణంగా మూడేళ్లకే.. అనిత రెండు కాళ్లు, ఒక చేయి చచ్చుపడ్డాయి. అప్పటికి ఓనమాలైనా దిద్దలేదామె! కానీ విద్యతోనే స్వతంత్రం, గౌరవమని భావించింది ఆమె తల్లి. అందుకే ఆ చిన్నారిని చదువుకు దూరం కానివ్వలేదు. ఆమె కూడా అమ్మమాట విని చదువులమ్మగా మారారు. నేడు ఓ విశ్వవిద్యాలయానికి ఉపకులపతిగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు అనిత! ఇదెలా సాధ్యమైందో ఆమె చెబుతున్నారిలా..**

మూడేళ్లకే నా పోలియో సమస్య బయటపడింది. అప్పుడే చెన్నైలో కాళ్లు, చేతికి శస్త్రచికిత్స చేశారు. అయిదేళ్లకు మరోసారి, పన్నెండేళ్లు వచ్చేసరికి నాలుగుసార్లు కాళ్లకు శస్త్రచికిత్సలు అయ్యాయి. ఆపరేషన్ చేసినప్పుడల్లా ఆసుపత్రిలో, ఇంట్లో మూడేసి నెలలు విశ్రాంతి తీసుకోవాల్సి వచ్చేది. దాంతో బడికి రెగ్యులర్‌గా వెళ్లే పరిస్థితి లేదు. ఇంటి దగ్గరే చదివించేది అమ్మ. శస్త్రచికిత్స తర్వాత కొన్నాళ్లు నడవగలిగినా.. తర్వాతి కాలంలో ఊత కర్ర, ఆపైన వాకర్ సాయం తీసుకోవాల్సి వచ్చింది. ఏడో తరగతి పరీక్షల్ని ప్రైవేటుగా రాసి పాసయ్యా. ఎనిమిదో తరగతి నుంచి స్కూల్‌కి వెళ్తుండేదాన్ని. పది ప్రథమ శ్రేణిలో పాసైన రోజు ఇంట్లో పండగ వాతావరణమే !

మాది అనంతపురం జిల్లాలోని పామిడి. నాన్న బి. ఆంజనేయులు గౌడ్, అమ్మ ప్రఫుల్ల. నలుగురు పిల్లల్లో నేను వేరు అని ఫీలవకుండా వాళ్లతో సమానంగా అమ్మ నాకు ఇంట్లో పనుల్నీ చెప్పేది. దివ్యాంగురాలిని, ఏ పనీ చేతకాదు అనుకోవద్దు. ఒకరిపైన ఆధారపడకు. మేం ఎప్పటికీ నీతోపాటు ఉండేలేం అని అమ్మ పదేపదే చెబుతూనే.. నీ జీవితం నీ చదువుపైనే ఆధారపడి ఉంది. ఆర్థికంగా నిలదొక్కుకోవాలి. స్వతంత్రంగా ఉండాలి అంటే చదువు కొనసాగాలి అంటుండేది. ఆ మాటలవల్ల కావొచ్చు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా చదువు కొనసాగించాను. పామిడిలో ఇంటర్, తిరుపతిలో బీకాం చేశా. పారిశ్రామిక రంగంలో మేనేజర్ కావాలని ఉండేది. ఎంబీఏ చేయాలని.. శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ (ఎస్కేయూ)లో ఎంబీఏ ప్రవేశానికి 1986లో పరీక్ష రాశా. దేశవ్యాప్తంగా వెయ్యి మంది పరీక్ష రాస్తే 12 మంది ఎంపికయ్యారు. వారిలో ఇద్దరమే అమ్మాయిలం. ఎంబీఏ తర్వాత కోల్‌కతాకు చెందిన ఓ సంస్థలో ఉద్యోగం, ఎస్కేయూలోనే అసిస్టెంట్ ప్రొఫెసర్.. నా ముందు రెండు అవకాశాలు. నా లక్ష్యం గురించి చెప్పినా అంత దూరం పంపడానికి అమ్మానాన్న ఒప్పుకోలేదు. దాంతో 1989లో టీచింగ్‌ను ఎంచుకున్నా. మొదట్లో ఇదో ఉద్యోగం అనుకునేదాన్ని. విద్యార్థులతో అనుబంధం ఏర్పడ్డాక ఈ వృత్తిలోని సంతృప్తి అనుభవమైంది. ఆపై బోధన సామర్థ్యాలను మెరుగుపర్చుకుంటూ వచ్చా.


**ఎముకలు విరిగినా...** 1995లో క్వాలిటీ ఆఫ్ వర్క్‌లైఫ్ ఇన్ కమర్షియల్ బ్యాంకర్స్ అనే అంశంపైన పిహెచ్‌డి చేశా. 2009లో ప్రొఫెసర్‌గా పదోన్నతి పొందా. కమ్యూనికేషన్ స్కిల్స్, హెచ్‌ఆర్, మార్కెట్ మేనేజ్‌మెంట్ అంశాల్ని బోధిస్తా. వర్సిటీలో 'మహిళా అధ్యయన కేంద్రం' మొదటి సంచాలకురాలిగా పనిచేశా. మహిళాచైతన్యంపై అనే సదస్సులు నిర్వహించాను.



వీటి ఫలితంగా ప్రభుత్వం ఇటీవల ఎస్కేయూకి ఇన్‌చార్జి ఉపకులపతిగా నియమించింది. 50 ఏళ్లు దాటాక మళ్లీ ఆరోగ్య సమస్యలు కిందపడ్డప్పుడు కాళ్ల ఎముకలు అయిదుసార్లు విరిగాయి. ఇలాంటి స్థితిలో ఉద్యోగం అవసరమా అన్నవాళ్లూ ఉన్నారు. కానీ అధైర్యపడలేదు. అమ్మ మాటల్ని గుర్తుచేసుకుని ముందుకు సాగా.

**ఎవరైనా సాధించగలరు! ...** మావారు శివకుమార్ వ్యాపారవేత్త. మాకో అబ్బాయి. ఇంజినీర్, దివ్యాంగులు బయటకు వెళ్లాల్సి వస్తే నడవగలమా, మెట్లు ఎక్కగలమా. అని ఆలోచిస్తాం. మహిళగానూ ఎక్కడికీ స్వేచ్ఛగా వెళ్లలేని పరిస్థితి. ఈ సమస్యల్ని తలచుకుని కూర్చుంటే గమ్యాన్ని చేరుకోలేం! వాటిని ముందే గుర్తించి అధిగమించే ప్రయత్నం చేయాలి. అందుకు ప్రణాళిక, సహనంతోపాటు పట్టుదల ఉండాలి.. నా జీవితం మహిళలు, దివ్యాంగులకు ఆదర్శంగా ఉండాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నా! □

# అందానికి స్ప్రే..



**అందం పరిరక్షణ అంత తేలికా ఏంటి? ఎంతో సమయం తీసుకుంటుంది. అందుకే విసిగిపోయి.. స్కిన్ కేర్‌ని పెద్దగా పట్టించుకోని అమ్మాయిలే ఎక్కువ. వాళ్లకి ఆ భారం తగ్గిస్తూ వచ్చినవే ఈ స్ప్రేలు.**

**తలంటుకు సమయం లేదా ..** తలస్నానం చేయడం ఒకెత్తయితే.. జుట్టుని ఆరబెట్టుకోవడం మరొకెత్తు కదూ. తగినంత సమయం లేదని చేయకపోతేనేమో ముఖ్యమైన వేడుకల్లో జిడ్డు తలతోనో, తడి కురులతోనో కనిపించాలి. ఏదైనా అందాన్ని తగ్గించేదే! అలాంటి సందర్భాల కోసం.. ఈ 'డ్రై' షాంపూ తెచ్చుకోండి. బాటిల్‌ని బాగా కుదిపి కాస్త దూరంలో ఉంచి పాయల్లో స్ప్రే చేయాలి. ఆపై తలపై మర్దన చేసి, దువ్వెనతో దువ్వితే సరి. జిడ్డు మాయమై అప్పుడే తలస్నానం చేసినట్టుగా శుభ్రమైన కురులు మీ సొంతమవుతాయి.



**మాయిశ్చరైజింగ్ సులువుగా..** ముఖాన్ని పట్టంచుకున్నట్టుగా చాలామంది అమ్మాయిలు చేతులు, పాదాలను పట్టించుకోరు. కొద్దికొద్దిగా క్రీమ్ తీసుకుంటూ చర్మంలోకి పూర్తిగా ఇంకిపోయేలా జాగ్రత్తగా రాయడం పెద్ద పనిలా తోస్తుంది మరి! పోనీ బాడీ స్ప్రే మాయిశ్చరైజర్ ప్రయత్నించండి. శరీరమ్మీద స్ప్రే చేసి, కాస్త మర్దన చేయడమే! ఇది త్వరగా శరీరంలోకి ఇంకుతుంది. ఎక్కువ సమయంమూ తీసుకోదు, కావాల్సిన తేమా అందుతుంది.

**అవాంఛిత రోమాలు మాయం! ....** ఎక్కువ రోజులు అవాంఛితరోమాలు పలకరించకుండా ఉంటాయని వ్యాక్స్‌ను ఎంచుకుంటాం. కానీ అది వేడిదైనా చల్లటిదైనా నొప్పి ఖాయం. దేజర్‌తోనేమో గాయాల భయం. పైగా తీసుకునే సమయమూ ఎక్కువే. తక్కువ సమయంలో ఫలితం చూపేలా ఉంటే బాగుండు అనిపిస్తోందా? అయితే హెయిర్ రిమూవల్ క్రీమ్ స్ప్రే ప్రయత్నించి చూడండి. దీన్ని సమస్య ఉన్నచోట స్ప్రే చేసి, కొంతసేపు వదిలేయాలి. ఆపై గోరువెచ్చని నీటితో కడిగేస్తే సరి పోతుంది. సమయాన్ని తగ్గిస్తూ.. పని సులువు చేస్తూ.. ఈ స్ప్రేలు భలేగున్నాయి. మీకు కావాల్సిందేదో ప్రయత్నించేయండి మరి. □

# నూడుల్స్ మసాలా పౌడర్

**ఇన్‌స్టంట్‌గా అప్పటికప్పుడు చేసుకునే వాటిల్లో నూడుల్స్ ఒకటి. ఇది చాలా రుచిగా ఉండి, మనందరికీ నచ్చుతుందంటే.. అందులో వేసే పొడి వల్లే కదా! ఆ పౌడర్‌ను ఇంట్లోనే చేసుకోవచ్చు. ఎలాగంటారా?**

ముందుగా.. ధనియాల పొడి 4 చెంచాలు, పంచదార పొడి, సోంపు, ఆనియన్ పౌడర్, ఆమ్‌చూర్ పౌడర్, మొక్కజొన్న పిండి, జీలకర్ర పొడి, కారం, గరంమసాలా, డ్రైజింజర్ పౌడర్, గార్లిక్ పౌడర్, మిరియా పొడి..ఇవన్నీ అర చెంచా చొప్పున పసుపు పావు చెంచా, రుచికి సరిపోయేంత ఉప్పు సిద్ధంగా ఉంచుకోవాలి. ఇక చేయడం ఎలాగంటే..ఒక పాత్రలో ధనియాల పొడి, జీలకర్రపొడి, కారం, గరంమసాలా, పసుపు వేసి కలపాలి. అందులో.. డ్రైజింజర్ పౌడర్, గార్లిక్ పౌడర్, ఆనియన్ పౌడర్, ఆమ్‌చూర్ పౌడర్, మిరియాల పొడి, పంచదార పొడి, ఉప్పు, మొక్క జొన్న పిండి వేసి మళ్లీ కలపాలి. అన్నీ బాగా కలిశా యనుకున్నాక... తడి లేని, గాలి చొరబడని సీసాలో భద్రం చేయాలి. ఈకొలతల ప్రకారం మరింత కూడా చేసుకో వచ్చు. కానీ మరీ ఎక్కువ పరిమాణంలో చేసి నిలవుంచితే రుచి తగ్గుతుంది. అందువల్ల మితంగా కలపడమే మంచిది. □



# ఫ్యాషన్‌కు బాధ్యత తోడైతేనే..

**బ్రాండెడ్ దుస్తులకు ప్రత్యేకంగా ట్యాగ్ ఉంటుంది. అందులో వాటిని శుభ్రపరిచే విధానం నుంచి ఆరబెట్టడం**, ఇస్త్రీ తదితర విషయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలన్నీ పొందుపరచి ఉంటాయి. వాటిని పాటిస్తే ఎక్కువకాలం ఆ వస్త్రం మన్నుతుంది. ఎంబ్రాయిడరీ, ఫ్యాబ్రిక్ పెయింటింగ్ చేసిన దుస్తులైతే నాణ్యత తగ్గకుండా జాగ్రత్తపడితే మరిన్ని రోజులు ఆకర్షణగా కనిపిస్తాయి. ✱. చిన్న మరక పడినా ఘాటైన రసాయనాలున్న లిక్విడ్స్‌తో మొత్తం డ్రస్‌ను శుభ్రపరిస్తే కాలక్రమేణా అది కళను కోల్పోతుంది. కొన్నిరకాల వస్త్రాలైతే త్వరగా చిరిగిపోయే ప్రమాదమూ ఉంది. దీనికి బదులుగా మరకలు పడిన ప్రాంతంలో మాత్రం సున్నితమైన డిటర్జెంట్ లేదా సహజమైన స్టెయిన్ రిమూవర్‌ని ఉపయోగించి శుభ్రపరచి ఆరనివ్వాలి. ఆ తర్వాత వస్త్రం మొత్తాన్ని సాధారణంగా ఉతికితే సరిపోతుంది.

✱. దుస్తులను చల్లనినీటిలో శుభ్రపరచాలి. ముదురు వర్ణంలో ఉన్నవాటిని మొదటిసారి ఉతికే ముందు అరబకెట్ నీళ్లలో రెండుచెంచాల కల్లుప్పు వేసి అయిదు నిమిషాలపాటు నాననివ్వాలి. దాంతో రంగు దిగకుండా ఉంటుంది. ఆ తర్వాత తేలికపాటి డిటర్జెంట్‌తో శుభ్రపరిచి ఆరనిస్తే చాలు.

✱ కొన్ని డ్రెస్‌లకు అదనంగా బొత్తాలుంచిన చిన్న కవర్ అటాచ్ చేసి ఉంటుంది. బయటపడేయకుండా దాన్ని భద్రపరచాలి. బటన్ ఊడినప్పుడు ఆ డ్రెస్‌ను పక్కన పడేయకుండా, ఆ చోట కొత్తదాన్ని కుట్టుకోవాలి. చిన్నగా కుట్టు ఊడినప్పుడు లేదా మరేదైనా మరమ్మతు ఉంటే నేర్చుకుని బాగు చేసుకోవాలి. ఇస్త్రీకి ముందుగా ఆ వస్త్రానికి తగ్గ వేడిని చెక్ చేయాలి. అలాగే అలమరలో కుక్కేయకుండా మడిచి వరసగా సర్దడం లేదా హ్యాంగర్లకు వేయడం అలవరచుకుంటే దుస్తులు ఎక్కువ కాలం మన్నుతాయి.



✱ అలమరలలో దుస్తుల స్థానాన్ని అప్పుడప్పుడు మార్చుతూ ఉండాలి. లేదంటే కంటికి కనిపించేవాటిని మాత్రమే ధరిస్తాం. మిగతావన్నీ అడుగుకు వెళుతుంటాయి. నెలకొకసారి లేదా సీజన్ మారినప్పుడల్లా దుస్తులను బయటకు తీసి వినియోగించేవీ లేదా అనవసరమైన వాటిని విడదీసి తిరిగి సర్దాలి. కొన్నింటిని రీసైకిల్ చేయొచ్చు. అలాగే వాడనివాటినివిరాళంగా ఎన్జీవోలకు అందించడం అలవరచుకోవాలి. □

# ఈజీగా వంట చేయాలంటే..



**రోజూ చేసే పనే అయినా.. వంట అనగానే నీరసించి పోతాం. ఏది తప్పినా ఇది మాత్రం తప్పదు! అంటూ అసహనానికి గురయ్యేవారూ లేకపోలేదు. అయితే అదో పెద్ద పనిలా భావించకుండా వంట త్వరగా పూర్తి కావాలంటే కొన్ని ప్రాథమిక కిటుకులు తెలిసుండా లంటున్నారు నిపుణులు. తద్వారా సమయం ఆదా అవడంతో పాటు శ్రమ తగ్గి కాస్త విశ్రాంతి కూడా దొరకుతుందంటున్నారు. మరి, ఇంతకీ ఆ కిటుకులేంటో తెలుసా?**

✦ చపాతీలు అప్పటికప్పుడు చేసుకోవాలంటే పెద్ద పని. అదే మరుసటి రోజుకు సరిపడా చేసుకుందామంటే చల్లారిపోయి తినాలనిపించదు. పైగా గట్టిపడతాయి కూడా! పోనీ పిండైనా తడిపి పెట్టుకుందామనుకుంటే అది నల్లబడుతుంది. ఇలాంటప్పుడు ఒకేసారి ఎక్కువ మొత్తంలో సెమీ-కుక్‌డ్ రోటీస్ తయారుచేసి పెట్టుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. చపాతీ తయారుచేసుకొని పూర్తిగా కాల్చకుండా ఇరువైపులా పది సెకన్ల పాటు కాల్చుకొని గది ఉష్ణోగ్రత వద్ద నిల్వ చేసుకోవాలి. వీటిని ఎప్పుడు కావాలంటే అప్పుడు పూర్తిగా కాల్చుకొని వేడివేడిగా లాగించేయచ్చు. ఒకవేళ వీటిని ఫ్రిజ్‌లో పెట్టినా గది ఉష్ణోగ్రతకు వచ్చాకే కాల్చుకోవడం మంచిది.



✦ కొన్ని వంటకాల్ని తయారుచేసే క్రమంలో టొమాటోపై ఉండే తొక్క తొలగిస్తుంటాం. ఈ పని ఈజీగా పూర్తవ్వాలంటే టొమాటోల్ని ముందు పావుగంట పాటు మరిగే నీళ్లలో వేసి.. ఆ తర్వాత ఐస్ నీళ్లలో పూర్తిగా చల్లారేంత వరకు వేసి ఉంచితే సరిపోతుంది.

✦ జ్యూసులు, స్మూతీస్ తయారు చేసుకోవలనుకున్న ప్రతిసారీ పండ్లను ముక్కలుగా కట్ చేసుకోవడం కుదరక పోవచ్చు. అందుకే ముందే ఏ పండుకా పండు ముక్కలు చేసుకొని.. వాటిని సెపరేట్‌గా ఫుడ్ బ్యాగ్‌లో వేసి ఫ్రిజ్/ఫ్రీజర్ పెట్టేయాలి. అవసరమున్నప్పుడు తాజాగా ఉపయోగించుకోవచ్చు.

✦ మాంసంతో చేసే కొన్ని రకాల వంటకాల కోసం వాటిని సన్నటి స్లైసుల్లా చేసుకోవడం సహజమే! ఈ క్రమంలో ఇవి జారిపోకుండా, చక్కగా కట్ కావాలంటే వాటిని ఓ అరగంట పాటు ఫ్రీజర్‌లో ఉంచితే సరిపోతుంది.



✦ కొత్తిమీర, పుదీనా, మెంతి.. వంటివి కట్ చేసుకొని పెట్టుకునే సమయం ఉండచ్చు.. ఉండకపోవచ్చు! ఇలాంటప్పుడు.. మట్టి ఉన్నంత వరకు వాటి కాడలు కట్ చేసి..ఓ గ్లాస్ నీటిలో కాడలు మునిగేల ఉంచి ఫ్రిజ్‌లో పెట్టేయాలి. లేదంటే ప్రస్తుతం అందుబాటులో ఉన్న హెర్బ్ సేవర్స్‌ని కూడా వినియోగించుకోవచ్చు. తద్వారా అవి కొన్ని రోజుల పాటు తాజాగా ఉంటాయి. ఎప్పుడంటే అప్పుడు, ఎంత కావాంటే అంత కూరల్లో తరిగి వేసుకుంటే సరి!

✦. కాస్త ఎక్కువసేపు ఉడికిన గుడ్లపై పెంకులు తొలగించడం కష్టమే! అలాంటప్పుడు గుడ్లను ఉడికించేటప్పుడే ఆ నీటిలో కొద్దిగా బేకింగ్ సోడా లేదంటే వెనిగర్ వేస్తే పెంకులు తీయడం సులవవుతుంది.

✦ వారానికి లేదంటే మూడు రోజులకు సరిపడా దోసె/ఇడ్లీ పిండి తయారుచేసుకొని ఫ్రిజ్‌లో పెట్టుకుంటాం. అయితే ఈ మొత్తం పిండిలో ఉప్పు కలపకుండానే ఫ్రిజ్‌లో పెట్టుకోవాలి. అప్పుడే అది తాజాగా ఉంటుంది. రోజూ కావాల్సినంత పిండి తీసుకొని తగినంత ఉప్పు/బేకింగ్‌సోడా/ ఇతర పదార్థాలు కలుపుకొని ఉపయోగించుకోవాలి. □

# పిల్లలకు ఇవ్వాల్సిన సంపద

**స్వామి వివేకానంద తండ్రి విశ్వనాథ దత్తా ఆ రోజుల్లో కలకత్తాలోనే బాగా పేరున్న న్యాయవాది. ఆయన నగరంలోని శ్రీమంతుల్లో ప్రముఖుడు.** ఎంతో ఉదారుడు కూడా. దానధర్మాల్లో విశ్వనాథదత్తాది అందెవేసిన చేయి. ఆయనలా ఎముక లేని చేతితో యథేచ్ఛగా ధనాన్ని వెచ్చిస్తుంటే కుటుంబసభ్యులు ఆందోళనచెందినా ఎవరూ ధైర్యం చేసి బయటపడేవారు కాదు. వివేకానంద మాత్రం యుక్తవయసులో ఒకసారిధైర్యం చేసి తండ్రితో నాన్న! ఇలా సంపాదించినదంతా అందరికీ పంచేస్తూ ఉంటే, ఇకేం మిగులుతుంది? నాకంటూ ఏమీ ఇవ్వవా? అనడిగాడు సరదాగా, దానికాయన బదులు చెప్పక, నిలువుటద్దం వద్దకు తీసుకెళ్లారు. వివేకానందను దాని ముందు నిలబెట్టి చూడు నేను నీకేమిచ్చానో! ఇదుగో ఈ బలిష్టమైన శరీరం.. ఇదే నీకు నేనిచ్చిన ఆస్తి. పెద్ద చదువు, ఆరోగ్యవంతమైన శరీరం.. ఇంతకన్నా సంపద ఇంకేముంటుంది చెప్పు? అన్నాడు ప్రశాంతంగా నవ్వుతూ. విశాలమైన వ్యక్తిత్వం, విలువైన జీవనప్రమాణాలు పిల్లలకు అందిస్తే వారి భవిష్యత్తు ఉజ్వలంగా రూపొందుతుందన్నది విశ్వనాథదత్తా ఆలోచన. దాన్నాయన పుత్రుడి ద్వారా నిరూపించారు. విశ్వనాథ దత్తా విశాలభావాలు కలిగిన అభ్యుదయవాది. రచయిత, గాయకుడు, పలుభాషల్లో నిష్ణాతుడు. సంగీతాన్ని ఆస్వాదించే వారు. ఆ సద్గుణాలన్నీ తండ్రి ద్వారానే పుణికి పుచ్చుకున్నానని తదనంతర కాలంలో వివేకానంద సగర్వంగా గుర్తుచేసుకునే వారు. □

ఆధ్యాత్మికం

# బుజ్జి కొబ్బరికాయలు



**నిపా.. పసిఫిక్ సముద్ర తీర** ప్రాంతాల్లో పెరిగే తాటి జాతి వృక్షం ఇది. ఈ చెట్ల ఆకులు, పూలు, కాయలు మాత్రమే పైకి కనిపిస్తాయి. కాండం దాదాపుగా నేలలోనే ఉంటుంది. ఆకులు కొబ్బరాకుల కంటే పొడ్డుగా ఉంటాయి. కాయలుదొంతరలా కలిసుంటాయి. పండినకాయలు బంతుల్లా గుత్తి నుంచి విడిపోయి, కింద రాలతాయి. నీళ్లలో తేలుతూ కనిపిస్తాయి. ఒక్కోసారి నీళ్లల్లోనే మొలకెత్తుతాయి. ఇవి.. మన దేశంలో, ఈజిప్ట్, ఇండోనేషియా, ఫిలిప్పీన్స్ దీవుల్లో విస్తారంగా పండుతాయి. ఈ నిపా పండు చిన్న కొబ్బరికాయలా ఉంటుంది. లేతగా ఉన్నప్పుడు లోపలి విత్తనం మెత్తగా, జ్యూసీగా, ముంజెల్లా కొబ్బరిలా తియ్యగా ఉంటుది. పైనున్న కాండాన్ని ఉడికించి కూర చేసి తింటారు. □



# ఆశలన్నీ గల్లంతే..

## ఒక్క మ్యాచ్ ఆడకుండానే ఔట్

### టీమిండియా నుండి ముగ్గురు ప్లేయర్ల విడుదల

**ఢిల్లీ:** ఎన్నో ఆశలతో భారత్ జట్టులోకి ఎంట్రీ ఇచ్చిన ప్లేయర్లు ఒక్క మ్యాచ్ కూడా ఆడకుండానే స్క్వాడ్ నుండి ఔటయ్యారు. ఈ నెల 27వ తేదీన కాన్పూర్‌లో బాంగ్లాదేశ్‌తో జరగనున్న రెండో టెస్టు మ్యాచ్ సిరీస్‌కు ఎంపికైన సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్, యశ్ దయాల్‌లు తాజాగా భారత్ జట్టు నుండి అనివార్య పరిస్థితుల్లో తప్పుకోవాల్సి వచ్చింది. ఈ బంగ్లాదేశ్-భారత్ మధ్య టెస్ట్ మ్యాచ్‌కు మధ్యలో ఈ సారి దేశవాళీ క్రికెట్ మ్యాచ్ ఇరానీ కప్ మ్యాచ్ కూడా జరగనుంది. ఈ మ్యాచ్‌లో డిఫెండింగ్ రంజీ ఛాంపియన్ ముంబైతో పాటు, మిగిలిన భారత్‌లోని జట్లు తలపడుతున్నాయి. ఈ నేపథ్యంలో అక్టోబరు 1వ తేదీ నుండి జరిగే ఇరానీ కప్ కోసం ఎంపిక కావడంతో భారత్ టెస్టు జట్టు నుండి ఇప్పుడు ఈ ముగ్గురు ఆటగాళ్లను భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు విడుదల చేసింది. దీనికి సంబంధించి ఇరానీ కప్ కోసం ఎంపిక చేసిన ముంబై జట్టులో సర్ఫరాజ్‌కు ఇప్పటికే చోటు దక్కించుకున్నాడు. ఇక ధ్రువ్ జురెల్, యష్ దయాల్ మిగిలిన భారత్ జట్టులో సభ్యులు కావడంతో ఇరానీ కప్‌లో మిగిలిన జట్ల తరపున వీరు ఎంపిక కానున్నారు. దీంతో ఈ ముగ్గురు ఇరానీ కప్‌లో పోటీపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. కాగా భారత్, బంగ్లాదేశ్ జట్ల మధ్య జరుగుతున్న తొలి అంతర్జాతీయ టెస్టు మ్యాచ్‌లో ఈ సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్, యశ్ దయాల్‌లు బెంచ్‌పై వేచి ఉన్నారు. అలాగే 2వ టెస్ట్ మ్యాచ్‌లో బంగ్లాదేశ్‌తో పోటీ పడే టీమిండియాలో ఎంపికైనా, గ్రౌండ్‌లోకి వచ్చి ఒక్క బంతి కూడా కొట్టకుండానే ఇప్పుడు ఆ జట్టు నుండి వైదొలగాల్సి వచ్చింది. ఈ నెల 27 నుండి భారత-బంగ్లాదేశ్ మధ్య రెండో టెస్టు మ్యాచ్ ప్రారంభం కానుంది. ఇరానీ కప్ మ్యాచ్ అక్టోబరు 1వ తేదీ నుండి మొదలు కానుంది. ఒకవేళ టీమిండియా తరపున టెస్టుల్లో కనిపిస్తే అవకాశం లేకపోవడంతో ఇక తప్పనిసరి పరిస్థితుల్లో ఈ ముగ్గురు ఆటగాళ్లు ఇరానీ కప్ మ్యాచ్‌కు తలపడే జట్లలో చేరాల్సి ఉంటుంది.

## భారత్ రెజ్లర్ ఫోగాట్‌కు డోపింగ్ నిరోధక సంస్థ నోటీసులు

**ఢిల్లీ:** భారత్ స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్‌కు జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) నోటసులు జారీ చేసింది. ఎప్పుడు ఎక్కడ ఉన్నారనే అంశంపై 14 రోజుల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈ నెల 9న హరియాణలోని ఖర్ఖోడ గ్రామంలో డోప్ టెస్టు నిర్వహించాలనుకుంటే ఆ సమయంలో ఫోగాట్ అందుబాటులో లేకపోవడంతో డోపింగ్ నిరోధక సంస్థ ఈ నోటీసులు జారీ చేసింది. కాగా పారిస్ ఒలింపిక్స్ ఫైనల్స్‌కు చేరిన వినేశ్ ఫోగాట్ 100 గ్రాములు అధిక బరువు




కారణంగా అందులో పోటీ నుండి అనర్హతకు గురైంది. ఆ తర్వాత కెరీర్‌కు వీడ్కోలు చెప్పిన ఫోగాట్ కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయాల్లోకి అడుగు పెట్టింది. హరియాణాలోని జులానా నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థికిగా అసెంబ్లీ ఎన్నికల బరిలో నిలిచింది. ప్రస్తుతం ఎన్నికల ప్రచారంలో తలమునకలై ఉంది. ఈ నేపథ్యంలో ఎప్పుడు,ఎక్కడ ఉన్నారనే వివరాలను అందించనందుకు గాను ఫోగాట్‌కు నోటీసులు ఇచ్చినట్లు జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ వెల్లడించింది. డోప్ నిరోధక అధికారి హాజరైన సమయంలో ఫోగాట్ అందుబాటులో లేరని, అందుకే ఈ నోటీసులు జారీ చేశామని స్పష్టం చేసింది.

# ఒక్కో ఫ్రాంచైజీకి 5 ప్లేయర్ల రిటెన్షన్



### ఇందులో 3 దేశీయ, 2 విదేశీ ఆటగాళ్లు

### రైట్ టు మ్యాచ్ కార్డ్‌కు నో

### ఐపిఎల్ వేలం నిబంధనల పాలసీ ఖరారు

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు సంబంధించి మరో రెండు నెలల్లో మెగా వేలం జరుగనుంది. ఈ మెగా వేలానికి సంబంధించిన పాలసీని ఖరారు చేసినట్లు సమాచారం. ఈ మెగా వేలం నిబంధనల పాలసీని తాజాగా బెంగుళూరులో జరిగిన భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు మీటింగ్‌లో వేలం నింబంధనలను ఫైనల్ చేసింది. ఈ నేపథ్యంలో రిటెన్షన్, రైట్ టు మ్యాచ్ కార్డు తదితర వాటిపై కీలక నిర్ణయాలు తీసుకుంది. ఇప్పటికే ఈ మెగా వేలానికి సంబంధించి రూల్స్ ఎలా ఉండనున్నాయనే దానిపై ఫ్రాంచైజీల్లో ఎదురు చూస్తున్నాయి. ప్రధానంగా మెగా వేలంలో రిటెన్షన్ పాలసీ ఎలా ఉండనుందోనని ఉత్కంఠ నెలకొంది. ఇదే విషయంతో పాటు, రైట్ టు మ్యాచ్ కార్డు తదితర అంశాలపై ఇప్పటికే అన్ని ఫ్రాంచైజీల సలహాలు, అభిప్రాయాలను భారత్ క్రికెట్ బోర్డు సేకరించింది. ప్లేయర్ల రిటెన్షన్, రైట్ టు మ్యాచ్ కార్డ్ విధానంపై ఒక్కో ఫ్రాంచైజీ ఒక్కోలా క్రికెట్ బోర్డుకు సూచలను చేశాయి. పలు ఫ్రాంచైజీలు 8 మంది ప్లేయర్లను, 2 రైట్ టు మ్యాచ్ కార్డ్ ఆప్షన్లు ఇవ్వాల్సిందిగా సూచించాయి. వీటన్నింటీని దృష్టిలో పెట్టుకుని వేలం పాలసీని ఫైనల్ చేసింది. కొత్త రిటెన్షన్ పాలసీ విధానంలో రైట్ టు మ్యాచ్ కార్డ్ విధానాన్ని తిరస్కరించినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా అన్ని ఫ్రాంచైజీలు గరిష్టంగా ఐదుగురు ప్లేయర్లను రిటైన్ చేసుకునే అవకాశం కల్పించనుంది. అందులో 3 దేశీయ ప్లేయర్లు, 2 విదేశీ ప్లేయర్లు ఉండవచ్చు. రైట్ టు మ్యాచ్ కార్డ్ ఆప్షన్‌తో ఏదైనా జట్టు తమ ప్లేయర్లను కొనుగోలు చేస్తే అదే ధరను సదరు ఫ్రాంచైజీకి చెల్లించి ఆ ఆటగాడిని తిరిగి తీసుకోవచ్చు. అలా ఆర్టీఎమ్ కార్డు ఉపయోగించి వేలంలో కోల్పోయిన ప్యేలర్లను ఫ్రాంచైజీలు తిరిగి దక్కించుకునే ఛాన్స్ ఉంటుంది.

## భారీ స్కోర్ దిశగా శ్రీలంక

### న్యూజిలాండ్‌పై తొలి ఇన్నింగ్స్‌లో 306 పరుగులు

**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో జరుగుతున్న టెస్ట్ మ్యాచ్‌లో శ్రీలంక భారీ స్కోరు దిశగా దూసుకు పోతోంది. గాలే వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న రెండో టెస్ట్ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు సత్తా చాటులోంది. ఈ మ్యాచ్‌లో శ్రీలంక జట్టు టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేస్తూ తొలి రోజు గురువారం ఆట ముగిసే సమయానికి తొలి ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 306 పరుగులు చేసింది. దినేశ్ చండీమల్ 116 పరుగులతో సూపర్ సెంచరీ చేసి కదం తొక్కగా, ఏంజెలో మాథ్యూస్ 78 పరుగులతో నాటౌట్‌గాను, కమిందు మెండిస్ 51 పరుగులతో నాటౌట్‌గా అర్థ సెంచరీలు చేసి రాణించారు. దిముత్ కరుణ రత్నే 46 పరుగులతో ఫర్వాలేదనిపించగా, పథుమ్ నిస్సంక కేవలం ఒక్క పరుగుకే ఔటై నిరాశపరిచాడు. న్యూజిలాండ్ బౌలర్లలో టిమ్ సౌథీ, గ్లెన్ ఫిలిప్స్ తలో వికెట్ పడగొట్టగా, కరుణ రత్నే రనౌటయ్యాడు. కాగా రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కోసం న్యూజిలాండ్ జట్టు శ్రీలంకలో పర్యటిస్తోంది. ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌లో శ్రీలంక 63 పరుగుల తేడాతో న్యూజిలాండ్‌ను మట్టి కరిపించింది. ఈ మ్యాచ్‌లో కమిందు మెండిస్ సెంచరీతో, ప్రభాత్ జయసూర్య 9 వికెట్లు తీసి లంక గెలుపులో ప్రధాన పాత్ర పోషించారు.



## వన్డే సిరీస్ భారత్ కైవసం

**ఢిల్లీ:** అండర్-19 యూత్ వన్డేలో భారత్ ఆస్ట్రేలియాను చిత్తుగా ఓడించి సిరీస్‌ను కైవసం చేసుకుంది. మూడు మ్యాచ్‌ల ఈ సిరీస్‌ను భారత్ 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. సిరీస్‌లో భాగంగా గురువారం జరిగిన నామమాత్రపు మూడో వన్డేలో భారత్ 7 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 324 పరుగులు చేసింది. కెప్టెన్ మొహమ్మద్ అమాన్ 71 పరుగులు, ఓపెనర్ రుద్ర పటేల్ 77 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించగా, హరివంశ్ సిగ్ 46 పరుగులు, కిరణ్ చోర్‌మలే 30 పరుగులు, హార్దిక్ రాజ్ 30 పరుగులు చేసి పర్వాలేదనిపించారు. ఆసిస్ బౌలర్లలో ఎయిడెన్ ఓ కాన్నర్ 4 వికెట్లు పడగొట్టగా, లాచ్లన్ రనాల్డ్ 2 వికెట్లు, క్రిస్టియన్ హోవ్, హ్యారీ హోయెక్స్‌ట్రా తలో వికెట్ దక్కించుకున్నారు. అనంతరం 325 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన ఆస్ట్రేలియా కెప్టెన్ ఒలివర్ పీక్ 111 పరుగులు, స్టీవెన్ హోగన్ 104 పరుగుల సెంచరీలతో కదం తొక్కడంతో లక్ష్యానికి చేరువగా వచ్చింది. ఎయిడెన్ ఓ కాన్నర్ వేగంగా 35 పరుగులు చేసినప్పటికీ ఆసిస్ లక్ష్యాన్ని చేరుకోలేక పోయింది. అయితే ఆఖర్లో భారత్ బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఆసిస్‌కు పరాభవం తప్పలేదు. భారత్ బౌలర్లు హార్ధిక్ రాజ్ 3 వికెట్లు, కిరణ్ చోర్‌మలె, యుద్ధజిత్ గుహ తలో 2 వికెట్లు పడగొట్టారు.

## మకావ్ ఓపెన్ వరల్డ్ టోర్నీ ప్రిక్వార్టర్ ఫైనల్లో శ్రీకాంత్



**ఢిల్లీ:** ప్రపంచ మాజీ నంబర్ వన్, భారత్ బ్యాడ్మింటన్ స్టార్ ప్లేయర్ కిడాంబి శ్రీకాంత్ నాలుగు నెలల విరామం తర్వాత బరిలోకి దిగిన తొలి టోర్నమెంట్‌లో శుభారంభం చేశాడు. మకావ్ ఓపెన్ టూర్ సూపర్- 300 టోర్నీలో ప్రిక్వార్ ఫైనల్లోకి ప్రవేశించాడు. పురుషుల సింగిల్స్ తొలి రౌండ్‌లో అతడు 21-14, 21-15తో ఇజ్రాయెల్‌కు చెందని డానిల్ రొవెంకోపై నెగ్గాడు. 35 నిముషాల్లో ముగిసిన ఈ మ్యాచ్‌లో శ్రీకాంత్ రెండు గేముల్లోనూ పూర్తి ఆధిపత్యం చలాయించాడు. కాగా మరో తొలి రౌండ్‌లో ఆయుశ్ శెట్టి 21-13, 21-5తో సహచరుడు లాప్ మిశ్రాను ఓడించాడు. ఇతర మ్యాచ్‌ల్లో భారత్ ప్లేయర్లు శంకర్ ముత్తు స్వామి 14-21, 21-10, 12-21తో థాయ్‌లాండ్‌కు చెందిన పనిట్ చాపోన్ చేతిలోను, చిరాగ్ సేన్ 12-21, 17-21తో హాంకాంగ్‌కు చెందిన లాంగ్ అంగుస్ చేతిలోను, మిథున్ 12-21, 15-21తో చైనీస్ తైపీకి చెందిన హువాంగ్ యు కాయ్ చేతిలోను, సమీర్ వర్మ 21-18, 11-21, 13-21తో చైనాకు చెందిన వాంగ్ జెంగ్ జింగ్ చేతిలో ఓటమిపాలయ్యారు. ఇక మిక్స్‌డ్ డబుల్స్ తొలి రైండ్‌లో సిక్కిరెడ్డి-సుమీతరెడ్డి జోడీ 24-22, 10-21, 21-13తో మలేషియాకు చెందిన లూ వింగ్ కున్-హో లోఈ జంటను ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. అలాగే రుత్విక శివాని-రోహన్ కపూర్ ద్వయం 21-23, 22-24తో థాయ్‌లాండ్‌కు చెందిన రుతానాపక్-జిహెనిదా జంట చేతిలో పోరాడి ఓడింది. మహిళల డబుల్స్ తొలి రౌండ్‌లో సిక్కిరెడ్డి-రుత్విక జోడీ 17-21, 19-21తో చైనీస్ తైపీకి చెందిన నికోల్ చాన్-యాంగ్ చు యున్ జోడీ చేతిలో పరాజయం చెందింది.

## స్పైస్‌జెట్ మూడు నెలల వేతన బకాయిలు చెల్లింపు

**ముంబై, సెప్టెంబర్ 26:** ప్రముఖ విమానయాన సంస్థ స్పైస్‌జెట్ గురువారం ఉద్యోగుల వేతన బకాయిలు చెల్లించినట్లు ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపారు. ఈ నెల 16 నుంచి 18 వరకు కంపెనీ క్యూఐపీ ద్వారా నిధులు సేకరించింది. దాంతో రూ.3వేల కోట్లు సమీకరించింది. సంస్థ ఉద్యోగులకు జూన్ నుంచి వేతనాలు చెల్లించడం లేదని గతంలో వార్తలు వచ్చాయి. దాంతో పాటు ఏప్రిల్ 2020- ఆగస్టు 2023 మధ్య ఉద్యోగుల జీతాలకు సంబంధించిన రూ.220 కోట్ల టిడిఎస్‌ను చెల్లించలేదనే వాదనలున్నాయి. ఈ వార్తలు వచ్చిన కొన్ని రోజులకే కంపెనీ క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ (క్యూఐపీ) ద్వారా నిధులు సేకరించేందుకు పూనుకుంది. ఫలితంగా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ నుంచి రూ.3వేల కోట్లను సమీకరించింది. ఈ సొమ్ములోని కొంత మొత్తాన్ని ఉద్యోగుల వేతనాలు, టిడిఎస్ చెల్లించేందుకు వినియోగించినట్లు కొందరు అధికారులు తెలిపారు. కంపెనీ



ప్రకటించిన క్యూఐపీలో దాదాపు 87 దేశీయ, అంతర్జాతీయ సంస్థలు పాల్గొని ఈ ఇష్యూను సబ్‌స్క్రైబ్ చేసుకున్నాయి. ఇదిలా ఉండగా, డిజిసిఎ డేటా ప్రకారం స్పైస్‌జెట్ ఎయిర్‌లైన్ మార్కెట్ వాటా తగ్గిపోతోంది. జనవరిలో ఈ వాటా 5.6 శాతంగా ఉంది. క్రమంగా ఇది తగ్గిపోతూ ఆగస్టులో 2.3 శాతానికి చేరింది. 2021లో ఎయిర్‌లైన్ మార్కెట్ వాటా 10.5 శాతంగా నమోదవ్వడం విశేషం. సంస్థ పరిధిలోని విమానాల సంఖ్య 2019లో 74గా ఉండేది. 2024లో వీటి సంఖ్య 28కి చేరింది.

# వయాకామ్ బోర్డులోకి నీతా, ఆకాశ్ అంబానీ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:** ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్, వాల్ట్ డిస్నీకి చెందిన మీడియా వ్యాపారాల విలీ నంలో మరో ముందడుగు పడిం ది. విలీనం నేపథ్యంలో రిల యన్స్ ఫౌండేషన్ చైర్‌పర్సన్ నీతా అంబానీ, రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ చైర్మన్ ఆకాశ్ అంబానీ వయాకామ్ 18 బోర్డులో చేరినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. వయాకామ్ 18 అనేది రిలయన్స్ ఇండ స్ట్రీస్, బోధి ట్రీ సిస్టమ్స్‌కు చెందిన మీడియా, ఎంటర్‌టైన్ మెంట్ విభాగం. ప్రతిపాదిత విలీనానికి ఇప్పటికే కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ), నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ఆమోద ముద్ర వేశాయి. సిసిఐ సూచనల మేరకు వ్యాపారంలో చిన్నపాటి మార్పులు మినహా ఇప్పటికే విలీన ప్రక్రియ తుది దశకు చేరింది. ఈ అథారిటీకి చెందిన మహ్మద్ అహ్మద్ అల్ హర్దన్, రిలయన్స్‌లో మీడియా, కంటెంట్ వ్యాపార విభాగం ప్రెసిడెంట్ జ్యోతి దేశ్ పాండే, శువా మొండల్ తదితరులు వయాకామ్ 18 బోర్డులో నియమితులయ్యారు. విలీనం అనంతరం ఏర్పడే కొత్త సంస్థలో రెండు స్ట్రీమింగ్ సేవలు, 120 టివి ఛానళ్లు ఉంటాయి. విలీన కంపెనీలో రిలయన్స్ ఇండస్ట్రీస్, అనుబంధ సంస్థలకు 63.16 శాతం వాటా ఉంటుంది. మిగతా 36.84 శాతం వాటా వాల్ట్ డిస్నీకి ఉంటుంది. సంయుక్త సంస్థకు ముఖేష్ అంబానీ భార్య నీతా అంబానీ నేతృత్వం వహిస్తారు. డిస్నీ మాజీ ఎగ్జిక్యూటివ్ అయిన ఉదయ్ శంకర్ వైస్ చైర్‌పర్సన్‌గా ఉంటారు. విలీనం తర్వాత రూ.70వేల కోట్ల విలువతో దేశంలోనే అతిపెద్ద మీడియా సామ్రాజ్యం ఏర్పడనుంది. క్రమంలో తల్లీ, కుమారులు బోర్డులో చేరడం విశేషం. వీరితో పాటు బోధి ట్రీ సిస్టమ్స్ కో ప్రమోటర్ జేమ్స్ ముర్డోచ్, కతార్ ఇన్వెస్ట్‌మెంట్

## సెబి కీలక నిర్ణయం..యుపిఐ తప్పనిసరి


**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:** డెట్ సెక్యూరిటీ పబ్లిక్ ఇష్యూ దరఖాస్తు ప్రక్రియను సులభతరం చేసే దిశగా సెబి కీలక నిర్ణయం తీసుకుంది. రిటైల్ ఇన్వెస్టర్లు యుపిఐ ద్వారా నిధులను బ్లాక్ చేసుకునే ఆప్షన్‌తోనే రూ.5 లక్షల వరకు దరఖాస్తు చేసుకోవాలని సెబి కోరింది. అదే సమయంలో సెల్ఫ్ సర్టిఫైడ్ సిండికేట్ బ్యాంకులు లేదా స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్లాట్‌ఫామ్ తదితర ప్రత్యామ్నాయ




విధానాల్లోనూ ఇన్వెస్ట్ చేసుకునే ఆప్షన్ ఉంటుందని స్పష్టం చేసింది. కొత్త నిబంధనలు నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నాయి. ప్రస్తుతం ఈక్విటీ పబ్లిక్ ఇష్యూలకు యుపిఐ బ్లాక్ ఆప్షన్ అవకాశం అందుబాటు లో ఉన్న విషయం విదితమే. డెట్ సెక్యూరిటీ పబ్లక్ ఇష్యూలకు మధ్య వర్తుల ద్వారా దరఖాస్తు చేసుకునే వ్యక్తిగత ఇన్వె స్టర్లు, దరఖాస్తు రుసుం రూ.5 లక్షల వరకు ఉంటే వారు యుపిఐ బ్లాకింగ్ ఆప్షన్‌నే ఉపయోగించుకోవాలి అని సెబి తన సర్క్యులర్‌లో కోరింది.

## పుంజుకుంటోన్న 'అనిల్' వ్యాపార సామ్రాజ్యం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 26:** ఆసియాలోనే అపర కుబేరుడైన ముఖేష్ అంబానీ తమ్ముడు అనిల్ అంబానీ కూడా 2008లో 42 బిలియన్ డాలర్ల నెట్‌వర్త్‌తో ప్రపంచంలోనే ఆరో అత్యంత సంపన్నుడిగా ఉండేవారు. తర్వాత ఆయన అనేక ఒడుదుడుకులను ఎదుర్కొంటూ రూ.24వేల కోట్ల విలువైన బాండ్లను చెల్లించలేక రిలయన్స్ కేపిటల్ 2021లో దివాళా తీసే వరకూ వచ్చేశారు. వరుస పరాజయాలు ఎదుర్కొంటున్న అనిల్ అంబానీకి చూసి చాలా మంది ఇక ఆయన పుంజుకోలేడనే అభిప్రాయానికి వచ్చేశారు. కానీ ఎన్ని వైఫల్యాలు ఎదురైనా దృఢనిశ్చయంతో ముందుకు సాగిన అనిల్ అంబానీ అద్భుతమైన పునరాగమనం చేస్తున్నారు. ఈ యేడాది సెప్టెంబర్ నెల రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి అనుకూలమైనదిగా మారుతోంది. ఎందుకంటే 18 నుంచి 21 తేదీల మధ్య కేవలం మూడు రోజుల్లోనే గ్రూప్ తమ అప్పులు దాదాపు తీరిపోయినట్లు ప్రకటించింది. దీర్ఘకాలిక నిధుల సేకరణ ప్రణాళికలను కూడా అమలు చేస్తోంది. రిలయన్స్ పవర్ భారీ ఆర్డర్‌ను అందుకుంది. దాని షేర్లను పెంచుకుంది. ఇక రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రుణ రహితం దిశగా వేగంగా కదులుతోంది. రిలయన్స్ కమ్యూనికేషన్స్ నేషనల్ కంపెనీ లా అప్పిలేట్ ట్రిబ్యునల్ నుంచి అనుకూలమైన వార్తలను అందుకుంది. అనిల్ అంబానీకి పెద్ద ఊరటగా కంపెనీ దివాలా పరిష్కార ప్రక్రియ ప్రారంభమైన తర్వాత చేసిన అంచనా ఆధారంగా రిలయన్స్ కమ్యూనికేషన్స్‌పై బకాయిలను క్లెయిమ్ చేయాలని రాష్ట్ర పన్ను శాఖ దాఖలు చేసిన పిటిషన్‌ను ఎన్‌సిఎల్‌ఎటి పక్కన పెట్టిందని తాజాగా నివేదించింది. తన నేతృత్వంలోని రిలయన్స్ గ్రూప్ కంపెనీల పురోగతితో అనిల్ అంబానీ నెట్‌వర్త్ కూడా పుంజుకుంటోంది. నిధుల చేరిక ఫలితంగా ఇటీవలి ఫైలింగ్‌ల ప్రకారం రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నికర విలువ రూ.9వేల కోట్ల నుంచి రూ.12వేల కోట్లకు పెరుగుతుందని అంచనా వేశారు.





Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.